# చట్టం

సంపూర్ణ స్వతంత్ర దినపత్రిక

బుధవారం
హైదరాబాద్
09.04.2025

సంపుటి : 15 సంచిక: 210
పేజీలు: 8 వెల: రూ.5

@ChattamTV




## ప్రియాన్ష్ విధ్వంసక సెంచరీ.. చెన్నై సూపర్ కింగ్స్ అద్భుతం చేసేనా..?

సొంతమైదానంలో పంజాబ్ కింగ్స్ ఓపెనర్ ప్రియాన్ష్ ఆర్య(103) విధ్వంసక సెంచరీ సాధించాడు. చెన్నై సూపర్ కింగ్స్ బౌలర్లను ఊచకోత కోస్తూ 39 బంతుల్లోనే శతకంతో గర్జించాడీ హిట్టర్. క్రీజులో ఉన్నంత సేపు ఫోర్లు, సిక్సర్లతో సీఎస్కే బౌలర్లకు చుక్కలు చూపించాడీ యంగ్‌స్టర్. పవర్ ప్లేలోపే 3 కీలక వికెట్లు పడిన పంజాబ్‌ను ఆదుకున్న ప్రియాన్ష్.. శశాంక్ సింగ్(54 నాటౌట్)జతగా కీలక భాగస్వామ్యం నెలకొల్పాడు. డెత్ ఓవర్లలో మార్కో యాన్సెస్(34 నాటౌట్) సైతం బ్యాట్ ఝులిపించడంతో పంజాబ్ స్కోర్ 19 ఓవర్‌కే రెండొందలు దాటింది. పథిరన వేసిన ఆఖరి ఓవర్లో శశాంక్ ఒక సిక్సర్ బాదగా.. చివరి బంతికి 3 రన్స్ తీశారు. దాంతో పంజాబ్ 6 వికెట్ల నష్టానికి 219 రన్స్ కొట్టింది. ఇప్పటివరకూ 190 ప్లస్ లక్ష్యాన్ని ఛేదించిన సీఎస్కే ఈసారి అద్భుతం చేస్తుందా? లేదా? అనేది మరికొన్ని గంటల్లో తేలిపోనుంది.

# రాష్ట్రంలో మరో భారీ స్కామ్

- కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంలో వేలకోట్ల బాగోతం
- రెండ్రోజుల్లో ఈ కుంభకోణాన్ని బయటపెడ్తా
- ఏఐ అంటే అనుముల ఇంటెలిజెన్స్
- మీనాక్షి నటరాజన్ సెక్రటేరియట్ లో సమీక్షలు చేస్తున్నారు
- పాలనలో సీఎం రేవంత్ రెడ్డి ఫెయిల్.. అందుకే హైకమాండ్ జోక్యం
- రాష్ట్రంలో నెగెటివ్ పాలసీలు.. పాలిటిక్స్ నడుస్తున్నాయి
- రెండు జాతీయ పార్టీల జుట్టు ఢిల్లీ చేతుల్లోనే ఉన్నది
- బీఆర్ఎస్ సిల్వర్ జూబ్లీ సభకు అనుమతివ్వాలని డీజీపీని కోరాం
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కామెంట్స్



**చట్టం, హైదరాబాద్:** హెచ్ సీయూ భూముల వ్యవహారం వెనుక వేల కోట్ల బాగోతం ఉన్నది.. మరో భారీ స్కామ్ ను రెండ్రోజుల్లో బయటపెడ్తానంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ సంచలన కామెంట్స్ చేశారు. మంగళవారం హైదరాబాద్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. హనుమకొండలో నిర్వహించనున్న బీఆర్ఎస్ సిల్వర్ జూబ్లీ సభకు అనుమతివ్వాలని డీజీపీని కోరామని చెప్పారు. 3 వేల ఆర్టీసీ బస్సులు కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరినట్లు తెలిపారు. 'బీఆర్ఎస్ చరిత్రలో రజతోత్సవ సభ అతి పెద్దది అవుతుంది. డిజిటల్ విధానంలో సభ్యత్వ నమోదు చేపడతాం. అక్టోబర్‌లో పార్టీ అధ్యక్ష ఎన్నిక ఉంటుంది. ప్రతి నెలా వివిధ జిల్లాల్లో కార్యక్రమాలు చేపడతాం. జూన్, జులైలో స్థానిక సంస్థల ఎన్నికలు రావచ్చంటున్నారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ నిర్ణయాల ప్రభావం రాష్ట్రంలోని ఫార్మా, ఐటీ ఎగుమతులపై ఉంటుంది. రేవంత్‌రెడ్డి ప్రభుత్వ హయాంలో తెలంగాణ వృద్ధిరేటు పడిపోయింది. మద్యంపై వచ్చే ఆదాయం తప్ప మిగిలినదంతా తగ్గింది.

**జంతువధ కారకులపై కేసులు పెట్టాలి..**

రాష్ట్రంలో నెగెటివ్ పాలసీలు.. నెగెటివ్ పాలిటిక్స్ నడుస్తున్నాయని కేటీఆర్ విమర్శించారు. మాజీ సర్పంచ్ నుంచి మాజీ సీఎం స్థాయి వ్యక్తులపై కేసులెలా పెట్టాలా? అని చూస్తున్నారన్నారు. 'ప్రభుత్వాన్ని ఇబ్బంది పెట్టే ఉద్దేశం మాకు లేదు. హెచ్‌సీయూ స్టూడెంట్లపై కేసుల ఉపసంహరణ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం. కేసుల ఉపసంహరణ సరిపోదు.. జంతువధ కారకులపై కేసులు పెట్టాలి. ఏఐ వీడియోల పేరుతో తప్పించుకోవాలని ప్రభుత్వం భావిస్తోంది. 'ఏఐ అంటే అనుముల ఇంటెలిజెన్స్' అని మేం అనవచ్చు. రెండు జాతీయ పార్టీల జుట్టు ఢిల్లీ చేతుల్లోనే ఉంది. 16, 17 నెలలైనా మంత్రివర్గాన్ని విస్తరించుకునే పరిస్థితి లేదు. ఇన్నిసార్లు ఢిల్లీ వెళ్లినా ఒక్క రూపాయి కూడా రాలేదు. రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్ సెక్రటేరియట్ లో సమీక్షలు చేస్తున్నారు. సీఎంగా రేవంత్ విఫలమైనందునే కాంగ్రెస్ హైకమాండ్ జోక్యం చేసుకుంటోంది' అని కేటీఆర్ విమర్శించారు.

**ఈ స్కామ్ లో బీజేపీ ఎంపీ హస్తం ఉన్నది..**

కంచ గచ్చిబౌలి భూముల వెనుక రూ.వేలకోట్ల బాగోతం ఉందని కేటీఆర్ ఆరోపించారు. దీనిలో బీజేపీ ఎంపీ హస్తం కూడా ఉందన్నారు. ఆ వివరాలు 2, 3 రోజుల్లో చెబుతానన్నారు. 'రేవంత్.. కాంగ్రెస్, బీజేపీ ఉమ్మడి ముఖ్యమంత్రి. గోదావరి, కృష్ణా జలాల్లో విచ్చలవిడి జలదోపిడీ జరుగుతోంది. భూకంపం, భారీ వరద వచ్చినా మేడిగడ్డ చెక్కుచెదరలేదు. కేసీఆర్‌పై కోపంతో నీళ్లు వదిలేశారు.. పంటలు ఎండుతున్నాయి. ఆదిత్యనాథ్‌దాస్‌ను సలహాదారుగా పెట్టుకున్నారు. ఆయన గతంలో ఏపీ తరఫున వాదించారు. ఆదిత్యనాథ్‌దాస్ నియామకం ఏపీ ప్రయోజనాల కోసమా? భారీగా ఖర్చు చేసి టూల్ కిట్ సాయంతో సోషల్ మీడియాలో మాపై ఎదురుదాడి చేయిస్తున్నారు' అని కేటీఆర్ విమర్శించారు.

# రేవంత్.. కేటీఆర్ జాన్ జబ్బలు

- ఇద్దరూ కలిసే రాష్ట్రాన్ని దోచుకుంటున్నరు
- చెన్నైలో జరిగిన డీలిమిటేషన్ మీటింగ్ కు కలిసే వెళ్లారు
- తొందరలో హైదరాబాద్ లో జరగబోయే సభకు ఎవరిని పిలవాలో ప్లాన్ చేస్తున్నారు
- కేసీఆర్ కుటుంబం అరెస్టు కాకుండా సీఎం రేవంత్ కాపాడుతున్నరు
- రేవంత్ సర్కారుతో కలిసి భూముల దోపిడీ, అవినీతికి కేటీఆర్ సహకరిస్తున్నరు
- తెలంగాణలో కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య అపవిత్ర పొత్తులు
- కేంద్రహోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ హాట్ కామెంట్స్

**చట్టం, హైదరాబాద్:** తెలంగాణ రాజకీయాల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల మధ్య అపవిత్ర పొత్తులు కొనసాగుతున్నాయని.. సీఎం రేవంత్, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జాన్ జబ్బలుగా మారారని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ సంచలన కామెంట్స్ చేశారు. బీఆర్ఎస్ పాలనలో జరిగిన అవినీతి, అక్రమాల కేసుల్లో కేసీఆర్ కుటుంబం అరెస్ట్ కాకుండా రేవంత్ రెడ్డి ప్రభుత్వమే ఆ కేసులను నీరుగారుస్తోందని ఆయన ఆరోపించారు. ఈ మేరకు మంగళవారం బండి సంజయ్ ఓ ప్రకటన విడుదల చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టులో రూ.లక్ష కోట్ల అవినీతి, విద్యుత్ కొనుగోళ్లలో అక్రమాలు, ధరణి భూముల కుంభకోణం, ఫోన్ ట్యాపింగ్, ఫార్ములా ఈ-రేస్, ఫాంహౌస్ డ్రగ్స్ కేసు వంటి వాటిలో కేసీఆర్ కుటుంబ సభ్యుల ప్రమేయం ఉందని సాక్షాత్తు సీఎం రేవంత్ రెడ్డినే మొదట్లో మాట్లాడారని.. కానీ కేటీఆర్ తో కుమ్మక్కైన తరువాత ఆ కేసులను నీరుగార్చేందుకు ప్రయత్నిస్తున్నారని బండి సంజయ్ తీవ్ర ఆరోపణలు చేశారు. 'రేవంత్ రెడ్డి ప్రభుత్వంతో కలిసి భూముల దోపిడీకి, అవినీతికి కేటీఆర్ సహకరిస్తున్నారు. 6 గ్యారంటీలతోపాటు కాంగ్రెస్ ఇచ్చిన హామీలపై అసెంబ్లీలో, బయట నిలదీయకుండా ఉత్తుత్తి డ్రామాలాడుతున్నారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములను అమ్మడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రయత్నిస్తుంటే.. కేటీఆర్ పైకి గొడవ చేసినట్లు నటిస్తున్నా లోలోపల ఆయనకు పూర్తిగా సహాయ సహకారాలు అందిస్తున్నారు' అని బండి సంజయ్ విమర్శించారు.

**ఇద్దరి రహస్య మైత్రి బయటపడింది..**

సీఎం రేవంత్ రెడ్డి, కేటీఆర్ రహస్య మైత్రి ఎన్నడో బట్టబయలైందని బండి సంజయ్ ఆరోపించారు. 'ఇటీవల తమిళనాడు సీఎం స్టాలిన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన డీలిమిటేషన్ మీటింగ్ కు ఇద్దరూ కలిసే వెళ్లారు. త్వరలో హైదరాబాద్ లో జరగబోయే బహిరంగ సభ నిర్వహణ, ఆ సభకు ఎవరెవరిని పిలవాలో ఇద్దరూ కలిసే ప్లాన్ చేస్తున్నారు. పార్లమెంట్ లో వక్ఫ్ బోర్డు సవరణ బిల్లుపై జరిగిన



ఓటింగ్ లో కాంగ్రెస్, బీఆర్ఎస్ ఎంపీలు కేంద్రానికి వ్యతిరేకంగా ఓటేసేలా నిర్ణయం తీసుకుంది కూడా వారిద్దరే. హైదరాబాద్ స్థానిక ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు పోటీ చేయకుండా మజ్లిస్ ను గెలిపించేందుకు రేవంత్, కేటీఆర్ సహకరిస్తున్నారు. అంతకుముందు జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లోనూ రేవంత్ రెడ్డిని కాపాడేందుకు బీఆర్ఎస్ ను పోటీకి దూరంగా ఉంచింది కూడా కేటీఆరే' అని బండి సంజయ్ ఆరోపించారు.

**చిత్తుగా ఓడినా మార్పు రాలేదు..**

కరీంనగర్-మెదక్-నిజామాబాద్- ఆదిలాబాద్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ కు, అంతకుముందు జరిగిన ఎంపీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ను తెలంగాణ జనం చిత్తుగా ఓడించినా సీఎం రేవంత్, కేటీఆర్ లో మార్పు రాలేదని బండి సంజయ్ అన్నారు. బీజేపీని దెబ్బతీయడమే లక్ష్యంగా పనిచేస్తుండటం వారు పనిచేస్తుండటం సిగ్గు చేటని ఆయన మండిపడ్డారు. హెచ్ సీయూ భూముల అమ్మకాన్ని వ్యతిరేకిస్తూ బీజేపీ పెద్ద ఎత్తున ఆందోళన చేస్తుంటే రేవంత్ రెడ్డి, కేటీఆర్ కలిసే బీజేపీపై బురదచల్లేందుకు కుట్రలు చేస్తున్నారన్నారు. హెచ్ సీయూ భూముల వ్యవహారంపై రేవంత్ రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే సీబీఐ విచారణ కోరుతూ లేఖ రాయాలన్నారు. 'కేంద్రంలో కొనసాగుతున్నది కేసీఆర్, రేవంత్ రెడ్డి పాలన కాదు. నీతి, నిజాయితీకి నిలువెత్తు నిదర్శనమైన నరేంద్ర మోదీ పాలన. సీబీఐ విచారణకు సిద్ధపడితే హెచ్ సీయూ భూములను దోచుకునేందుకు ఎవరు కుట్రలు చేస్తున్నారో, వారికి ఎవరు సహకరిస్తున్నారనే విషయాలన్నీ బయటకు వస్తాయి. మరి కాంగ్రెస్ ప్రభుత్వానికి ఆ దమ్ముందా? అట్లాగే హెచ్ సీయూ భూముల వ్యవహారంపై సీబీఐ విచారణకు డిమాండ్ చేసే దమ్ము బీఆర్ఎస్ కు ఉందా?' అని బండి సంజయ్ సవాల్ చేశారు.

# పూలే పేరు పలికే అర్హత కవితకు లేదు



- బీఆర్ఎస్ పాలనలో కేసీఆర్
- ఎన్నడూ పూలేకు నివాళులర్పించలేదు
- కవిత మాటలు నమ్మే పరిస్థితిలో బీసీలు లేరు
- బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్

**చట్టం, హైదరాబాద్:** అసెంబ్లీలో పూలే విగ్రహం పెట్టాలని డిమాండ్ చేస్తున్న ఎమ్మెల్సీ కవిత.. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఎందుకు అడగలేదని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ ప్రశ్నించారు. మంగళవారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో బీసీ సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేశ్ చారి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో పూలే జయంతి ఉత్సవాల కమిటీ చైర్మన్ గా చిన్న శ్రీశైలం యాదవ్ ను ఎన్నుకున్నారు. చీఫ్ గెస్టుగా హాజరైన జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. ధర్నాచౌక్ ను ఎత్తేసిన చరిత్ర బీఆర్ఎస్ పార్టీకే ఉందన్నారు. ఇప్పుడు అదే ధర్నా చౌక్ లో కవిత ధర్నాకు కూర్చోవడం విడ్డూరంగా ఉందన్నారు. బీఆర్ఎస్ పార్టీలో బీసీ నాయకులే లేనట్లు.. కవిత బీసీ నినాదం ఎత్తుకున్నారని.. జనం ఆమె మాటలను నమ్మే పరిస్థితిలో లేరన్నారు. ఈ నెల 11న ఫిల్మ్ నగర్ లో నిర్వహించే జ్యోతిబాపూలే 198 జయంతి ఉత్సవాలకు రాష్ట్రం నలుమూలల నుంచి జనం తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ జయంతి ఉత్సవాలకు సీఎం రేవంత్ రెడ్డితో పాటు మంత్రులు, అన్ని పార్టీల నాయకులను ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. ఫిల్మ్ నగర్ లో పూలే, సావిత్రి బాయీ ఏడు అడుగుల విగ్రహాలు ఏర్పాటు చేసి.. భారీ జయంతి సభను నిర్వహించనున్నట్లు జాజుల తెలిపారు. రెండు ఎకరాల్లో పూలే స్మృతి వనం ఏర్పాటు చేయాలని.. జ్యోతి బాపూలే, సావిత్రి బాయీ పూలే భారీ విగ్రహాలతో పాటు పూలే నాలెడ్జి సెంటర్ ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# 15 నిమిషాల్లోనే రిజిస్ట్రేషన్

- ఈ నెల 10 నుంచి సబ్ రిజిస్ట్రార్ ఆఫీసుల్లో స్లాట్ బుకింగ్ విధానం
- మొదటి దశలో భాగంగా 22 ఆఫీసుల్లో అమల్లోకి తీసుకొస్తాం
- డబుల్ రిజిస్ట్రేషన్లకు చెక్ పెట్టేందుకే ఈ నిర్ణయం
- రెవెన్యూ సేవలను మరింత పారదర్శకంగా, అవినీతిరహితంగా అందిస్తాం
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడి



**చట్టం, హైదరాబాద్:** తెలంగాణలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో 'స్లాట్ బుకింగ్' విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చింది. ఏప్రిల్ 10 నుంచి రిజిస్ట్రేషన్ స్లాట్ బుకింగ్ ప్రారంభమవుతుందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు. తొలుత ప్రయోగాత్మకంగా 22 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో స్లాట్ బుకింగ్ అమలు చేయనున్నట్లు ఆయన తెలిపారు. స్లాట్ బుకింగ్‌తో 10- 15 నిమిషాల్లోనే రిజిస్ట్రేషన్ పూర్తి అవుతుందన్నారు. మంగళవారం ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలకు సమర్థవంతంగా సులువుగా, వేగవంతంగా, పారదర్శకంగా, అవినీతిరహితంగా మరింత మెరుగైన సేవలను అందించేందుకు సబ్‌రిజిస్ట్రార్ ఆఫీసులను ఆధునీకరిస్తున్నామని ఆయన వెల్లడించారు. ఇందులో భాగంగానే డాక్యుమెంట్ రిజిస్ట్రేషన్ కోసం గంటల తరబడి వెయిట్ చేసే పనిలేకుండా కేవలం 10 నుంచి 15 నిమిషాలలోనే రిజిస్ట్రేషన్ ప్రాసెస్ పూర్తయ్యేలా స్లాట్ బుకింగ్ విధానాన్ని తీసుకురాబోతున్నామన్నారు. రాష్ట్రంలో 144 సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులకుగాను మొదటి దశలో ప్రయోగాత్మకంగా 22 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఈ నెల 10వ తేదీ నుంచి స్లాట్ బుకింగ్ విధానాన్ని అమలులోకి వస్తుందని ఆయన ప్రకటించారు.

**మొదటి దశ ఈ ఆఫీసుల్లోనే..**

హైదరాబాద్‌లోని ఆజంపురా, చిక్కడపల్లి, సంగారెడ్డి జిల్లా సదాశివపేట, మేడ్చల్ జిల్లా కుత్బుల్లాపూర్, వల్లభ్ నగర్, రంగారెడ్డి జిల్లా శంషాబాద్, సరూర్ నగర్, చంపాపేట్, పెద్దపల్లి జిల్లా రామగుండం, ఖమ్మం జిల్లా కూసుమంచి, ఖమ్మం ఆర్వో, మేడ్చల్ ఆర్వో, మహబూబ్ నగర్ ఆర్వో, జగిత్యాల, నిర్మల్, వరంగల్ ఫోర్ట్, వరంగల్ రూరల్, కొత్తగూడెం, ఆర్మూర్, భువనగిరి, చౌటుప్పల్, నాగర్ కర్నూల్ ఆఫీసుల్లో ప్రారంభిస్తున్నట్లు మంత్రి పొంగులేటి తెలిపారు. సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులో ఒకే రోజు ఒకే సమయంలో ఎక్కువ డాక్యుమెంట్లు రిజిస్ట్రేషన్ కోసం సమర్పించడం వల్ల జరిగే ఆలస్యాన్ని నివారించడానికి సబ్‌రిజిస్ట్రార్ ఆఫీసు రోజు వారి పని వేళలను 48 స్లాట్లుగా విభజించినట్లు చెప్పారు. ప్రజలు నేరుగా registration.telangana.gov.in వెబ్‌సైట్ ద్వారా తమకు అనుకూలమైన తేదీ, సమయానికి స్లాట్ బుక్ చేసుకుని ఆ రోజు నిర్దేశించిన సమయానికి వచ్చి రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకుని వెంటనే వెళ్లిపోవచ్చన్నారు. స్లాట్ బుక్ చేసుకోని వారి కోసం ఏదైనా అత్యవసర సందర్భాలలో ప్రతిరోజు సాయంత్రం 5 నుంచి 6 గంటల వరకు, ఐదు వాక్ ఇన్ రిజిస్ట్రేషన్లను అనుమతిస్తారని, నేరుగా ఆఫీసుకు వచ్చిన వారికి ఫస్ట్ కం ఫస్ట్ సర్వ్ పద్ధతిలో డాక్యుమెంట్లు స్వీకరిస్తారని తెలిపారు.

**అదనపు సబ్ రిజిస్ట్రార్లను నియమిస్తాం..**

పని ఒత్తిడి ఎక్కువగా ఉన్న సబ్ రిజిస్ట్రార్ ఆఫీసుల్లో స్లాట్ బుకింగ్ విధానాన్ని ఈజీ చేయడానికి మరియు 48 స్లాట్స్ కన్నా ఎక్కువ స్లాట్స్ అవసరం ఉన్న చోట ఇప్పుడున్న సబ్ రిజిస్ట్రార్లకు తోడుగా అదనపు సబ్ రిజిస్ట్రార్లను నియమిస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ప్రయోగాత్మకంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని కుత్బుల్లాపూర్ ఆఫీసులో అదనంగా ఇద్దరు సబ్ రిజిస్ట్రార్లు, సిబ్బందిని నియమించినట్లు చెప్పారు. దీంతో కుత్బుల్లాపూర్ ఆఫీసులో 144 స్లాట్స్ అందుబాటులో ఉంటాయన్నారు. స్లాట్ బుకింగ్ విధానాన్ని దృష్టిలో పెట్టుకొని సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులను రీ ఆర్గనైజేషన్ చేస్తున్నామని, ఇందులో భాగంగా అధిక రద్దీ, తక్కువ రద్దీ ఉన్న సబ్ రిజిస్ట్రార్ ఆఫీసుల పరిధిని లింక్ చేసి పని భారాన్ని సమానం చేయడానికి చర్యలు తీసుకుంటామన్నారు. ఈ విధానాన్ని ముందుగా రంగారెడ్డి జిల్లాలోని చంపాపేట - సరూర్ నగర్ సబ్ రిజిస్ట్రార్ ఆఫీసుల అధికార పరిధిని విలీనం చేస్తామన్నారు. రిజిస్ట్రేషన్ చేసుకునే ప్రజలు ఇతరులపై ఆధారపడకుండా సొంతంగా డాక్యుమెంట్లను తయారు చేసుకోవడానికి వెబ్ సైట్ లో ఒక మాడ్యూల్ ని ప్రవేశ పెట్టామని మంత్రి ప్రకటించారు. మొదటగా సేల్ డీడ్ దస్తావేజుల కోసమే ఈ సౌకర్యం ఉంటుందన్నారు. ఇది కూడా ఐచ్చికమేనన్నారు. రిజిస్ట్రేషన్ సమయంలో డాక్యుమెంట్ పై అమ్మినవాళ్ళు, కొన్నవాళ్లు, సాక్షులు, సబ్ రిజిస్ట్రార్ సంతకాలు చేయడానికి చాలా సమయం పట్టడం వల్ల డాక్యుమెంట్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ చాలా ఆలస్యమవుతుందన్నారు. దీని వల్ల ప్రజల సమయం వృథా అవడం ద్వారా ఇబ్బందులు పడుతున్నారన్నారు. దీనిని నివారించడానికి రిజిస్ట్రేషన్ ప్రక్రియ వేగవంతం చేయడంలో భాగంగా ఆధార్ ఇసంతకం ప్రవేశపెడుతున్నామని.. ఈ నెల చివరిలోగా అందుబాటులోకి తీసుకొస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు.

# అకీరా బర్త్ డే రోజే.. చిన్న కొడుకుకి ఇలా జరిగింది

**చట్టం, హైదరాబాద్:** సింగపూర్‌లోని స్కూల్ లో జరిగిన అగ్ని ప్రమాదంలో తన చిన్న కుమారుడు మార్క్ శంకర్‌కు గాయాలైనట్లు ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తెలిపారు. ఈ ఘటనపై జూబ్లీహిల్స్ లోని తన నివాసంలో మంగళవారం రాత్రి ఆయన మీడియాతో మాట్లాడారు. స్కూల్ పిల్లలు సమ్మర్ క్యాంప్‌నకు వెళ్లగా.. అక్కడ జరిగిన అగ్ని ప్రమాదంలో తన కుమారుడికి గాయాలైనట్లు తెలిపారు. 'అరకు పర్యటనలో ఉండగా మార్క్‌శంకర్‌కు గాయాలైనట్లు ఉదయం 8.30గంటలకు ఫోన్ వచ్చింది. సమ్మర్‌క్యాంప్‌లో అగ్నిప్రమాదం జరిగినా కుమారుడి చేతులు, కాళ్లకు గాయాలయ్యాయి. ఊపిరితిత్తుల్లోకి పొగ చేరింది. తన పక్కనే కూర్చున్న చిన్నారి మృతిచెందడం బాధించింది. సుమారు 30మంది చిన్నారులు సమ్మర్‌క్యాంప్‌లో ఉన్నప్పుడు ఈ ఘటన జరిగింది. అగ్నిప్రమాదం చిన్నదే అనుకున్నా.. తర్వాత దాని తీవ్రత తెలిసింది. నా పెద్ద కుమారుడు అకీరా పుట్టిన రోజే.. రెండో కుమారుడికి ఇలా జరగడం బాధాకరం. డాక్టర్లు ట్రీట్ మెంట్ అందిస్తున్నారు. ఆరోగ్యం నిలకడగా ఉందంటున్నారు. పొగపీల్చడం వల్ల ఆరోగ్యంపై ప్రభావం ఉండొచ్చని చెబుతున్నారు. మా అబ్బాయి వయసు ఏడేళ్లు. ప్రమాదం జరిగిన వెంటనే అక్కడే భవనం నిర్మిస్తున్న కార్మికులు స్పందించి కాపాడారు. ఈ ఘటన గురించి తెలిసి నా భార్య షాక్‌లో ఉన్నారు' అని పవన్ కల్యాణ్ తెలిపారు.

**ప్రతి ఒక్కరికీ థ్యాంక్స్..**

మార్క్ శంకర్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడని పవన్ తెలిపారు. తన కుమారుడు త్వరగా



కోలుకోవాలని ఆకాంక్షిస్తూ ఎంతో మంది మంచి మనస్సుతో ఆశీస్సులు అందించడంతో క్రమంగా కోలుకుంటున్నాడని తెలిపారు. ప్రతిఒక్కరికీ మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలుపుతూ మంగళవారం రాత్రి పవన్ ఓ ప్రకటన కూడా విడుదల చేశారు. 'ఈ ప్రమాద విషయం తెలుసుకొని ప్రధాని మోదీ ఫోన్ చేసి మార్క్ ఆరోగ్య పరిస్థితి గురించి వాకబు చేసి ధైర్యం చెప్పారు. సింగపూర్‌లో అవసరమైన సహకారం అందించాల్సిందిగా అక్కడి హైకమిషనర్‌కు దిశానిర్దేశం చేశారు. ఆయనకు నా హృదయపూర్వక కృతజ్ఞతలు. సీఎం చంద్రబాబు ఫోన్ చేసి మాట్లాడారు. మార్క్ శంకర్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఏపీ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, రామ్మోహన్ నాయుడు, బండి సంజయ్, ఏపీ మాజీ సీఎం జగన్, తమిళనాడు మాజీ సీఎం పళనిస్వామి, ఏపీ స్పీకర్ రఘురామ కృష్ణరాజు, ఏపీ మంత్రులు నారా లోకేశ్, అచ్చెన్నాయుడు, నాదెండ్ల మనోహర్, దుర్గేష్, బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు డా.కె లక్ష్మణ్, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, సీపీఐ నేత రామకృష్ణ, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, సహచర సినీనటులు, సినీరంగ ప్రముఖులు సోషల్ మీడియాతో పాటు వివిధ ప్లాట్ ఫామ్ ల నుంచి మార్క్ శంకర్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. దేవాలయాల్లో పూజా కార్యక్రమాలు నిర్వహించిన నేతలు, కార్యకర్తలు.. ప్రతిఒక్కరికీ మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు' అని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.

**అగ్నిప్రమాదం జరిగిందిలా..**

సింగపూర్‌లోని రివర్ వ్యాలీ షాప్‌హౌస్‌లో మంగళవారం ఉదయం 9.45 గంటలకు ఈ ఘటన చోటుచేసుకుంది. ఈ భవనంలో చిన్నారులకు క్యాంప్ నిర్వహిస్తున్నారు. రెండు, మూడు అంతస్తుల్లో మంటలు చెలరేగాయి. సమాచారం అందుకున్న సింగపూర్ సివిల్ డిఫెన్స్ ఫోర్స్ ఘటనాస్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టింది. భవనం లోపల చిక్కుకున్న వారిని రక్షించి రెస్క్యూ సిబ్బంది బయటకు తీసుకొచ్చారు.ఈ ప్రమాదంలో 15 మంది చిన్నారులు సహా 19 మంది గాయపడ్డారు. వీరిని స్థానిక ఆసుపత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు. చికిత్స పొందుతూ అందులో ఓ చిన్నారి ప్రాణాలు కోల్పోయినట్లు సింగపూర్ మీడియా కథనాలు వెల్లడించాయి. పవన్ కుమారుడు మార్క్ శంకర్ చేతులు, కాళ్లకు గాయాలయ్యాయి. ఊపిరితిత్తుల్లోకి పొగ వెళ్లడంతో అస్వస్థతకు గురయ్యాడు. ప్రస్తుతం అతడికి ఆసుపత్రిలో చికిత్స అందుతోంది. ఈ ఘటనకు గల కారణాలపై దర్యాప్తు చేస్తున్నట్లు అధికారులు వెల్లడించారు.

CHATTAM NEWS
చట్టం
సంపూర్ణ స్వతంత్ర దినపత్రిక

# అంగన్వాడీ కేంద్రాల్లో పోషణ పక్షం



**చట్టం ఇందల్వాయి :** ఇందల్వాయి మండలం పరిధి లోగల గన్నారం గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో పోషణ పక్షము ప్రారంభ కార్యక్రమాన్ని స్థానిక వైద్యాధికారి డాక్టర్ సుశాంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమం యొక్క ముఖ్య లక్ష్యాలు అయిన మొదటి 1000 రోజుల పై దృష్టి పోషకాహార లోపం నివారణ, పిల్లల్లో ఉబకాయం తగ్గించడానికి ఆరోగ్యకరమైన జీవనశైలి అనే అంశములపై అధిక దృష్టి కేంద్రీకరించాలని తెలిపారు. మొదటి రోజు గర్భిణీ స్త్రీలకు బరువులు తీయడం ఇంటిలో ఉన్న గర్భిణీ స్త్రీలకు సంరక్షణపై భర్తలకు అవగాహన కల్పించడం, రెండు సంవత్సరాల కంటే తక్కువ వయసు ఉన్న పిల్లల పెరుగుదల పర్యవేక్షణ లాంటి కార్యక్రమాలను చేయాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ శోభకు తెలియజేశారు. 9వ తేదీన గృహ సందర్శన ద్వారా ప్రసవ అనంతరం తల్లిపాల యొక్క ప్రాముఖ్యత అవగాహన శిశువుల్లో ఇన్ఫెక్షన్లను నివారించడానికి చేతులు కడుక్కోవడం, పరిశుభ్రత నిర్వహించడం పై తల్లులకు అవగాహన కల్పించడం, రక్తహీనత కార్యక్రమం పై 10 వ తేదీన రక్త పరీక్ష శిబిరాలు నిర్వహించాలన్నారు. అలాగే 11 ఏప్రిల్ లో చిరుధాన్యాలపై అవగాహన కార్యక్రమం చిరుధాన్యాలు ఉపయోగించి ఆహార వంటకాలు తయారు చేయడం పై ప్రదర్శన కార్యక్రమం ఏర్పాటు చేయాలి గర్భిణీ స్త్రీలు, బాలింతలు, కౌమార బాలికలతో సమావేశాన్ని ఏర్పాటు చేసి "హాండ్స్ ఆన్ డెమోస్ట్రేషన్ "కార్యక్రమాన్ని నిర్వహించడం, అంగన్వాడి కేంద్రాల్లో పోస్టర్ల ద్వారా ప్రదర్శన కార్యక్రమాన్ని మరి 14 ఏప్రిల్ రోజున వి.హెచ్. ఎస్.ఎన్ డి ల సమయంలో లబ్ధిదారుల నమోదు డ్రైవ్ లు, అంగన్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు లబ్ధిదారులకు నమోదు చేయడంలో సహాయం చేయడం 15 ఏప్రిల్ రోజున SAM/MAM అది అతి తీవ్ర లోపు పోషణలో ఉన్న పిల్లలను పునరావాస కేంద్రమునకు రెఫర్ చేయడం 16 ఏప్రిల్ రోజున జిల్లాస్థాయి అధికారులు ప్రజా పరిధిలో భాగస్వాములు చేస్తూ జిల్లాస్థాయి ప్రాజెక్టు స్థాయి నిర్వహణ 17 ఏప్రిల్ రోజున అంగన్వాడి కేంద్రంలో ఆకలి పరీక్ష నిర్వహించడం 18 ఏప్రిల్ రోజున తల్లిదండ్రులకు పోషకార కౌన్సిలింగ్ ఇంట్లో ఆరోగ్యకరమైన ఆహార ఎంపిక ప్రోత్సహించడం 19 ఏప్రిల్ రోజున పండ్లు మరియు కూరగాయల దినోత్సవం సామాజిక వేడుకలు 20 ఏప్రిల్ రోజున స్కూల్ పిల్లలకు క్విజ్, వ్యాసరచన పోటీలు నిర్వహించుట 21 ఏప్రిల్ రోజున ఈ కార్యక్రమం ముగుస్తాయన్నారు. ఈ కార్యక్రమాలలో ఆరోగ్య విస్తరణ అధికారి వై.శంకర్ ఆరోగ్య కార్యకర్తలు వెంకటరెడ్డి, ఆనంద్, మాత శిశు సంక్షేమ శాఖ సూపర్వైజర్ శోభ, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ టీచర్లు, ఐకెపి లీడర్ పుష్ప, గర్భిణీ స్త్రీలు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

## ముగ్గురు విద్యార్థులను అభినందించిన ఎంఈఓ జోగి ప్రభుదాస్



**చట్టం, సిద్దిపేట (దుబ్బాక) :** ఇస్రో వారి ప్రతిష్టాత్మక ప్రోగ్రాం యువిక2025 ప్రోగ్రాంకీ సిద్దిపేట జిల్లా నుండి ముగ్గురు విద్యార్థులు ఎంపికయ్యారు. తెలంగాణా రాష్ట్రము నుండి మొత్తం 12 మంది విద్యార్థులు ఎంపికైతే ముగ్గురు విద్యార్థులు సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం లచ్చపేట మోడల్ స్కూల్ విద్యార్థులు ఎంపిక కావడం విశేషం. ఎంపికైన విద్యార్థులు 9వ తరగతి చదువుచున్నారు. మాడబోయిన హర్షవర్ధన్, గుంటి కౌశిక్, బండారి సుశాంత్ లు మే నెల 18 వ తేది నుండి 15 రోజుల పాటు ISRO ఆధ్వర్యంలో హైదరాబాద్ లో వీరికి ఉపగ్రహ నిర్మాణం, రాకెట్ లాంచింగ్, అంతరిక్ష పరిజ్ఞానం పైన ప్రాథమిక అవగాహన కల్పిస్తారు. ఈ ముగ్గురు విద్యార్థులకు మండల విద్యాధికారి జోగు ప్రభుదాస్, ప్రిన్సిపల్ సామలేటి బుచ్చిబాబు, ఉపాధ్యాయులు నాగరాజు, మదన్ మోహన్, నరేష్, జ్యోతి, పిఈటీ రవీందర్, సిఆర్పి తాళ్ల నవీన్ కుమార్ అభినందనలు తెలిపారు.

## జోరు జోరుగా ఉపందుకుంటున్న రాజీవ్ యువ వికాస్ దరఖాస్తులు



**చట్టం న్యూస్ రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన రాజీవ్ యువ వికాస పతకం కార్యక్రమాన్ని యువత సద్వినియోగం చేసుకోవాలని వేములవాడ రూరల్ మండల్ లో ఎంపీడీఓ శ్రీనివాస్ సూచించారు. దరఖాస్తుదారులు తీసుకువచ్చిన దరఖాస్తు ఫారాలను క్షుణ్ణంగా పరిశీలించి స్వీకరించారు. దరఖాస్తుదారులు నేరుగా ఎంపీడీఓ కార్యాలయముకు వచ్చి దరఖాస్తులు అందియవలసిందిగా విజ్ఞప్తి చేశారు. ఇప్పటి వరకు రెండు వందల దరఖాస్తులు వచ్చాయని చెప్పారు. ఈ పథకాన్ని వినియోగించుకున్న దొంతుల రమేష్, నేదురి అరుణ్ కుమార్ వీరు దరఖాస్తు లు అందించారు. ఈ కార్యక్రమంలో పి ఉపేందర్, MD రాఫీ, B. నారాయణ, CH. రాజేశ్వరరావు, జి.నర్సయ్య, ఎంపీడీఓ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక చేయూత



**చట్టం బోధన్ :** బోధన్ పట్టణంలోని తట్టి కోర్ట్ కాలానికి చెందిన లింగం అనే వ్యక్తి ఆకస్మికంగా మరణించాడు. వారిది నిరుపేద కుటుంబం కావడంతో దూపల్లి గ్రామానికి చెందిన శ్రీకాంత్ మీకోసం మేము సేవా సంస్థకు తెలుపగా మీ కోసం మేము సేవా సంస్థ అధ్యక్షులు రఘుపతి లక్ష్మయ్య ఆదేశాల మేరకు సేవా సంస్థ సభ్యులు బాధిత కుటుంబానికి 10,000/రూ. ఆర్థిక సహాయాన్ని అందించారు. బాధిత కుటుంబ సభ్యులు మీకోసం మేము సేవా సంస్థకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సమస్త సభ్యులు శ్రీకాంత్, శివ, కాలనీవాసులు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## చలో వరంగల్ ఈ నెల 27న బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభ



**చట్టం ముస్తాబాద్:** బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ మహాసభ నేపథ్యంలో ముస్తాబాద్ మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ముస్తాబాద్ మండల అధ్యక్షులు భోంపెల్లి సురేందర్ రావు ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరించారు, ఈ కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి, ఉమ్మడి కరీంనగర్ జిల్లా మాజీ కోఆప్షన్ సర్వర్ పాషా, ముస్తాబాద్ BRS పట్టణ అధ్యక్షులు ఏద్దండి నర్సింహా రెడ్డి, ముస్తాబాద్ మండల బీఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు మాజీ సర్పంచ్ నల్ల నర్సయ్య, ముస్తాబాద్ మండల యూత్ అధ్యక్షులు శీలం స్వామి, కేటీఆర్ సేన రాష్ట్ర అధ్యక్షులు మెంగని మనోహర్, మాజీ కో అప్షన్ మెంబర్ అన్వర్, BRS పార్టీ నాయకులు జహంగీర్, కోడె శ్రీనివాస్, వంగూరి దిలీప్, తదితరులు పాల్గొన్నారు.

## అంతక్రియలలో పాల్గొన్న రాష్ట్ర బిఆర్ఎస్ నాయకులు



**చట్టం, నవీపేట్ :** నవీపేట్ మండల కేంద్రానికి చెందిన సీనియర్ బిఆర్ఎస్ నాయకులు ఈ ఎం గంగాధర్ మంగళవారం ఉదయం మరణించారు అన్న విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు రామ్ కిషన్ రావు, జిల్లా నాయకులు భవంతి దాస్, గిర్ధవరగంగారెడ్డి ఆయనఅంత్య క్రియలలోపాల్గొని రెండు నిమిషాలు మౌనం పాటించి పార్థివ దేహానికి పూలమాలలు వేసి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఆయన మరణం పార్టీకి తీరని లోటు అని అన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు నర్సింగరావు, సీనియర్ జిల్లా నాయకులు తేడ్డు పోశెట్టి, సొసైటీ చైర్మన్ నేలకంటి అబ్బన్న, టౌన్ అధ్యక్షులు లోకం నరసయ్య, రాంపూర్ మాజీ సర్పంచ్ అల్లం రమేష్, సీనియర్ నాయకులు గైని సతీష్, డాంగే శ్రీనివాస్, రాజేందర్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 9న జైల్ భరో ను విజయవంతం చేద్దాం

- బీఎంపీ పార్టీ వికారాబాద్ జిల్లా అధ్యక్షులు పాత్లావత్ గట్ట్యా నాయక్



**చట్టం వికారాబాద్ ప్రతినిధి :** 9 ఏప్రిల్ బుధవారం నాడు జరుగే జైల్ భరో ఆందోళన్ భారత్ ముక్తి మోర్చా, జాతీయ ముస్లిం మోర్చా, జాతీయ బీసీ పిచడా వర్గ్ మోర్చా ఆధ్వర్యంలో మన్యావర్ వామన్ మేశ్రం పిలుపు మేరకు జరుగుతున్నది దేశంలో అన్ని సామజిక ప్రజా సంఘాలను కలుపుకొని జైల్ భరో ఆందోళన్ యొక్క ముఖ్య ఉద్దేశం దేశంలో కులాదరిత జనాభా లెక్కలు చెయ్యాలి బీసీ లకు 52% రిజర్వేషన్ ఇవ్వాలి మండల్ కమిషన్ రిపోర్ట్ ను అమలు చెయ్యాలి ఈవీఎం (EVM)) మిషన్లు బ్యాన్ చేసి బ్యాలెట్ పేపర్ ద్వారా ఎన్నికలు నిర్వాహించాలని ఈవీఎం ద్వారా పరదర్శకమైన ఎన్నికలు జరుగవని సుప్రీం కోర్టు 8 అక్టోబర్ 2013 న చెప్పింది ముస్లిం మైనారిటీ సోదరుల వాకఫ్ ఆమెండమెంట్ బిల్ ను కేంద్ర ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలి అని ఈ బిల్ రాజ్యాంగంలోని ఆర్టికల్ 14, 25 నుండి 30 వరకు రాజ్యాంగ వ్యతిరేకమైనది కాబట్టి ఈ బిల్లును ఉపసంహరించుకోవాలి బీహార్ లోని భోధ్ గయాలోని బుద్ధ విహార్లో బ్రాహ్మణ ముక్త్ విహార్ బౌద్ధ బిక్షలే విహార్ లో ఉండాలి పార్లమెంట్ సాక్షిగా కేంద్ర హోమ్ మంత్రి అమిత్ షా భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్పై అనుచ్చితంగా వ్యాఖ్యలు చేసినందుకు వ్యతిరేకంగా ఈ జైల్ భరో ఆందోళన్ చేస్తున్నాము కావున ఈ కార్యక్రమంలో అన్ని సామజిక ప్రజా సంఘాలు, మేధావులు యూవకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చెయ్యాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొర్ర బాలకృష్ణ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## నేటి యువత ఆన్లైన్ ఆటలకు, బెట్టింగ్లకు బానిసలు కావద్దు : సీఐ శ్రీనివాస్




**చట్టం ప్రతినిధి, సిద్దిపేట (దుబ్బాక) :** ప్రస్తుత సమాజంలో చేతిలో స్మార్ట్ ఫోన్ ఉంటే తేలికగా డబ్బులు సంపాదించవచ్చనే అత్యాశతో ఎంతమంది ఎంతోమంది యువతీ, యువకులు ఆన్లైన్ గేమ్స్, వివిధ బెట్టింగ్ యాప్లకు బానిసలై, జీవితాలను నాశనం చేసుకుంటున్నారని సిద్దిపేట జిల్లా దుబ్బాక సీఐ పాలెపు శ్రీనివాస్ అన్నారు. మంగళవారం దుబ్బాక సర్కిల్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇంట్లోనే ఉండి ఉద్యోగాలు చేస్తూ, వేలకు వేలు సంపాదించవచ్చంటూ సామాజిక మాధ్యమాల్లో వచ్చే ప్రకటనలతో యువతి, యువకులు, గృహిణులు సైబర్ మోసాలకు గురవుతున్నారని, వాటి పట్ల మరింత అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. ప్రస్తుత సమాజంలో అత్యాశ, నిర్లక్ష్యమే సైబర్ నేరాలకు పునాది అని పేర్కొన్నారు. ముఖ్యంగా ఇన్స్టంట్ లోన్ యాప్ల పేరుతో ఎంతో మంది యువకులు అప్పుల పాలై, వాటిని తీర్చలేక, లోన్ యాప్ నిర్వాహకుల ఒత్తిళ్లు, బెదిరింపులతో ప్రాణాలు తీసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత ఐపీఎల్ సీజన్ జరుగుతున్న నేపథ్యంలో యువత ఆన్లైన్ గేమ్స్, బెట్టింగ్లకు పాల్పడవద్దని, ఆన్లైన్ గేమ్స్ కు ఎంత దూరంగా ఉంటే అంత మంచిదని సూచించారు. సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని, ఎవరైనా మిమ్మల్ని బెదిరింపులకు, భయభ్రాంతులకు గురి చేస్తే తక్షణమే స్థానిక పోలీస్ స్టేషన్లో సమాచారం అందించాలని తెలిపారు. విద్యార్థులు దురలవాట్లకు బానిసలు కాకుండా, క్రమశిక్షణతో కష్టపడి చదివి, ఉన్నత స్థానాలకు చేరుకొని, తల్లిదండ్రుల ఆశలను, ఆకాంక్షలను నెరవేర్చాలని విజ్ఞప్తి చేశారు.

## "జై బాపు, జై భీమ్, జై సంవిధాన్" అభియాన్‌లో పాల్గొన్న ఆవుల రాజిరెడ్డి



**చట్టం మెదక్ ప్రతినిధి :** హత్నూర మండల కేంద్రం నుండి దౌల్తాబాద్ వరకు పాదయాత్రగా టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మరియు నర్సాపూర్ నియోజక వర్గ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి "జై బాపు, జై భీమ్, జై సంవిధాన్" కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా భారత జాతిపిత మహాత్మా గాంధీ, రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలతో నివాళులు అర్పించి, రాజ్యాంగ పరిరక్షణ పట్ల తన నిబద్ధతను మరోసారి వెల్లడించారు.

**రాజిరెడ్డి మాట్లాడుతూ**

భారత రాజ్యాంగం అన్ని వర్గాల ప్రజల హక్కులను సమానంగా కాపాడే శక్తివంతమైన పాఠశాల అని, దానిని బలహీనపరచే విధంగా జరుగుతున్న చర్యలను ప్రజలు తీవ్రంగా ఎదుర్కొనాలని పిలుపునిచ్చారు. ప్రస్తుతం కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వ పాలన ప్రజాస్వామ్య సూత్రాలకు విరుద్ధంగా సాగుతోందని, అణగారిన వర్గాలపై అన్యాయం జరుగుతోందని పేర్కొన్నారు. దేశ వ్యాప్తంగా యువత రాజ్యాంగం పట్ల అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని, ఇందుకోసం విద్యార్థి స్థాయిలో ప్రచార కార్యక్రమాలు ప్రారంభించనున్నట్లు ప్రకటించారు. మహిళలు, దళితులు, ఆదివాసీలు తదితర సామాజికంగా బలహీన వర్గాల హక్కుల కోసం కాంగ్రెస్ పార్టీ నిరంతర పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో రాజ్యాంగాన్ని కేంద్ర బిందువుగా చేసుకుని నిర్వహించబోయే అవగాహన శిబిరాలు, చర్చా వేదికల ద్వారా ప్రజల్లో చైతన్యం పెంపొందించే లక్ష్యాన్నికూడా వెల్లడించారు. గాంధీజీ, అంబేద్కర్ వంటి మహనీయుల సిద్ధాంతాలు ఈనాటి భారత రాజకీయాల్లో మరింత అవసరమైపోయాయని అన్నారు. రాహుల్ గాంధీ చేపట్టిన "భారత్ జోడో యాత్ర" దేశవ్యాప్తంగా ఐక్యత, భద్రత, సమానత్వానికి నాంది పలికిందని ఆయన గుర్తుచేశారు. ఈ ఏప్రిల్ నెలలో ప్రత్యేక పాదయాత్రల ద్వారా గ్రామ స్థాయిలో ప్రచారం నిర్వహించి ప్రజలను చైతన్యవంతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు "జై బాపు, జై భీమ్, జై సంవిధాన్" నినాదంతో ప్రతిజ్ఞ చేసి, రాజ్యాంగ పరిరక్షణకు తమ అంకితభావాన్ని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్ , కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహ ముక్తా భరత్



- చైల్డ్ హెల్ప్ లైన్ 1098పై అవగాహన

**చట్టం, బోథ్:** బోథ్ మండలం కౌఠ (బి) జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బాల్య వివాహ ముక్త్ భారత్, చైల్డ్ హెల్ప్ లైన్ 1098 అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్ సతీష్ మాట్లాడుతూ... పిల్లలు చైల్డ్ హెల్ప్ లైన్ 1098 సేవలను వినియోగించుకోవాలని వారి హక్కులకు ఎటువంటి భంగం కలిగిన ఈ 1098 నెంబర్ కి కాల్ చేయాలని, ఫోన్ చేసిన వారి నెంబరు చాలా గోప్యంగా ఉంచబడుతుందని తెలిపారు. పిల్లలందరూ చదువుపై శ్రద్ధ ఉంచి మిగతా విషయాలన్నిటిని పక్కనపెట్టి సమాజంలో ఉన్నత స్థానాన్ని చేరుకోవాలని కోరారు.అదే విధంగా ప్రధానమంత్రి ఇచ్చిన పిలుపుమేరకు భారతదేశాన్ని బాల్య వివాహ ముక్తభారత్ గా మార్చాలని కోరారు. చిన్నపిల్లల పెళ్లిళ్ల వల్ల జరిగే అనర్థాల గురించి , పిల్లలలో పోషకాహార లోపం వలన తలెత్తే సమస్యల గురించి వివరించారు. వేసవి సెలవులలో విద్యార్థులు జాగ్రత్తగా ఉండాలని టీవి మొబైల్ ఫోన్ లకు దూరంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు శశిధర్, ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్స్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మీ షాది ముబారక్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే అనిల్ జాధవ్



**చట్టం, బోథ్:** బోథ్ మండల కేంద్రంలో గల తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా సోనాల, బోథ్ మండలాలకు చెందిన 20 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మీ షాది ముబారక్ చెక్కులను అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే అనిల్ జాధవ్ మాట్లాడుతూ కేసీఆర్ ప్రారంభించిన లక్ష రూపాయలే ఇస్తున్నారని కాంగ్రెస్ ఇచ్చిన హామీ లక్ష రూపాయలతో పాటు తులం బంగారం దాని జాడలేదని అన్నారు. పేదింటి ఆడ బిడ్డ పెళ్లికి హామీ ఇచ్చిన తులం బంగారం త్వరగా అందజేయాలని అన్నారు. కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఐకేపి ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం



**చట్టం, నిజాంసాగర్ :** నిజాంసాగర్ మండల కేంద్రంలో మంగళవారం ఐకేపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రంను పిట్లం మార్కెట్ కమిటీ చైర్మన్ చికోటి మనోజ్ కుమార్ మండల అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రంలో రైతులు ధాన్యాని విక్రయించాలని కోరారు. దళారులను నమ్మి మోసపోవద్దని సూచించారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ బిక్షపతి, ఎ పి ఓ రాం నారాయణ,ఐకేపి మహిళా సంఘాల సిబ్బంది,నాయకులు అనీస్ పటేల్,ప్రవీణ్,రాము, రాజు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ గ్రామాన రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర




**చట్టం నిజాంసాగర్ :** నిజాంసాగర్ మండల కేంద్రంలోని వడ్డేపల్లి, మల్లూరు,మంగ్లూర్,నర్సింగ్ రావు పల్లి,వెల్గనూర్,జక్కపూర్ గ్రామాలలో పిట్లం మార్కెట్ కమిటీ చైర్మన్ చీకోటి మనోజ్ కుమార్, నిజాంసాగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ ఆధ్వర్యంలో రాజ్యాంగ పరిరక్షణ పాద యాత్రను చేపట్టారు. జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంతరావు ఆదేశాల మేరకు నిజాంసాగర్ మండలంలో జై బాపు, జై భీమ్, జై సంవిధన్, అభియన్ రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత, కలసికట్టుగా పోరాడుదాం.. రాజ్యాంగాన్ని కాపాడుకుందాం అనే నినాదంతో ముందుకు వెళ్లారు. అనంతరం మల్లూరు గ్రామంలో సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువనాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారుల ప్రాణాలను కాపాడడానికి ఉపాధ్యాయులు ముందుకు రావాలి...



**చట్టం కామారెడ్డి ప్రతినిధి :** తాడ్వాయి మండల కేంద్రంలో ఈ నెల 14వ తేదీ సోమవారం అంబేద్కర్ జయంతి సందర్భంగా తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించనున్న మెగా రక్తదాన శిబిరానికి సంబంధించిన కరపత్రాలను మండల ఎంఈఓ రామస్వామి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ రామస్వామి మాట్లాడుతూ కామారెడ్డి రక్తదాతల సమూహం,అంబేద్కర్ యువజనసంఘాలు,ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ల ఆధ్వర్యంలో చిన్నారుల ప్రాణాలను కాపాడడం కోసం మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించడంఅభినందనీయమని మండలంలోని ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో ముందుకు వచ్చి రక్తదానం చేసి చిన్నారుల ప్రాణాలను కాపాడాలని విజ్ఞప్తి చేశారు. వేసవి కాలం కావడం వలన తలసేమియా చిన్నారులకు కావలసిన రక్తం దొరకకపోవడంతో చిన్నారులు ఎవరు ఇబ్బందులకు గురవుతున్నారని అంబేద్కర్ జయంతి రోజున ఇలాంటి సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,కామారెడ్డి రక్తదాతల సమూహ ఫౌండర్ డాక్టర్ బాలు,కామారెడ్డి రక్తదాతల సమూహ అధ్యక్షులు జమీల్ హైమద్, ఉపాధ్యక్షులు వెంకటరమణ లు పాల్గొన్నారు.

## ఈవీఎం గోడౌన్ ను సందర్శించిన కలెక్టర్



**చట్టం కామారెడ్డి ప్రతినిధి :** జిల్లా కేంద్రంలో గల ఈవీఎం గోడౌన్ ను జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మంగళవారం సందర్శించారు. సాధారణ పరిశీలన ప్రక్రియలో భాగంగా క్షేత్రస్థాయి సందర్శన జరిపారు. ఈవీఎం గోడౌన్ కు వేసిన సీళ్లను పరిశీలించారు. ఈవీఎం గోడౌన్ వద్ద పోలీసు బందోబస్తు తీరును కలెక్టర్ పరిశీలించారు. ఈ పరిశీలనలో అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వి.విక్టర్, ఆర్డీఓ వీణ, తహసీల్దార్ జనార్ధన్, ఎన్నికల విభాగం పర్యవేక్షకురాలు సరళ, నాయబ్ తహసీల్దార్ అనీల్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

చట్టం
సంపూర్ణ స్వతంత్ర దినపత్రిక
CHATTAM NEWS
@ChattamTV
బుధవారం
09.04.2025


# రాజ్యాంగ పరిరక్షణయే కాంగ్రెస్ లక్ష్యం

- మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మోబిన్ ఖాన్

**చట్టం రెంజల్ :** ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే, రాహుల్ గాంధీ పిలుపుమేరకు. మాజీమంత్రి బోధన్ ఎమ్మెల్యే పొద్దుటూరి సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు. రెంజల్ మండలం కేంద్రంలో మంగళవారం మాజీ ఎంపీపీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మోబిన్ ఖాన్ ఆధ్వర్యంలో జై భీమ్, జై బాపు, జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ జెడ్పిటిసి ఎం. నాగభూషణం రెడ్డి, డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ మరియు మహాత్మా గాంధీ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మోబిన్ ఖాన్ మాట్లాడుతూ. రాజ్యాంగ పరిరక్షణయే కాంగ్రెస్ లక్ష్యమని తెలిపారు. రెంజల్, సాటాపూర్, బోర్గం, తాడ్ బిలోలి గ్రామాలలో ప్రతిజ్ఞ చేసి జై భీమ్, జై బాపు, జై సంవిధాన్ అనే నినాదంతో ముందడుగు వేస్తూ పాద యాత్రలో భాగంగా వాడ వాడలకు, గడప గడపకు



కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనుల గురించి ప్రజలకు వివరించారు. రాజ్యాంగాన్ని రచించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను పార్లమెంటు ఉభయసభలో కేంద్రమంత్రి అమిత్ షా చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ కాంగ్రెస్ నాయకులు నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బీన్ హందాన్, జై భీమ్, జై బాపు, జై సంవిధాన్, కోఆర్డినేటర్ సుమన్, సి డి సి మాజీ డైరెక్టర్ సాయిబాబా గౌడ్, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మాజీ అధ్యక్షులు గుజ్జుల సాయ రెడ్డి, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ ధనుంజయ్, ఏఎంసి డైరెక్టర్ కురుమే శ్రీను, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కార్తీక్ యాదవ్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గైని కిరణ్, ఓబీసీ అధ్యక్షులు నితిన్, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు ఎస్. కె మొయినొద్దీన్, మండల మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఇందిరా రెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి రాములు, కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు ఎంఎల్ రాజు, మాజీ సర్పంచ్ జావిద్, వీరన్న గుట్ట తాజా మాజి సర్పంచ్ గణేష్, మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు గంగా కృష్ణ, తాడ్ బిలోలి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యోగేష్ పటేల్, రెంజల్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సగ్గు వెంకటి, రెంజల్ గ్రామ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు గైని సాయిలు, సాయ గౌడ్, ఆసాని అనిల్, అజాం ఖాన్, జిల్లా మాజీ సోషల్ మీడియా కన్వీనర్ అబ్బోల శ్రీకాంత్. తదితరులు పాల్గొన్నారు.

## నడుచుకుంటూ వెళుతున్న వ్యక్తి ఢీకొట్టిన వాహనం



**చట్టం, నవీపేట్:** నడుచుకుంటూ వెళుతున్న వ్యక్తిని వెనుక నుండి అతివేగంగా వచ్చిన వాహనం డీకొట్టడంతో ఒకరికి గాయాలైనట్లు నవీపేట ఎస్సై వినయ్ మంగళవారం తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కర్నూలు జిల్లాకు చెందిన భాష గత తొమ్మిది సంవత్సరాలుగా బీనోల క్రేషర్ లో బ్లాస్టింగ్ వర్క్ చేస్తున్నాడు. మంగళవారం ఉదయం 6:30ని:లకు వాకింగ్కు వెళ్లి తిరిగి నవీపేట్ వస్తున్న క్రమంలో నందిపేట్ నుండి అతివేగంగా వచ్చిన అశోక్ లేలాండ్ మినీ ట్రక్కు TS07U6605 నెంబర్ గల వాహనం వెనుక నుండి ఢీకొట్టడంతో షేక్ ఇక్బాల్ హుస్సేన్ భాషకు తీవ్ర గాయాలు కాగా గమనించిన స్థానికుడు షేక్ హుస్సేన్ 108 వాహనంలో నిజామాబాద్ లోని జిల్లా జనరల్ ఆస్పత్రికి తరలించారని బాధితుడు భార్య ఇచ్చిన ఫిర్యాదులు పేర్కొన్నట్లు పోలీసులు తెలిపారు. బాధితుడి భార్య షేక్ షాహిన్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు పేర్కొన్నారు.

## ప్రభుత్వ పథకాలపై ప్రత్యేక అధికారి సమీక్ష



**చట్టం, బాసర :** నిర్మల్ జిల్లా బాసర మండల కేంద్రంలోని స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సన్న బియ్యం, రాజీవ్ యువ వికాస్ యోజన పథకం తోపాటు ఇండ్ల నిర్మాణ పనులు ఎలా జరుగుతున్నాయి అని వాటిపై అడిగి తెలుసుకున్నారు. అన్ని పథకాలపై క్షుణ్ణంగా గ్రామ గ్రామాన తిరుగుతూ ప్రజలను అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీడీవో అశోక్ కుమార్, తాసిల్దార్ పవన్ చంద్ర జాకాటి ఎంపీఓ గంగా సింగ్ వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు కార్యదర్శులు సిబ్బంది క్షేత్రస్థాయికులు తదితరులు పాల్గొన్నారు.

## వంట గ్యాస్ సిలిండర్ ధర పెంచడం ప్రజలపై భారం మోపడమే



**చట్టం భూపాలపల్లి ప్రతినిధి :** కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం గృహావసరాలకు వినియోగించే గ్యాస్ సిలిండర్ ధరను 50 రూపాయలకు పెంచడాన్ని భారతీయ ఖేత్ మజ్దూర్ యూనియన్ జాతీయ కార్యవర్గ సభ్యుడు తాటిపాముల వెంకట్రాములు తీవ్రంగా ఖండించారు. మోడీ ప్రభుత్వం గత పదేళ్లుగా పెట్రోలియం ఉత్పత్తుల ధరలను అంతులేకుండ పెంచి పేద సామాన్య మధ్యతరగతి ప్రజలపై లక్షలాది కోట్ల రూపాయల భారాన్ని మోపి ప్రజల జీవితాలను దుర్భరంగా మార్చిందన్నారు. ఇటీవల కేంద్ర బడ్జెట్ సందర్భంగా ప్రజలపై ఇకముందు భారాలు మోపమని, ధరలు పెంచమనిహామీ ఇచ్చిన ప్రభుత్వం సోమవారం రోజున గ్యాస్ సిలిండర్ పై 50 రూపాయలు పెంచి మంగళవారం నుండే అమలు జరిపి ప్రజలపై కోట్లాది రూపాయలు భారాన్ని మోపడం దుర్మార్గమన్నారు. కార్పొరేట్ శక్తులకు లక్షలాది కోట్ల రూపాయల రుణాలను మాఫీ చేస్తున్న కేంద్ర ప్రభుత్వం సామాన్య ప్రజలు వాడుకునే గ్యాస్ సిలిండర్ ధర పెంచడం న్యాయమా అని ఆయన ప్రశ్నించారు. పాలకుల కార్పొరేట్ శక్తుల అనుకూల విధానాలతో నిత్యవసర వస్తువుల ధరలు సామాన్యులకు అందుబాటులో లేకుండా పోయిన ఈ తరుణంలో వంట గ్యాస్ ధర పెంపు మూలిగే నక్కపై తాటిపండు పడ్డ చందంగా తయారైందన్నారు. కార్మిక కర్షక కష్ట జీవుల ఆదాయాలలో ఏమాత్రం పెరుగుదల లేదని కానీ నిత్యావసరాల వస్తువుల ధరలు మాత్రం హనుమంతుని తోక లాగా పెరుగుతూనే ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే 900 రూపాయల వరకు ఉన్న సిలిండర్ 950 వరకు చేరినందున సామాన్య ప్రజల ఇబ్బందులు మరింత పెరుగుతాయన్నారు. ప్రజలపై భారం మోపే విధానాలను విడనాడి, వెంటనే పెంచిన గ్యాస్ సిలిండర్ ధరతగ్గించాలని వెంకట్రాములు డిమాండ్ చేశారు. లేనిచో తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు.

## బీటీ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేసిన ఎమ్మెల్యే అనిల్ జాధవ్



**చట్టం నెరడిగొండ :** మండలంలోని కుమారి గ్రామం నుంచి గాజిలి వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి గత బీఆర్ఎస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసీఆర్ గారు మంజూరు చేసిన రూ. 2 కోట్ల 19 లక్షలతో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ మంగళవారం భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇరు గ్రామస్తులు ఎమ్మెల్యే కి ఘనంగా సన్మానించి తమ చిరకాల వాంఛ అయిన రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే అనిల్ జాధవ్ మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వంలోనే రోడ్ల అభివృద్ధి జరిగిందని కేసీఆర్ హాయంలోనే గిరిజన గ్రామాల అభివృద్ధి సాధ్యమైందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన కలెక్టర్ సందీప్ కుమార్

**చట్టం ముస్తాబాద్ :** వానాకాలం పంట కొనుగోలులో భాగంగా మహిళా సంఘాల ద్వారా 191 కొనుగోలు కేంద్రాల ఏర్పాటు చేస్తున్నామని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ ముస్తాబాద్ మండలంలోని గూడెం, నామాపూర్, పోత్గల్ గ్రామాల్లో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ ఎన్. ఖీమ్యా నాయక్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు వానాకాలం కొనుగోలు కేంద్రాల్లో అధికంగా మహిళా సంఘాలకు భాగస్వామ్యం కల్పించడం జరిగిందని అన్నారు. వానాకాలం సీజన్ లో సిరిసిల్ల జిల్లా పరిధిలో మూడు లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యానికి గాను మహిళా సంఘాల ద్వారా 191 కొనుగోలు కేంద్రాలకు చర్యలు తీసుకుంటున్నామని, వ్యవసాయ ప్రాథమిక సహకార సంఘాల ద్వారా 42, మెప్మా ద్వారా 6, డిసిఎంఎస్ ద్వారా 1 మొత్తం 240 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని నిర్వాహకులను ఆదేశించినట్లు కలెక్టర్ తెలిపారు.



వేసవి కాలం నేపథ్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతులకు మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించారు. చల్లని త్రాగు నీరు, ఓఆర్ఎస్ ప్యాకేట్లు, నీడ ఉండేలా చూసుకోవాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన గన్ని బ్యాగులు, టార్పాలిన్ సంచులు, ప్యాడీ క్లీనర్, తేమ యంత్రాలు, వెయింగ్ యంత్రాలు అందుబాటులో పెట్టుకోవాలని అన్నారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ తలారి రాణి, డీఆర్డీఓ శేషాద్రి, పౌర సరఫరాల అధికారి వసంత లక్ష్మి, పౌర సరఫరాల మేనేజర్ రజిత, తహశీల్దార్ సురేష్, ఎంపీడీఓ బీరయ్య, స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## వెలిజర్ల గ్రామంలో ఘనంగా శ్రీ సీతారామచంద్ర స్వామి రథోత్సవం



**చట్టం, షాద్ నగర్ ప్రతినిధి:** శ్రీరామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకొని ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని వెలిజర్ల గ్రామంలో శ్రీ సీతారామచంద్ర స్వామి రథోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. గ్రామంలోని ముఖ్య రహదారులపై భక్తిశ్రద్ధలతో సాగిన రథయాత్రను పెద్ద సంఖ్యలో భక్తులు తిలకించారు. ఈ సందర్భంగా పలువురు ప్రసంగిస్తూ...శ్రీరాముని ఆదర్శ జీవితం మనకు నైతిక విలువలు, ధైర్యం, ధర్మబద్ధత మరియు క్రమశిక్షణ అనే గొప్ప మార్గాలను చూపిస్తుంది. శ్రీరాముని ఆశీస్సులతో మన కుటుంబాల్లో సుఖశాంతులు నెలకొనాలని, సమాజంలో సమానత్వం, నియోజకవర్గంలో అభివృద్ధి జరగాలని కోరుకుంటున్నాం'' అని తెలిపారు. రథోత్సవం సందర్భంగా భక్తులు భక్తిగీతాలు ఆలపిస్తూ, మహిళలు బతుకమ్మలు ఆడి భక్తి ఉల్లాసంతో పాల్గొన్నారు. పుష్పాలతో అలంకరించిన రథం, విద్యుద్దీపాలతో ముస్తాబు చేసిన వీధులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్‌లు వాద్యాల సుధాకర్ రెడ్డి, కరణం రాములు, మాజీ ఉప సర్పంచ్‌లు వెంకటయ్య, ఈరమోని రాజు, కావాలి జగన్, కావాలి చిన్న నర్సింహులు పాల్గొన్నారు. గ్రామ నాయకులు కావాలి నర్సింహులు, అనిమి గణేష్ గౌడ్, ఆర్. బాబు నాయక్, జాంగారి రవి, దొడ్డి శ్రీనివాస్, కటికెల తిరుపతి యాదవ్, జాంగారి జంగయ్య, అనిమి శివరాజు గౌడ్, దొడ్డి రవీందర్, మధుసూధన్ రెడ్డి, మేక నరేందర్ రెడ్డి, అనిమి బాలరాజు గౌడ్, దొడల వెంకటేష్ యాదవ్, పోలేపల్లి విష్ణు గౌడ్, నవీన్ బాబు తదితరులు పాల్గొన్నారు. అలాగే, అనిమి ముకుంద గౌడ్, మట్ట వెంకటేష్ గౌడ్, కావాలి యాదయ్య, కందురి ముకుంద గౌడ్, తూప్పరి కుమార్, కావాలి జంగయ్య, మేక ప్రశాంత్ రెడ్డి, దొడాల శివ కుమార్, మంగలి నరేష్, దోడాల విష్ణు యాదవ్, తుప్పారి నరేష్, అనిమి అఖిల్ గౌడ్, సంగెం నర్సింహులు గౌడ్, జనుముల యధయ్య, కావాలి లక్ష్మయ్య, దాస్య నాయక్, శ్రీను నాయక్, తుప్పరి వెంకటయ్య, ఏర్ర పెంటయ్య, వట్టెల మహేష్ యాదవ్, కావాలి రాధాకృష్ణ, దోడాల రఘుపతి, దామర్లపల్లి యదయ్య, రవి యాదవ్, అనిమి మహేష్ గౌడ్, కటికేల నవీన్, కావాలి యుగంధర్, పల్లటి ప్రవీణ్, మట్ట జంగయ్య, సాయి, నవీన్, తమ్మలి శివ, తుప్పరీ రమేష్, వడ్ల శ్రీనివాస్, వడ్ల భాస్కర్, కమ్మరి యాదగిరి, లింగా చారి తదితరులు పాల్గొన్నారు. వెలిజర్ల గ్రామానికి చెందిన వివిధ రాజకీయ పార్టీల నాయకులు, యువకులు, యువజన సంఘాల ప్రతినిధులు, పెద్ద సంఖ్యలో గ్రామస్థులు ఉత్సాహంగా పాల్గొని ఈ రథోత్సవాన్ని విజృంభణతో నిర్వహించారు.

## జీవో 21ను రద్దు చేయాలి

- కాంట్రాక్ట్ లెక్చరర్లను రెగ్యులరేజ్ చేయాలి
- కోఠిలోని మహిళా వర్సిటీలో కాంట్రాక్ట్ అధ్యాపకుల ఆందోళన

**హైదరాబాద్:** కోఠిలోని వీరనారి చాకలి ఐలమ్మ మహిళా యూనివర్సిటీలో కాంట్రాక్ట్ అధ్యాపకులు మంగళవారం తరగతులు బహిష్కరించి క్యాంపస్‌లోని బ్రిటిష్ రెసిడెన్సీ వద్ద ఆందోళనకు దిగారు. కొత్తగా అధ్యాపకుల నియామకాల కోసం ఇచ్చిన జీవో 21ను రద్దు చేసి.. రాష్ట్ర వ్యాప్తంగా 12 వర్సిటీల్లో పని చేస్తున్న 1270 మంది కాంట్రాక్ట్ అధ్యాపకులను రెగ్యులరైజ్ చేయాలని కాంట్రాక్ట్ లెక్చరర్ల జేఏసీ కన్వీనర్ ఉపేందర్ రావు డిమాండ్ చేశారు. ఇటీవల ప్రభుత్వం జారీ చేసిన జీవో 21ని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం ఉపేందర్ రావు మాట్లాడుతూ.. నోటిఫికేషన్ ద్వారా అసిస్టెంట్ ప్రొఫెసర్లను భర్తీ చేస్తామన్న రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తున్నామన్నారు. కాంట్రాక్టు లెక్చరర్ల సేవలను పూర్తి స్థాయిలో పర్యవేక్షించిన తర్వాతే కొత్త నియామకాలకు నోటిఫికేషన్ ఇవ్వాలని కోరారు. రాష్ట్రంలోని వివిధ వర్సిటీల్లో గత 25 నుంచి 30 ఏళ్లుగా కాంట్రాక్టు పద్ధతిలో సేవలందిస్తున్న అధ్యాపకులు చాలీచాలని జీతాలతో పని చేస్తున్నట్లు వెల్లడించారు. ప్రస్తుతం రెగ్యులర్ అధ్యాపకుల సంఖ్య సుమారు 700 ఉంటే కాంట్రాక్టు అధ్యాపకుల సంఖ్య 1270గా ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 12 ఏళ్లు కావొస్తున్నా ఇంకా ఆంధ్రప్రదేశ్ యూనివర్సిటీ చట్టం 1994 అనుసరించడం జరుగుతోందని, రాష్ట్రానికి ప్రత్యేకంగా తెలంగాణ యూనివర్సిటీల చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం నుంచి సానుకూల స్పందన వచ్చేంత వరకు తమ ఆందోళన కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

## రోడ్డుపై బైఠాయించి నిరసన...

- బి ఆర్ఎస్ నేతపై ఫిర్యాదు...



**చట్టం కామారెడ్డి ప్రతినిధి :** నాతో కలిసి సహ జీవనం చేశాడు. ఫలితంగా కొడుకు పుట్టాడు. ఇప్పటిదాకా రేషన్ కార్డు, ఆధార్ కార్డు, పాఠశాలలో తండ్రి పేరు ఆయనదే ఉంది. ఇప్పుడు ఇతరుల పేరు మార్చాడు. పేరు ఎలా మారుస్తావ్' అంటూ కామారెడ్డి జిల్లా రాజంపేటకు చెందిన అంజమ్మ అనే మహిళ బీఆర్ఎస్ నాయకుడు జూకంటి మోహన్ రెడ్డి తీరుపై నడిరోడ్డుపై ధర్నా చేపట్టింది. బాధిత మహిళ మాట్లాడుతూ.. తనతో మోహన్ రెడ్డి సహజీవనం చేస్తే కొడుకు పుట్టాడని తెలిపింది. గతంలో ఆధార్ కార్డు, రేషన్ కార్డులో భర్త పేరుగా జూకంటి మోహన్ రెడ్డి పేరు ఉందని, గత నెల రోజుల క్రితం రేషన్ కార్డు, ఆధార్ కార్డుల నుంచి మోహన్ రెడ్డి పేరు తొలగించి శివరాములు అనే వ్యక్తి పేరును మోహన్ రెడ్డి మార్పించారని ఆరోపించింది. తన కుమారుడికి మోహన్ రెడ్డే తండ్రి అని ఆందోళనకు దిగింది. తనకు న్యాయం చేసే వరకు ఆందోళన విరమించేది లేదని భీష్మంచుకుని రోడ్డుపై కూర్చుంది. పోలీసులు నచ్చజెప్పే ప్రయత్నం చేసినా పట్టు వీడటం లేదు. తనకు న్యాయం చేయాలని పోలీసుల కాళ్ళు మొక్కి వేడుకుంది. ఉదయం 7 గంటల నుంచి పది గంటల 30 నిమిషాల వరకు అంజమ్మ రోడ్డుపై కూర్చొని నిరసన వ్యక్తం చేసింది. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని బలవంతంగా అంజమ్మను పోలీస్ వాహనంలో ఎక్కించే ప్రయత్నం చేశారు. అయినప్పటికీ అంజమ్మ రోడ్డు పైనే భీష్మించుకొని కూర్చుంది. తనకు న్యాయం చేసే వరకు ఆందోళన విరమించేది లేదని తేల్చి చెప్పింది.

## దిల్ సుఖ్ నగర్ బాంబు బ్లాస్ట్ కేసులో హైకోర్టు కీలక తీర్పు




**చట్టం కామారెడ్డి ప్రతినిధి :** దిల్ సుఖ్ నగర్ బాంబు బ్లాస్ట్ కేసులో మంగళవారం హైకోర్టు కీలక తీర్పు వెలువరించింది. ఐదుగురు దోషులు కింది కోర్టు తీర్పును రద్దు చేయాలని అప్పీల్ దాఖలు చేయగా.. కోర్టు డిస్మిస్ చేసింది. ఎన్ఐఏ స్పెషల్ కోర్టు ఇచ్చిన తీర్పును సమర్థించింది. 2013 ఫిబ్రవరి 21న దిల్ సుఖ్ నగర్ లో బాంబు పేలుళ్లు జరిగాయి. ఈపేలుళ్లకు పాల్పడింది ఇండియన్ ముజాహిద్దీన్ సంస్థగా ఎన్ఐఏ గుర్తించింది. ఈ బ్లాస్ట్ లో 18 మంది మృతి చెందగా, 150 మంది తీవ్రంగా గాయపడ్డారు. బ్లాస్ట్ కేసును ఎన్ఐఏ దర్యాప్తు చేసింది. ఈ కేసులో యాసిన్ బత్కల్ ను కీలక సూత్రధారిగా గుర్తించింది. ఇప్పటికే ఐదుగురు నిందితులకు ఎన్ఐఏ స్పెషల్ కోర్టు ఉరిశిక్ష ఖరారు చేసింది. నిందితుల్లో అసదుల్లాహ అక్తర్, యాసిన్ భక్తల్, తహసిన్ అక్తర్, జియావుర్ రెహ్మాన్, ఎజాక్ షాయిక్ ఉన్నారు. ఎన్ఐఏ స్పెషల్ కోర్టు తీర్పును సవాల్ చేస్తూ నిందితులు హైకోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే.

## అర్హులైన వారికి డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను అందజేస్తాం... తాసిల్దార్.



**చట్టం ధర్పల్లి:** ధర్పల్లి మండల కేంద్రంలో ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను అర్హులైన నిరుపేదలకి అందజేస్తామని తాసిల్దార్ మాలతి సూచించారు. మంగళవారం డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలో కొంతమంది ఇల్లు లేని నిరుపేదలు తాళాలు పగలగొట్టి ఇళ్లలోకి ప్రవేశించిన నేపథ్యంలో, తాసిల్దార్ పై విధంగా స్పందించారు. ప్రస్తుతం డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలో విద్యుత్తు, నీటి సదుపాయం తలుపులు తదితర వాటివి లేవని, వాటికి ఇంకా మరమ్మత్తులు చేపట్టాల్సి ఉందని సూచించారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కోసం పేదలు దరఖాస్తు చేసుకోవాలని వారిలో అతి నిరుపేదలైన ఇల్లు లేని , భూమి లేని వారిని గుర్తించి లాటరీ పద్ధతి ద్వారా అందజేస్తామన్నారు . మంగళవారం డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద జరిగిన ఘర్షణలో తాసిల్దార్ మాలతి, ఉప తాసిల్దార్ ప్రవీణ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిన్న బాలరాజ్, ఎస్సై రామకృష్ణ తదితరులు ఇళ్ల వద్దకు వచ్చి ఆశావహులను నచ్చజెప్పి పంపించారు. దరఖాస్తు చేసుకున్న వారందరి జాబితాను ఎమ్మెల్యే భూపతి రెడ్డికి, జిల్లా కలెక్టర్కు అందజేసి వారిలో అర్హులైన వారిని గుర్తించి డ్రాపద్ధతి ద్వారా డబుల్ బెడ్ రూమ్ లను అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాల వద్ద రైతులను ఇబ్బందులకు గురి చేయవద్దు.... జిల్లా కలెక్టర్



**చట్టం ధర్పల్లి:** కొనుగోలు కేంద్రాల వద్ద నిర్వాహకులు రైతులను నిర్లక్ష్యం చేసి ఇబ్బందులకు గురి చేయవద్దని జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సూచించారు. మంగళవారం మండల కేంద్రంతో పాటు ఓన్నజీపేట గ్రామాల్లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేశారు. రైతులు కొనుగోలు కేంద్రాలకు తరలించిన ధాన్యాన్ని వెంట తూకం వేసి వారికి రిసిప్టను అందజేయాలన్నారు. గన్ని బ్యాగులు లేవని వారిని ఇబ్బంది పెట్టొద్దు అన్నారు. తూకం వేసిన ధాన్యాన్ని రైస్ మిల్లు లకు తరలించాలన్నారు. రికార్డులను ఎప్పటికప్పుడు సరిచూసి భద్రపరచాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, తాసిల్దార్ మాలతి, ఏపీఎం సునీత రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## జేఎల్ఎం షాపింగ్ మాల్ కు అధికారుల అండదండలు




**చట్టం వికారాబాద్ ప్రతినిధి :** వికారాబాద్ పట్టణంలో రామయ్య గూడా రోడ్ లో జేఎల్ఎం షాపింగ్ మాల్ ముందు పార్కింగ్ సమస్యతో ప్రజలకు రాకపోకల సౌకర్యానికి అంతరాయం ఏర్పడుతుందని బాటసారులు వాపోతున్నారు. రాజకీయ అహంకారంతో మమ్ములను ఎవరో అడిగేవారు లేరని ఇష్టారాజ్యంగా యాజమాన్యం ప్రవర్తిస్తుందని ప్రజలు వాపోతున్నారు జేఎంఎల్ షాప్ ముందు పార్కింగ్ లేకపోవడంతో రోడ్డు ముందు పార్క్ చేయడం ఇబ్బంది జరుగుతుందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పేదవారి షాపు ముందు ట్రాఫిక్ ఉంటే పోలీసులు వచ్చి హంగమ చేస్తారు. అదే పెద్ద షాపింగ్ మాల్ ముందు చేస్తే పోలీసులు ఎక్కడున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు అధికారులు, స్పందించి ట్రాఫిక్ అంతరాయం లేకుండా చూడాలని ప్రజలు గుసగుస మున్సిపల్ కమిషనర్ కు కంప్లీట్ చేయగా ఇప్పటివరకు ఏ చర్య తీసుకోకపోవడం మున్సిపల్ అధికారులకు ఎందుకు ఇంత నిర్లక్ష్యం అధికారులకే తెలియాలి.

## నారాయణ్ రావు పటేల్ శాలువాతో సత్కరించిన రమేష్ వార్మ



**చట్రం, భైంసా :** నిర్మల్ జిల్లా భైంసా పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం రమేష్ వర్మ ఆర్టిసి కాంట్రాక్టర్ లు ముధోల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మాజీ శాసనసభ్యులు భోస్లే నారాయణ్ రావు పటేల్ కు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించిన రమేష్ వార్మా, వారితో పాటు బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శంకర్ చెంద్రే, గంగాధర్, ఓం ప్రకాష్ శరత్ తదితరు పాల్గొన్నారు

# పెంచిన గ్యాస్ ధరను తగ్గించాలి..



**చట్టం సిద్దిపేట ప్రతినిధి :** కేంద్ర ప్రభుత్వం పెంచిన వంట గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని పేదల మీద భారం మోపే పద్ధతిని మానుకోవాలని. ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాల వల్ల ప్రజలు అనేక ఇబ్బందులతో కుటుంబాలు పోషించుకోలేక ఇబ్బంది పడుతున్న తరుణంలో కేంద్ర ప్రభుత్వం వంట గ్యాస్ పైన 50 రూపాయలు పెంచడం దుర్మార్గమైన చర్య అని పెంచిన ధరలను వెంటనే ఉపసంహరించుకొని పేదలపై భారాలను తగ్గించాలని డిమాండ్ చేశారు. మరో ప్రక్క రాష్ట్ర ప్రభుత్వం తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి వంట గ్యాస్ పై సబ్సిడీ నీ అన్ని కుటుంబాలకు వర్తింపచేయడం లేదని సబ్సిడీని పేదలందరికీ వర్తించే విధంగా చర్యలు తీసుకొని కేంద్ర ప్రభుత్వం పెంచిన ధరలను తగ్గించే విధంగా కేంద్ర ప్రభుత్వంపై రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి తీసుకురావాలని రాబోయే రోజుల్లో కేంద్ర ప్రభుత్వం పేదలపై భారాలు మోపే ప్రజా వ్యతిరేక విధానాల పై సిపిఎం పార్టీ నిర్వహించే పోరాటాల్లో ప్రజలంతా కలిసి రావాలని సంఘటితమై పోరాడాలని డిమాండ్ చేశారు.

# ముధోల్లో ముమ్మరంగా పారిశుధ్య పనులు



**చట్టం, ముధోల్ :** నిర్మల్ జిల్లా ముధోల్ మండల కేంద్రమైన ముధోల్లోని వివిధ వార్డుల్లో పారిశుధ్య పనులను ముమ్మరంగా చేపట్టారు. మురికి కాలువలను శుభ్రం చేసి ఎప్పటికప్పుడు తీసిన మట్టిని తొలగించే పనులు చేపడుతున్నారు. అదేవిధంగా చెత్తాచెదారాన్ని ఇంటింటా తిరుగుతూ సేకరించి వాహనంలో తరలిస్తున్నారు. ఈ సందర్భంగా ఈవోఅన్వర్ అలీ మాట్లాడుతూ ప్రజలు తమ వంతు బాధ్యతగా గ్రామపంచాయతీ సిబ్బందికి సహకరించాలని కోరారు. చెత్తను మురుగు కాలువల్లో వేయకుండా చెత్త బండిలోనే వేయాలన్నారు. ప్రజల సహకారంతో పారిశుధ్య పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయడానికి తమ వంతుగా కృషి చేస్తామన్నారు. ఇప్పటికే వార్డుల వారీగా మురుగు కాలువలను శుభ్రం చేసే పనులు చేపట్టడం జరిగిందని వెల్లడించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో పారిశుధ్య పనులు చేపట్టడం జరుగుతుందన్నారు.

# దళిత మహిళను కులం పేరుతో దూషించడంపై శిక్ష ఖరారు

**చట్టం రామగుండం కమిషనరేట్:** 2017 సంవత్సరంలో అద్దగుంట పల్లెలో ఒక దళిత మహిళను చెడు ఉద్దేశంతో కులం పేరుతో దూషిస్తూ ఆమెను శారీరకంగా వాడుకోవాలని ఉద్దేశంతోనే ఇబ్బంది పెట్టిన ఆవుల మల్లయ్య రాజీవ్ కాలనీకి చెందిన అతని పై కేసు నమోదు. కరీంనగర్ ఎస్సీ,ఎస్టీ కోర్టులో విచారణ జరిగి (1)సంవత్సరం పాటు జైలు శిక్ష, 3000 రూపాయలు జరిమానా విధించడం జరిగింది . ఇట్టి కేసులో ఎస్సీ,ఎస్టీ కోర్టు జడ్జి నీరజ ఈ శిక్ష విధించడం జరిగింది.ఇట్టి కేసును సాక్షాదారాలతో నిరూపించిన పోలీసు కోర్టు కానిస్టేబుల్ మహేందర్, ఏఎస్ఐ తిరుపతి రావులను సిపి రామగుండం అంబటి కిషోర్ ఝా,డిసిపి పెద్దపల్లి పి కరుణాకర్, ఎసిపి గోదావరిఖని ఎం రమేష్ అభినందించడం జరిగింది.

# గురుకుల పాఠశాలలో సీట్లు సాధించిన ఆణిముత్యాలు



**చట్టం భూపాలపల్లి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలం మొట్లపల్లి ప్రాథమిక పాఠశాల నుంచి పది మంది విద్యార్థులు కె.మౌనిష, జె అద్విత్, ఎం. మనస్వి, పి.నందు, పి. సిరిచందన, పి.సాత్విక్, డి. అమ్ములు, ఎం. లక్కీ, జె.కీర్తన, కె. జెస్సిన లు తెలంగాణ గురుకుల ప్రవేశ పరీక్ష రాయగా పదికి పదిమంది విద్యార్థులు వివిధ గురుకుల పాఠశాలలో సీట్లు సాధించారు. ఈ విద్యార్థులందరిని అభినందనలు తెలిపారు. పాఠశాల ఉపాధ్యాయ బృందం పుష్పగుచ్ఛాలతో అభినందనలు తెలియజేశారు. ప్రధానోపాధ్యాయులు టి మహేష్ మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులు అన్ని కార్యక్రమాలలో చురుకుగా పాల్గొని ముందుంటారని అలాగే గురుకుల పాఠశాలలో వందశాతం సీట్లు సాధించడం సంతోషకరమైన విషయమని భావిస్తున్నామన్నారు. ఇదే విధంగా భవిష్యత్ లో మీరంతా గొప్ప లక్ష్యాన్ని ఎన్నుకుని ఉన్నత శిఖరాలకు ఎదగాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపధ్యాయునిలు పి. లత, ఆర్.సునితాదేవి ఉపాధ్యాలు డి. నాగేందర్, యు.సురేందర్, పి. శ్రీధర్, ఎం.రమేష్ తదితరులు పాల్కొన్నారు.

# మిస్సింగ్ కేసును 18 గంటల్లో చేదించిన బీర్కూర్ పోలీసులు



**చట్టం కామారెడ్డి ప్రతినిధి:** ఇద్దరు బాలురు కనిపించకుండా పోయిన సంఘటనలో పోలీసులు తన చాకచక్యంగా వ్యవహరించి 18 గంటల్లో బాలులను పట్టుకోవడం జరిగింది. వివరాల్లోకి వెళ్తే కామారెడ్డి జిల్లా బాన్సువాడ నియోజకవర్గంలోని బీర్కూరు మండల లోని మహాత్మాగాంధీ జ్యోతి పూలే గురుకుల పాఠశాల నందు ఎనిమిదో తరగతి చదువుతున్న ఇద్దరు బాలురులు సోమవారం ఉదయం నుండి కనిపించకుండా పోతే సాయంత్రం 6 గంటలకు పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేయగా ఎస్ హెచ్ ఓ కేసు నమోదు చేసి బాలులను వెతకడం ప్రారంభించారు. అయితే బాలు రా ఆచూకీ తెలుసుకున్న కొరకు అన్ని రకాల సమాచారంను సేకరిస్తూ సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి సమన్వయంతో సాగిన నియంత్ర శోధన ప్రయత్నాల్లో మిస్సింగ్ అయిన ఇద్దరు బాలులను 18 గంటల వ్యవధి లో గుర్తించడం జరిగింది. బాలురను సురక్షితంగా గుర్తించి ఆందోళనకు గురి అవుతున్న వారి తల్లిదండ్రులకు అప్పగించడం జరిగిందని ఎస్సై రాజశేఖర్ తెలిపారు. సమనం ఎంత చక్కని వారికి తల్లిదండ్రుల చెంతకు సురక్షితంగా బాలురులను పోలీసులను ఎస్పీ రాజేష్ చంద్ర అభినందించడం జరిగింది.

# రాజ్యాంగ పరిరక్షణ పై అహర్నిశలు కష్టపడదాం



**చట్టం, లోకేశ్వరం :** ముధోల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే భోస్లే నారాయణ్ రావు పటేల్ ఆదేశాల మేరకు సోమవారం లోకేశ్వరం మండలం లోని ధర్మోరా, వాట్టొలి గ్రామాల్లో జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా లోకేశ్వరం మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గడ్డం సుదర్శన్ రెడ్డి ఆధ్వర్యంలో జరపడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ రత్నాకర్ రావు మాట్లాడుతూ దేశానికి బీజేపీ ప్రభుత్వం అప్పుల పలు చేసింది పెద ప్రజలకి తప్పుడు తడకల హామీ ఇస్తూ జంధన్ కథ దన్ దన్ 15 లక్ అని పెద ప్రజలకి మోసం చేసేరు అన్నారు. కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీ లో మేము అమలు చేసినవి మహిళలకు ఫ్రీ బస్ మరియు 200 యూనిట్ వరకు కారెంట్ బిల్లు మఫ్ మరియు 500 రూపాయలకే వంట గ్యాస్ ఇస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండలం మాజీ వైస్ ఎంపీపీ మామిడి నారాయణ రెడ్డి ముధోల్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ షఫీ మండల యూత్ ప్రెసిడెంట్ అర్ష ప్రసాద్ మాజీ సర్పంచ్ నర్సయ్య, ఆంజనేయులు మండల కాంగ్రెస్ నాయకులు గ్రామ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక, రైతాంగ, ప్రజా సమస్యలను మోడీ ప్రభుత్వం పరిష్కరించాలి



**చట్టం, బీబీపేట్ :** మోడీ ప్రభుత్వం, బీజేపీ, ఆర్ఎస్ఎస్ అవలంబిస్తున్న ఫాసిస్టు విధానాలను నిరసిస్తూ సీపీఐ (ఎం.ఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) జాతీయ కమిటీ పిలుపుమేరకు పార్టీ జిల్లా (నిజామాబాద్ ) కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం ధర్నా చౌక్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమానికి సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) నిజామాబాద్ అర్బన్ జిల్లా కార్యదర్శి వనమాల కృష్ణ అధ్యక్షత వహించారు. సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) నిజామాబాద్ రూరల్ కార్యదర్శి వి. ప్రభాకర్ మాట్లాడుతూ మన దేశ కార్మిక వర్గం భద్రతకోసం, మంచి వేతనం కోసం, ట్రేడ్ యూనియన్ హక్కుల కోసం ఉద్యమిస్తుంటే, మరోవైపు రైతులు ఎంఎస్పీ కోసం, గిట్టుబాటు ధరల చట్టపరమైన హామీ, రుణ రద్దు డిమాండ్లతో పోరాడుతున్నారన్నారు. సమగ్ర వ్యవసాయ, కార్మిక చట్టాల కోసం వ్యవసాయ కార్మికులు, భూమి లేని, పేద రైతులు భూమి కోసం, అదివాసీలు, అటవీ హక్కుల చట్టం 2006 అమలు కోసం జల్ జంగల్అమీన్' రక్షణ కోసం పోరాడుతన్నారన్నారు. సామాజిక వివక్షత, అణచివేతకు లోనైన వర్గాలు సమాజంలో సరియైన, గౌరవప్రదమైన స్థానం, విద్య, ఉపాధి, సామాజిక న్యాయం కోసం ఉద్యమిస్తున్నారన్నారు. యువత సురక్షితమైన ఉపాధి కోసం, విద్యార్థులు, సార్వత్రిక, ఉచిత, లౌకిక, శాస్త్రీయ విద్య కోసం మహిళలు, భద్రత, సమానత్వం, సరియైన ప్రతిష్ట కోసం ఆందోళనలు నిర్వహిస్తున్నారన్నారు. మైనారిటీలు ముఖ్యంగా ముస్లింలు జీవన భద్రత, జీవనోపాధి కోసం, రాష్ట్రాలు సమాఖ్యవాదం కోసం, చిన్న, మధ్యతరహా వ్యాపారులు వారి అభివృద్ధి కోసం పోరాడుతున్నారన్నారు. ఈ పరిస్థితులో ఆర్ఎస్ఎస్, బీజేపీ, వీహెచ్పీ, భజరంగ్ దళ్ తదితర ఆర్ఎస్ఎస్ పరివారం 1779లో చనిపోయిన ఔరంగజేబ్ సమాధి గొడవను రేకెత్తించి అమాయక హిందూ ప్రజలను రెచ్చగొట్టి ఆకర్షించడానికి ప్రయత్నిస్తున్నాయన్నారు. మహారాష్ట్ర ప్రజల సమస్యలైన రైతుల ఆత్మహత్యలు, ఆర్థిక ఇబ్బందులు, ద్రవ్యోల్బణం, నిరుద్యోగం, ఆహార పదార్థాల ధరల పెరుగుదల, అనేక ఇతర సమస్యల నుండి దృష్టి మళ్లించడానికి మత విద్వేష మరియు మత విభజన వ్యవహారంను ప్రతి అసెంబ్లీ ఎన్నికల సమయంలో తీవ్రంగా సాగిస్తూ ఆర్ఎస్ఎస్ బీజేపీలు సమాజాన్ని అత్యంత విషపూరితం చేస్తూ ఓట్లు దండుకొని లౌకిక భారత్ ను ధ్వంసం చేస్తున్నాయన్నారు. మోడీ ప్రభుత్వం ప్రజలను మతవిద్వేశాలలో ముంచి అనేక ప్రజా వ్యతిరేక విధానాలను అమలు చేస్తున్నదని ఆరోపించారు. కార్మిక వర్గంపై, రైతాంగంపై మాత్రమే కాకుండా విద్యారంగంపై కూడా మోడీ ప్రభుత్వం దాడి చేస్తున్నదన్నారు. పెట్రోల్, డీజిల్, గ్యాస్, నిత్యావసర వస్తువుల ధరలను విపరీతంగా పెంచుతూ సామాన్యులను నిలువు దోపిడీ చేస్తున్నదన్నారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం, బీజేపీ, ఆర్ఎస్ఎస్ లు సంయుక్తంగా అమలు చేస్తున్న అనేక ప్రజా వ్యతిరేక విధానాలకు, కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లు, కొత్త వ్యవసాయ మార్కెటింగ్ బిల్లు, కొత్త విద్యా విధానాలకు వ్యతిరేకంగా, సమాఖ్యవాదం, లౌకికవాదం ప్రజాస్వామ్య రక్షణకోసం పోరాడదామని సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ ఆల్ ఇండియా కమిటీ పిలుపునిచ్చిందన్నారు. ఈ ధర్నా కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ఎం.నరేందర్, పి. రామకృష్ణ నిజామాబాద్ డివిజన్ కార్యదర్శి ఎం వెంకన్న, ఆర్మూర్ డివిజన్ కార్యదర్శి బి.దేవరాం, జిల్లా నాయకులు ఎం ముత్తెన్న, కమిటీ, బోధన్ డివిజన్ కార్యదర్శి డి.రాజేశ్వర్, నిజామాబాద్ నగర కార్యదర్శి ఎం. సుధాకర్, జిల్లా నాయకులు కే.గంగాధర్, సీహెచ్ సాయన్న, బి.మల్లేష్, సత్తెక్క, డి.కిషన్, బి.మురళి, జీ.కిషన్, ఆర్.రమేష్, వివిధ ప్రజాసంఘాల నాయకులు పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# సన్న బియ్యం పేద ప్రజలకు ఎంతో సహాయం

- **జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**



**చట్టం, నిర్మల్ ప్రతినిధి :** రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేస్తున్న సన్న బియ్యం ద్వారా నిరుపేదలకు ఎంతో లబ్ధి చేకూరుతుందని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. మంగళవారం ఖానాపూర్ మండలం తర్లపాడు గ్రామంలో సన్న బియ్యం లబ్ధిదారులు పల్లెర్ల సుజాత, రాజేశ్వర్ దంపతుల ఇంట్లో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్ తో కలిసి కలెక్టర్ సహపంక్తి భోజనం చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారు కుటుంబ సభ్యులతో కలెక్టర్ ముచటిస్తూ, వృత్తి, వారి పిల్లల చదువుకు సంబంధించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. కష్టపడి చదివి జీవితంలో ఉన్నత స్థానంలో నిలిచి తల్లిదండ్రులకు, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలందరికీ నాణ్యమైన ఆహారాన్ని అందించాలన్న సదుద్దేశంతో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టిందని కలెక్టర్ తెలిపారు. పల్లెర్ల సుజాత, రాజేశ్వర్ ఇంట్లో ప్రభుత్వం పంపిణీ చేసిన సన్న బియ్యంతో తయారు చేసిన ఆహారాన్ని వారి కుటుంబ సభ్యులతో కలిసి తినడం ఆనందాన్ని కలిగించింది అన్నారు. సన్నబియ్యం నాణ్యత, రుచికి సంబంధించిన వివరాలను పలువురు లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. ప్రజలెవరు ప్రభుత్వం పంపిణీ చేసిన నాణ్యమైన బియ్యాన్ని దళారులకు అమ్మవద్దని సూచించారు. రేషన్ బియ్యం తినడం ద్వారా ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయన్నారు. అర్హులైన గ్రామస్తులంతా ప్రభుత్వం అందిస్తున్న పథకాలన్నింటికీ దరఖాస్తులు చేసుకోవాలన్నారు. నిరుద్యోగ యువత రాజీవ్ యువ వికాసం పథకానికి దరఖాస్తు చేసుకోవాలని, సంబంధిత ధ్రువీకరణ పత్రాలతో ఎంపీడీవో కార్యాలయంలో తమ దరఖాస్తులు సమర్పించాలన్నారు. మహిళా సంఘాల సభ్యులు రుణాలు పొంది స్వయం ఉపాధిని పొందాలన్నారు. ఇండ్లు లేని నిరుపేదలు ఇందిరమ్మ ఇండ్లను దశలవారీగా మంజూరు చేస్తామన్నారు. సన్నబియ్యం లబ్ధిదారులు మాట్లాడుతూ, తమ ఇంటికి కలెక్టర్, అధికారులు భోజనానికి రావడం చాలా సంతోషంగా ఉందని, ఈ సందర్భంగా కలెక్టర్ కు, కృతజ్ఞతలు తెలిపారు. అంతకుముందు ఎస్సీ కాలనీలో పర్యటించిన కలెక్టర్ కాలని వాసుల సౌకర్యాలను, వారికి ఉన్న సమస్యల గురించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. పలు సమస్యల వివరాలను కాలనీవాసులు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా వెంటనే పరిష్కరిస్తామని కాలనీ వాసులకు కలెక్టర్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రత్నకళ్యాణి, ఖానాపూర్ తహసిల్దార్ సుజాత, ఎంపీడీవో సునీత, ఎంపీఓ రత్నాకర్, పంచాయతీ కార్యదర్శి రాజ్వనా, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సరస్వతి తనయకు కలగని లక్ష్మి దయ



- **ఇది ఒక చదువుకున్న కుటుంబ మహిళల అరణ్య రోదన**

**చట్టం రామగుండం :** పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం మర్రి పెల్లి గ్రామానికి చెందిన భాగ్యలక్ష్మి అర్చన లు పోస్ట్ గ్రాడ్యుయేషన్ బిఎడ్ లు పూర్తి చేసి ఉద్యోగాలు లేక కుటుంబ పోషణ కోసం అంతర్గాం మండల కేంద్రం నుండి వెళ్లే రోడ్డు పక్కన దోసకాయలు అమ్ముకుంటూ మొక్క కంకులు అమ్ముకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్న తీరు హృదయ విదారకం మంగళవారం చట్టం న్యూస్ అటువైపు వెళుతూ దోసకాయలు తిందామని ఆలోచనతో ఆగి వారిని ప్రశ్నించగా చదువుల తల్లి కటాక్షించింది సార్ కానీ ప్రభుత్వ ఉద్యోగాలు రాక విలువిలలాడుతూ గత్యంతరం లేక కుటుంబాన్ని పోషించుకోవడం కోసం రోడ్డుమీద కూర్చొని ఈ వ్యాపారం చేసుకుంటున్న అంటూ దీనస్థితిలో తెలుపుతున్న తీరు హృదయ విదారకంగా ఉంది. అంతర్గాం మండలం మర్రిపల్లి గ్రామానికి చెందిన దుర్గం భాగ్యలక్ష్మి తన భర్త రామకృష్ణతో కలిసి ఇద్దరి పిల్లలకు జన్మనిచ్చి జీవిస్తున్నారు. భాగ్యలక్ష్మి మొదటినుండి చదువుల తల్లిగా మంచి శ్రద్ధతో చదువుకుంది ప్రభుత్వ పాఠశాలలో ప్రైమరీ ఇంటర్ డిగ్రీ పూర్తి చేసుకున్న తర్వాత బీఈడీ చేయాలనే ఉద్దేశంతో ఆనాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లోని భీమారం బి.ఎడ్ కాలేజీలో బయాలజికల్ సైన్స్ గ్రూపుతో బి.ఎడ్ పూర్తి చేసింది. ఆ తరువాత తిరిగి స్వగ్రామం చేరుకొని ప్రభుత్వ ఉద్యోగాలకై దరఖాస్తులు చేసుకుంది. 2024 లో బి.ఎడ్ తో పాటుగా టెట్ ఎగ్జామ్ కూడా రాసి ఉత్తీర్ణత పొందింది ఇన్ని అర్హతలు ఉన్న భాగ్యలక్ష్మి ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఉపాధ్యాయ ఉద్యోగాల కోసం అనేక చోట్ల దరఖాస్తు చేసిన ఉద్యోగం రాకపోవడంతో విసుగు చెందక ధైర్యంతో తమకున్న పొలాలలో భూముల్లో పంటలు పండించుకుంటూ వచ్చిన వ్యాపార పంటలను రోడ్డు ప్రక్కన పెట్టుకొని దోసకాయలు అమ్ముకుంటూ జీవిస్తుంది. అలాగే అర్చన ఈ అమ్మాయి పీజీ మాస్టర్ కామర్స్ పూర్తి చేసింది అనేక చోట్ల ఉద్యోగాల కొరకు దరఖాస్తు చేసుకుంది కానీ ఎక్కడ కూడా ఉద్యోగం రాలేదు విసుకు చెందగా మొక్కవోని ధైర్యంతో ఉద్యోగ అన్వేషణలు వెతుక్కుంటుంది. కానీ ఎందుకు ఈ అర్చన తనకు పోలీసు ఉద్యోగమే కావాలని పట్టు పడి కూర్చుంది ఆ ఉద్యోగం కోసం రెండు సార్లు దరఖాస్తు చేసుకుంది చివరి దశ వరకు పోరాటం చేసి విఫలమైంది అయినా అదే ఉద్యోగం సంపాదించుకోవాలని తపనతో ముందుకు సాగుతూ రోడ్డు ప్రక్కన కూర్చొని మొక్కజొన్న కంకులను వలుస్తూ పచ్చి కంకులను అమ్ముకుంటూ తమ కుటుంబాన్ని పోషించుకుంటుంది. ఈవిడకు అక్క ఒక అనారోగ్యంతో ఉన్న తల్లి ఉన్నారు. ఈ చదువుల తల్లులు ఇద్దరు రోడ్డు పక్కన కూర్చొని ఉండగా ఏదో ఏం చదువుకున్నావ్ అర్చన అని అడగగానే వారి ఆవేదన బహిర్గతం చేశారు. ఈ భాగ్యలక్ష్మిని అర్చనను ప్రభుత్వ ఆదుకొని వీరికి ఉద్యోగాలు ఇచ్చి ఆశీర్వదించాలంటూ అక్కడ ఉన్న పలువురు ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు. ప్రభుత్వం స్పందించి అర్హత కలిగిన వీరికి ఉద్యోగాలు ఇవ్వాలని వీరిద్దరూ మొరపెట్టుకుంటున్నారు మరి ప్రభుత్వ స్పందన ఎలా ఉంటుందో వేచి చూద్దాం.

# యువికకు లచ్చపేట విద్యార్థులు

- **అభినందించిన మండల విద్యాధికారి జోగి ప్రభుదాస్**

**దుబ్బాక:** ఇస్రో వారి ప్రతిష్టాత్మక ప్రోగ్రాం యువిక 2025కి సిద్దిపేట జిల్లా నుంచి ముగ్గురు విద్యార్థులు ఎంపికయ్యారు. రాష్ట్రం నుంచి 12 మంది విద్యార్థులు ఎంపికైతే ముగ్గురు విద్యార్థులు సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం లచ్చపేట మోడల్ స్కూల్ విద్యార్థులు ఎంపిక కావడం విశేషం. ఎంపికైన విద్యార్థులు తెలంగాణ మోడల్ స్కూల్ లచ్చ పేటకు చెందిన 9వ తరగతి విద్యార్థులు మాడ బోయిన హర్షవర్ధన్, గుంటీ కౌశిక్, బండారి సుశాంత్. వీరికి ఉపగ్రహ నిర్మాణం, రాకెట్ లాంచింగ్, అంతరిక్ష పరిజ్ఞానంపై 15 రోజులపాటు శ్రీహరికోటలో అవగాహన కల్పిస్తారు. వారికి మండల విద్యాధికారి జోగు ప్రభుదాస్, ప్రిన్సిపల్ బుచ్చిబాబు, ఉపాధ్యాయులు నాగరాజు, మదన్ మోహన్, నరేష్, జ్యోతి, పీఈటీ రవీందర్, ఉపాధ్యాయులు సీఆర్పీ టి నవీన్ కుమార్ అభినందనలు తెలిపారు.

# ఒలింపియాడ్లో విద్యార్థిని ప్రతిభ



**చట్టం: శంకరపట్నం :** గణిత ఒలింపియాడ్లో విశేష ప్రతిభ కనబరిచిన శంకరపట్నం మండల పరిధిలోని మొలంగూర్ గ్రామానికి చెందిన విద్యార్థిని కుమారి ఎన్. సుస్మిత 8వ తరగతి జిల్లా స్థాయిలో 10వ ర్యాంకు, జాతీయ స్థాయిలో 387వ ర్యాంకు సాధించింది. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలో మంగళవారం నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో జిల్లా అధికారులు, మండల విద్యాధికారి లక్ష్మీనారాయణ చేతుల మీదుగా సుస్మిత ప్రశంసా పత్రాన్ని అందుకుంది ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి కంకణాల నీరజ మాట్లాడుతూ, ప్రతిభావంతురాలైన సుస్మితను మరియు ఆమెకు మార్గదర్శకత్వం వహించిన ఉపాధ్యాయురాలు శ్రీమతి లక్ష్మి ని ప్రత్యేకంగా అభినందించారు. ఈ విద్యా సంవత్సరంలో తమ పాఠశాల విద్యార్థి టి.ఇ.డి. ఇంగ్లీష్లో కూడా జిల్లా స్థాయిలో ప్రతిభ కనబరిచి బహుమతి, ప్రశంసలు గెలుచుకున్నారని, అలాగే సైన్స్ ఎగ్జిబిషన్లో కూడా పాఠశాలకు ప్రశంసలు లభించాయని ఆమె గుర్తు చేశారు. ఈ విద్యా సంవత్సరంలో జిల్లాలో పాఠశాల పేరును నిలబెట్టిన విద్యార్థిని సుస్మితను మరియు ఇతర విద్యార్థులను, అలాగే వారిని తీర్చిదిద్దిన ఉపాధ్యాయ బృందాన్ని శ్రీమతి నీరజ, ప్రత్యేకంగా కొనియాడారు. తల్లిదండ్రులు మరియు గ్రామ పెద్దల సహకారంతో రాబోయే విద్యా సంవత్సరంలో పాఠశాల అభివృద్ధికి, విద్యార్థుల సంఖ్యను పెంచడానికి ఇప్పటికే పలు ప్రణాళికలు సిద్ధం చేశామని, అందరి సహకారంతో మరింత ముందుకు వెళ్తామని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు.

# బాధిత కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ చెక్కుల అందజేత



**చట్టం, భైంసా :** నిర్మల్ జిల్లా భైంసా పట్టణంలోని ఎస్ ఎస్ జిన్నింగ్ ఫ్యాక్టరీ నందు ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్ స్వగ్రామ్ నందు పార్టీ కార్యాలయంలో సోమవారం ముధోని నియోజకవర్గం నుంచి చెందిన తానుర్ కుంటాల ముధోల్ మండలాలకు చెందిన సంబంధిత బాధ్యత కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందజేశారు. కుంటాల మండలంలోని అందాకూర్ గ్రామానికి చెందిన దండేరి రుక్మ బాయి, 22500, ఓలా గ్రామానికి చెందిన వేముల రాజకళ 16500, ముధోల్ మండలంలోని చించాల గ్రామానికి చెందిన సాయన్న 24000, ఎడ్ బిడ్ గ్రామానికి చెందిన T భూషణ్ రెడ్డి 12000, తరోడ గ్రామానికి చెందిన రాజాపూర్ ప్రేమల 14500, రాంటెక్ గ్రామానికి చెందిన ఆమ్రపాలి 24500, పిరాజీ 60000, భైంసా మండలంలోని దేగం గ్రామానికి చెందిన రాపని సాయినాథ్ 28500, చెక్కును అందించారుమంజ్రి గ్రామానికి చెందిన డొంకేశ్వర్ సారు బాయి, 15000, సిరల గ్రామానికి చెందిన అంకూర్ గంగాధర్ 60000, పాంగ్రీ గ్రామానికి చెందిన సళ్ళ రవి కుమార్ 50500, కు అందించగా తానూర్ మండలంలోని జవల గ్రామానికి చెందిన వార్లే గణేష్ 23000 కు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు వివిధ గ్రామానికి చెందిన భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు బాధ్యత కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ



**చట్టం, కుబీర్ ::** కుబీర్ మండలంలోని కుప్టి గ్రామానికి చెందిన జెల్దర్కార్ శ్రీనివాస్, జ్యోతి ఇల్లు అగ్నిప్రమాదంలో పూర్తిగా దగ్ధమయ్యింది. ఫైర్ ఇంజన్ ఘటన స్థలానికి చేరుకొనే లోపు ఇల్లు పూర్తిగా అగ్నికి ఆహుతయ్యింది. పత్తి పంట అమ్మిన డబ్బులు , నగలు, నిత్యావసర సరుకులు మంటల్లో కాలిపోయాయని, కట్టు బట్టలతో రోడ్డుపై పడ్డామని బాధితుడు జెల్దర్ కార్ శ్రీనివాస్, జ్యోతి దంపతులు పేర్కొన్నారు. ఈ ఘటన విషయం తెలుసుకున్న స్థానిక శాసనసభ్యులు పవార్ రామారావు పటేల్ ఘటన స్థలానికి చేరుకొని జరిగిన ప్రమాదం గురించి కుటుంబాన్ని అడిగి తెలుసుకుని బాధితుల్ని పరామర్శించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపి మనోధైర్యాన్ని అందించారు. మీ వెంట నేనుంటానంటూ అధైర్య పడొద్దు అని ధైర్యంగా ఉండండి అని తెలిపారు. దాదాపు రూ. 2.5 లక్షలు ఆస్తి నష్టం జరిగిందని వివరించారు. ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయ్యేలా కృషి చేస్తానని తెలిపారు. అనంతరం వీఆర్ఏ భోజన్న భార్య మరియు గంగాధరోల్ల మల్లయ్య సులోచన కుమారుడు అనిల్ కుమార్ ఇటీవలే స్వర్గస్తులైన విషయం తెలుసుకొని వారి బాధిత కుటుంబాలను పరామర్శించిన స్థానిక ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ వెంట బాధిత కుటుంబ సభ్యుల బంధువులు గ్రామస్తులు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రం సందర్శించిన జాతీయ చైర్మన్ డాక్టర్ ఉల్లంగ నాగరాజు



**చట్టం రామగుండం కమిషనరేట్:** ఆర్మూర్ లోని జర్నలిస్టు కాలనీలో ఉన్న అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించిన ఆమెన్ జస్టిస్ ఫర్ సిటిజన్స్ హ్యూమన్ రైట్స్ అండ్ వరల్డ్ సోషల్ పీస్ కౌన్సిల్ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ ఉల్లేంగ నాగరాజు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... అంగన్వాడీ కేంద్రాలలో పిల్లల ఎదుగుదలను 100% మానిటరింగ్ చేస్తున్నారని, పోషణ లోపంతో బాధపడే పిల్లలను గుర్తించి వారికి బాలామృతం ప్లస్ సరఫరా అయ్యే విధంగా చూస్తున్నారని అన్నారు . అంగన్ వాడి కేంద్రాలలో గుడ్లు, మధ్యాహ్న భోజనం బాలామృతం ప్లస్ అందిస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమం లో నేషనల్ చైర్మన్ తో పాటు హెచ్ ఆర్ సి సభ్యులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీగా ప్రమాణం స్వీకారం చేసిన చిన్న మైల్ గోదావరి అంజిరెడ్డి

**కరీంనగర్ అదిలాబాద్ మెదక్ నిజామాబాద్ పట్టభద్రుల**



**చట్టం మెదక్ ప్రతినిధి :** ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్, మెదక్, నిజామాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ గా చిన్నమైల్ అంజి రెడ్డిప్రమాణ స్వీకారం చేశారు. బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాజీ మున్సిపల్ చైర్మన్ మురళీధర్ యాదవ్ వారికి శుభాకాంక్షలు తెలియజేశామని భారత దేశ ప్రధాని మోడీ చేస్తున్నటువంటి అభివృద్ధి పనులు నేడు దేశం సశశ్యామలంగా ఉన్నది అని చెప్పడానికి నిదర్శనంగా మోడీ ప్రభుత్వమేనని మతతత్వ విభేదాలు లేకుండా మూడు పర్యాయాలు పాలన సాగిస్తున్న పరిపాలన మోడీ ప్రభుత్వానికి దక్కిందని బిజెపి కేంద్రంలో ఉన్నంతవరకు దేశ పాలన సస్యశ్యామలంగా సాగుతుందని గత భారతదేశాన్ని పరిపాలించినటువంటి ప్రభుత్వాలు భారతదేశ ప్రజలను ఎన్నో ఇబ్బందులకు గురిచేస్తూ భారత దేశంలో ఉన్నటువంటి రాష్ట్రాల పరిపాలన విధానం ఇష్టానుసారంగా వారికి వారి యొక్క పార్టీ పరిపాలననే చూపించారే తప్ప ఎనాడు భారతదేశంలో ఉన్నటువంటి రాష్ట్ర పరిపాలనను పాటించుకునే ప్రభుత్వం గతంలో లేదని నేడు భారతదేశంలో ఉన్నటువంటి రాష్ట్రాలు ఎంతో అభివృద్ధి చెందుతున్నాయని చెప్పుకోవడానికి భారతీయ జనతా పార్టీ నిదర్శనమని వారు అన్నారు. భారతదేశంలోని ప్రతి ఒక్క రాష్ట్రానికి రహదారులు సరిగ్గా ఉంటేనే రవాణా సౌకర్యం ఉంటుందనే ఉద్దేశంతోనే ప్రతి ఒక్క రాష్ట్రానికి రహదారులను ఎంతో అభివృద్ధి చేసినటువంటి ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి దక్కిందని చెప్పుకోవడంలో ఎటువంటి సంక్షోభం లేదని నేడు నిరుపేదలు కడుపునిండా అన్నం తింటున్నారు అంటే కేవలం నరేంద్ర మోడీ రేషన్ దుకాణాల ద్వారా సన్న బియ్యం పంపిణీ చేయడం నిరుపేదకు కడుపునిండా అన్నం తింటున్నాడు అంటే అది ఒక నరేంద్ర మోడీ వాళ్లని వారు అన్నారు ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షురాలు గోదావరి అంజి రెడ్డి , బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు పాపగారి చిన్న రమేష్ గౌడ్, మెదక్ జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి మాజీ కౌన్సిలర్ గోడ రాజేందర్, మెదక్ జిల్లా బిజెపి ఉపాధ్యక్షుడు మాజీ కౌన్సిలర్ బుచ్చేష్ యాదవ్, అసెంబ్లీ కన్వీనర్ రమణా రావు ముదిరాజు , మాజీ కౌన్సిలర్ ఎరుకల యాదగిరి, సంగారెడ్డి జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు రాజ్ మల్లారెడ్డి, అసెంబ్లీ కోకన్వీనర్ సతీష్ యాదవ్, శివంపేట్ మండల అధ్యక్షులు రవి శివంపేట్ మండల ప్రధాన కార్యదర్శి సుదర్శన్, బిజెపి నాయకులు ఆంజనేయులు గౌడ్ , నర్సాపూర్ పట్టణ అధ్యక్షులు నిరుడు చంద్రయ్య, ఉపాధ్యక్షుడు నాగేష్ గౌడ్, బిజెపి నాయకులు రాజు, దేవేందర్ యాదవ్, రామిరెడ్డి, రవి ముదిరాజ్, లక్ష్మణ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## విజయవంతంగా కొనసాగుతున్న మహిళా పోలీసుల నారి శక్తి




**చట్టం, నిర్మల్ ప్రతినిధి :** మహిళా దినోత్సవం సందర్భంగా 7 వ తారీకు రోజున జిల్లా ఎస్పీ డా .జి.జానకి షర్మిల ఐపిఎస్ విన్నూత్న ఆలోచనలతో మొదలు పెట్టిన నారి శక్తి దిగ్విజయంగా కొనసాగుతుంది. జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్ నందు గల మహిళా పోలీస్ అధికారుల చేత 100 డయల్ అటెండ్ చేయించడం, బ్లూ కోర్టు మరియు పెట్రోకార్ లను నిర్వహించడం జరుగుతుంది. ఈ నారి శక్తి ప్రోగ్రాంలో బాగంగా, మంగళ వారం పెట్రోలింగ్ బాధ్యతలు నిర్వహించిన నిర్మల్ మహిళా పోలీసులు. నిర్మల్ జిల్లాలో అన్ని పోలీస్ స్టేషన్ల పరిదిలో ట్రాఫిక్ నియమాలు అతిక్రమించిన వారి వాహనాల తనిఖీ చేస్తున్న మహిళా సిబ్బంది. 100 డైల్ కాల్ వచ్చినప్పుడు బాధితులతో ఎలా ప్రవర్తించాలి, అవేర్నెస్ ప్రోగ్రాంలో ప్రజలకు ఆన్లైన్ మోసాల గురించి వివరించడం, ఆఫెండర్ ల తనిఖీలు చేశారు. ముఖ్యంగా చైన్ స్నాచింగ్ బారిన పడకుండా మహిళలకు వివరించారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ జిల్లా వివిధ మండలాలకు చెందిన పోలీస్ స్టేషన్లో సంబంధించిన మహిళ ఎస్సైలు హెడ్ కానిస్టేబుల్ కానిస్టేబుల్ పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎంబీబీఎస్ కోర్సులో పరకాల విద్యార్థిని ప్రతిభ




**చట్టం /పరకాల:** ఎంబిబిఎస్ కోర్సులో 6 మెడల్స్ సాధించి పరకాల విద్యార్థి ప్రతిభ చూపింది. పరకాలకు చెందిన ఆరెపల్లి పావన సుధ నిజామాబాద్ ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ఎంబిబిఎస్ ను ఇటీవల పూర్తి చేసింది. కాగా ఎంబిబిఎస్ కోర్సులో ఐదు సబ్జెక్టులలో డిస్టింక్షన్ సాధించిన పావన సుధ ఇటీవల నిర్వహించిన డిగ్రీ ప్రధానంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శివ ప్రసాద్, గాంధీ మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ ఇందిరా చేతుల మీదుగా మెడలను అందుకుంది. కాగా 6మెడళ్లను అందుకున్న పావన సుధను కళాశాల అధ్యాపకులు, తల్లిదండ్రులు, తోటి విద్యార్థులు అభినందించారు. ఈ సందర్భంగా పావనసుధ మాట్లాడుతూ ఎమ్మెస్ జనరల్ సర్జన్ పూర్తి చేసి జీవితంలో పేద ప్రజలకు వైద్య సేవలు అందించడమే తన లక్ష్యమని పేర్కొన్నారు.

## ప్రమాదవశాత్తు మృతి చెందిన నరేందర్



**ఇందల్వాయి మండల చట్టం న్యూస్ ;** ఇందల్వాయి మండలంలోని గండి తండా గ్రామపంచాయతీ పరిధిలో నీ అదే గ్రామానికి చెందిన విస్లావత్ నరేందర్ (43) తండ్రి రూప అను వ్యక్తి తాను రోజు వారిలాగే తన పొలంలో ఉన్న బరులకు నీరు పెట్టడానికి వెళ్లి 7,4,2025 నాడు అందాగా రాత్రి 11:30 గంటల సమయంలో ఇంటి నుండి పొలంకు వెళ్లిన పక్క గల చెరువులో ప్రమాదవశాత్తు పడి మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు నరేందర్ కి కొడుకు కూతురు ఉన్నారు కొడుకు 18 సంవత్సరాలు కూతురు ఎవడు సంవత్సరాల వయసుగల పిల్లలు ఉన్నారు అతని భార్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మనోజ్ కుమార్ తెలిపారు.

## 27న చలో వరంగల్ సభను విజయవంతం చేయండి

**చట్టం, బోథ్:** బీఆర్ఎస్ పార్టీ సిల్వర్ జూబ్లీ ఈనెల 27వ తేదీన వరంగల్ లో జరిగే రజతోత్సవ సభ సందర్భంగా మంగళవారం రోజు బోథ్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బోథ్ నియోజకవర్గ స్థాయి కార్యకర్తల సమీక్ష సమావేశం నిర్వహించారు. బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ ఈ సందర్భంగా భారీగా తరలి వచ్చిన బీఆర్ఎస్ కార్యకర్తలు ఎమ్మెల్యే ను ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాధవ్ మాట్లాడుతూ బోథ్ నియోజకవర్గం నుంచి రాష్ట్రంలోనే అత్యధికంగా కార్యకర్తలు హాజరు కావాలని, పార్టీ ఆదేశాలతో అన్ని కార్యక్రమాల్లో బోథ్ నియోజకవర్గ కార్యకర్తలు అద్భుతంగా కష్టపడుతున్నారని రాష్ట్ర నాయకత్వం అభినందించారని అన్నారు. ఈనెల 27వ తేదీన అందరూ కార్యకర్తలు వరంగల్ కి తరలి రావాలని పిలుపునిచ్చారు.



## దేశ భవిష్యత్తు, దేశ నిర్మాణం ఉపాధ్యాయుల చేతుల్లోనే

**ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి**



**చట్టం, భూపాలపల్లి ప్రతినిధి :** ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదని దేశ భవిష్యత్తును దేశ నిర్మాణం ఉపాధ్యాయుల చేతుల్లోనే ఉన్నదని విద్యతో మాత్రమే దేశం అభివృద్ధి చెందుతుందని వరంగల్ ఖమ్మం నల్గొండ ఉపాధ్యాయ శాసన మండలి సభ్యులు పింగిలి శ్రీపాల్ రెడ్డి అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం ఉన్నత పాఠశాలలో గెజిటెడ్ హెడ్మాస్టర్ గా సేవలందిస్తూ 26 సంవత్సరాలుగా ఉద్యోగ జీవితాన్ని పూర్తి చేసుకున్నటువంటి పిఆర్టియు టీఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షురాలు శ్రీమతి జన్నపురెడ్డి ఉమారాణి ఉద్యోగ విరమణ సన్మానోత్సవ కార్యక్రమం స్థానిక కాటారం ఉన్నత పాఠశాలలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు హటకారు సమ్మయ్య వ్యవహరించగా, సభ సమన్వయకర్తగా సతీష్ మరియు రాజు నాయక్ లు కార్యక్రమాన్ని సజావుగా నిర్వహించారు.ఈ సన్మానోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తాజాగా ఎమ్మెల్సీగా ప్రమాణ స్వీకారం చేసి తొలిసారి ఈ జిల్లాకు విచ్చేసిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి మాట్లాడుతూ అన్ని వృత్తుల్లో కెల్లా ఉపాధ్యాయ వృత్తి పరమ పవిత్రమైనదని,ఈ వృత్తిలో ఉన్న గౌరవం మరే ఇతర వృత్తిలో లేదన్నారు. సుదీర్ఘకాలం 26 ఏళ్ల పాటు వివిధ పాఠశాలల్లో అంకితభావంతో పనిచేసే ఎందరో పేద విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేసిన ఘనత ఉమారాణి మేడం కి దక్కుతుందని అన్నారు. ఎన్నో పదవులు స్వీకరించి రాష్ట్ర మహిళ అసోసియేట్ అధ్యక్షురాలుగా పనిచేస్తూ సంఘ అభ్యున్నతికి ఇదోదికంగా కృషి చేశారని ఉమారాణి సేవలను కొనియాడారు.. ఉపాధ్యాయ అపరిష్కృత సమస్యల పరిష్కారానికి పిఆర్టియు సంఘం ముందంజలో ఉంటుందని ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారమే పిఆర్టియు ధ్యేయమని అన్నారు. రాబోయే సంవత్సర కాలంలో ఉపాధ్యాయులకు ఇచ్చినటువంటి అన్ని హామీలను నెరవేర్చేందుకు ప్రభుత్వంతో సానుకూలమైన ఉత్తర్వులు ఇప్పించేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తెలియజేశారు. అతి త్వరలోనే ఉపాధ్యాయులందరికీ నగదు రహిత హెల్త్ కార్డులను ఇప్పిస్తానని తెలియజేశారు. అంతేకాకుండా ప్రభుత్వం మేనిఫెస్టోలో రూపొందించిన విధంగా ఉపాధ్యాయ ఉద్యోగులందరికీ సిపిఎస్ ను రద్దు చేస్తూ పాత పెన్షన్ విధానాన్ని వర్తించేలా ఉత్తర్వులు ఇప్పిస్తానని తెలిపారు. అంతేకాకుండా అతి త్వరలోనే మిగిలిపోయిన స్పౌజ్ బదిలీల ఆర్డర్లను ఇప్పించడంతోపాటు ఆగిపోయిన మ్యూచువల్ ఆర్డర్లను కూడా త్వరలోనే ముఖ్యమంత్రితో మాట్లాడి ఉత్తర్వులు ఇప్పిస్తారని తెలియజేశారు. ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు శక్తివంచన లేకుండా పనిచేస్తూ వృత్తి నిబద్ధతతో పనిచేస్తూ మన ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు మంచి విద్యాబోధన చేస్తూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు చేరడానికి తల్లిదండ్రులలో నమ్మకాన్ని విశ్వాసాన్ని కలిగించేందుకు కృషి చేయాలని ఈ సందర్భంగా తెలియజేశారు.. అనంతరం సన్మాన గ్రహీత ఉమారాణికి ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు తెలియజేస్తూ పూలమాల శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మరో ముఖ్య అతిథి పి ఆర్ టీ యు జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు రేగురి సుభాకర్ రెడ్డి మాట్లాడుతూ ఉమారాణి మేడం ఒకటిన్నర సంవత్సరాల కాలంలోనే కాటారం ఉన్నత పాఠశాలలోని విద్యార్థులను 100% నమోదు చేయించి జిల్లాలోనే ఒక మంచి పాఠశాలగా కాటారం పాఠశాలను తీర్చిదిద్దడంలో సఫలీకృతం అయ్యారని, ఈ సందర్భంగా ఉమారాణి మేడం సేవలను జిల్లాలోని ప్రతి ఉపాధ్యాయుడు ఆదర్శంగా తీసుకొని వారి పాఠశాలలను కూడా ఇదే స్ఫూర్తితో నడిపించాలని పిలుపునిచ్చారు. జిల్లా ప్రధాన కార్యదర్శి కుసునపు కిరణ్ కుమార్ మాట్లాడుతూ ప్రతి ఉద్యోగి జీవితంలో ఉద్యోగ విరమణ అనేది సహజమని,ప్రతి ఉద్యోగి 61 ఏళ్లకు ఉద్యోగ విరమణ ఉద్యోగపరంగా మాత్రమే విరమణ కానీ వృత్తి పరంగా మాత్రం వందేళ్లు తనకు అందుబాటులో ఉన్న విద్యార్థులకు భావితరాలకు ఇదే స్ఫూర్తితో వారిని విద్యావంతులు చేయడంలో తన వంతు సేవలు అందించాలని కోరారు. అనంతరం పిఆర్టియు జిల్లా శాఖచే ఉమారాణి కి శాలువా పూలమాలతో సన్మానం చేసి జ్ఞాపకను బహుకరించారు.. మరొక ముఖ్య అతిథి జిల్లా విద్యాశాఖ అధికారి ముద్దమల్ల రాజేందర్ మాట్లాడుతూ పాఠశాలలో పనిచేసే ప్రతి ఉపాధ్యాయులకు ఆదర్శప్రాయంగా నిలుస్తూ కనీసం సెలవులు కూడా తీసుకోకుండా సంవత్సరన్నర కాలంగా పని చేశారని వారు ఉద్యోగ విరమణ చేయడం భర్తీ చేయలేని లోటు అని వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథులుగా వరంగల్ పిఆర్టియు జిల్లా అధ్యక్షులు రవీందర్ రెడ్డి, మాజీ అధ్యక్షులు ఉమామహేశ్వర్, జయశంకర్ భూపాలపల్లి జిల్లా గెజిటెడ్ హెడ్మాస్టర్ల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్ బాబు, జిల్లా విద్యాశాఖ కార్యాలయ అధికారులు కాయిత లక్ష్మణ్, దుప్పటి రాజగోపాల్, సామల రమేష్, కిషన్ రెడ్డి లతోపాటు, కాటారం మండల విద్యాశాఖ అధికారి శ్రీదేవి, గెజిటెడ్ హెడ్మాస్టర్లు పింగిలి విజయపాల్ రెడ్డి, అశోక్ కుమార్, సతీష్ కుమార్, అభ్రోజు, శాంత కుమారి, అన్నపూర్ణ, శైలజ లతోపాటు కాటారం మండలంలోని సోదర సంఘాల మండల ,జిల్లా బాధ్యులతో పాటు జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని వివిధ పిఆర్టియు మండల శాఖ అధ్యక్ష కార్యదర్శులు కాటారం మండలంలోని వివిధ పాఠశాలల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొని సన్మానోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో కాటారం మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రవీందర్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## వేసవికాలం నీటి సమస్య పై సమీక్ష సమావేశం

**ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్**



**చట్టం కోరుట్ల :** జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలో వేసవికాలం ఎండలు తీవ్రతరం అవుతున్నాయని నియోజకవర్గంలో రెండు మున్సిపాలిటీలలోని 59 వార్డులలో ఎలాంటి నీటి సమస్య రాకుండా చూసుకోవాల్సిన బాధ్యత ఉన్నత అధికారులు తీసుకోవాలని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ అన్నారు. ఈరోజు కోరుట్ల పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మిషన్ భగీరథ అధికారుల సమావేశంలో అయన మాట్లాడారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ప్రజలకు ఎలాంటి నీటి సమస్య రాలేదని, ఇప్పుడు కూడా అలా చూసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద ఉందని అన్నారు. వార్డులలో ఏయే ప్రాంతాలలో నీటి సమస్య ఎక్కువ ఉందో ఆ ప్రాంతాలను గుర్తించి వెంటనే సమస్య పరిష్కరించాలని అధికారులను సూచించారు. నీటి ఏద్దది ఉండే ప్రాంతాలకు ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేసి మరి ఎలాంటి ఇబ్బందులు తలేత్తకుండా చూసుకోవాలన్నారు. ప్రతిరోజు నీటి సమస్యపై అధికారులు ఆరా తీస్తూ నీటి సమస్య ఉన్న ప్రాంతాలను గుర్తించి నీటిని అందించే విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు. వాటర్ ఫైప్ లైన్ గ్యాప్స్, లికేజిని గుర్తించి వాటి మరమ్మత్తులను చేయాలని తెలిపారు. మిషన్ భగీరథ వాటర్ ఫ్రెషర్ తక్కువగా ఉన్న ప్రాంతాలను గర్తించి వాటికి నీటిని ఎక్కువగా అందించేలా చూడాలని తెలిపారు. నీటి సరఫరా తక్కువగా ఉన్న వార్డులలో ట్యాంకర్లు అందుబాటులో ఉంచాలన్నారు. ఈ సమావేశంలో కోరుట్ల మున్సిపల్ కమిషనర్ అల్లే మారుతీ, మేట్ పల్లి మున్సిపల్ కమిషనర్ మోహన్, మున్సిపల్ డిఈలు, ఏఈలు, మిషన్ భగీరథ ఉన్నత అధికారులు, వార్డు స్పెషల్ ఆఫీసర్స్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం వాల్ రైటింగ్ రాసిన కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్. కోరుట్ల మండలం లోని యూసుఫ్ నగర్ గ్రామంలో ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ వినూత్న కార్యక్రమాన్ని చేపట్టారు. ఈనెల 27 న వరంగల్ లో నిర్వహించనున్న బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని స్వయంగా ఎమ్మెల్యే సంజయ్ గోడపై వాల్ రైటింగ్ రాశారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ పట్టుకున్న ఎస్ హెచ్ ఓ అశోక్



**చట్టం భూపాలపల్లి ప్రతినిధి :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్ళపల్లి మండలంలో ఎస్ హెచ్, ఓ బి అశోక్ రాత్రి 8 గంటల ప్రాంతంలో సిబ్బందితో మొగుళ్ళపల్లి పెట్రోలింగ్ చేయుచుండగా పోతుగల్ గ్రామ పెద్ద వాగు నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్న చిట్యాల మండలంలోని నవాబుపేట గ్రామానికి చెందిన బొమ్మ శంకర్ టాక్టర్ పట్టుకుని కేసు నమోదు చేసినట్లు మొగుళ్ళపల్లి మండల ఎస్ హెచ్ ఓ అశోక్ తెలిపారు.

## రామకృష్ణాపూర్ ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గంఎన్నిక





**చట్టం, రామకృష్ణాపూర్:** క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని స్థానిక ఠాగూర్ స్టేడియం మైదానంలో రామకృష్ణాపూర్ ప్రెస్ క్లబ్ (రి.నెం. 332/2022) నూతన కార్యవర్గాన్ని సోమవారం సాయంత్రం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా మిట్టపల్లి సంతోష్ కుమార్ (న్యూస్ లైన్ తెలంగాణం) ప్రధాన కార్యదర్శిగా ఎరుకల బుచ్చిబాబు (మంచిర్యాల సిటికేబుల్) కోశాధికారిగా కూరపాటి శ్రీనివాస్ (టుడే టీవీ) ప్రచార కార్యదర్శిగా వేల్పుల కిరణ్ (ప్రజా ప్రతిభ) ఉపాధ్యక్షుడిగా ఎర్రవెల్లి శ్రీనివాస్ (అక్షర విజేత) సహాయ కార్యదర్శిగా మారేపల్లి సాయి కుమార్ (ఆర్టిఐ ఎక్స్ ప్రెస్) కమిటీ సభ్యులుగా పిల్లి రవికిరణ్, డోలకల సంతోష్ కుమార్, గంజి సతీష్, బద్రి సంతోష్ కుమార్ లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మిట్టపల్లి సంతోష్ కుమార్ మాట్లాడుతూ ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గానికి అధ్యక్షునిగా తనను రెండవసారి ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు కార్యవర్గ సభ్యులందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. జర్నలిస్టుల ఐక్యత కొసం ప్రతి వర్కింగ్ జర్నలిస్టు కలిసికట్టుగా పనిచేయాలన్నారు. ప్రభుత్వ పరంగా జర్నలిస్టులకు వచ్చే అన్ని పథకాలు అందేలా స్థానిక నాయకులు, అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని కోరారు. రామకృష్ణాపూర్ ప్రెస్ క్లబ్ కి జనరల్ సెక్రటరీగా సేవలందించిన పిల్లి రవికిరణ్ ని, ప్రెస్ క్లబ్ సభ్యులు ఘనంగా శాలువాతో సత్కరించి జ్ఞాపకను అందజేశారు.

## కాలభైరవ స్వామి ఆలయానికి రూ. కోటి నిధులు



**చట్టం కామారెడ్డి ప్రతినిధి :** రామారెడ్డి ఇసన్నపల్లి శ్రీ కాలభైరవ స్వామి ఆలయ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం రూ. కోటి నిధులు మంజూరు చేసింది.ఈ మేరకు ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు పేర్కొన్నారు. ఉగాది సందర్భంగా ఆలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఇటీవల అసెంబ్లీ సమావేశాల్లో ఆలయ అభివృద్ధికి నిధులివ్వాలని కోరామని.. ఇందుకు ప్రభుత్వం సానుకూలంగా స్పందించి నిధులు మంజూరు చేసిందని చెప్పారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలి

**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**



**చట్టం మెదక్ ప్రతినిధి :** గురువారం కలెక్టర్ క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా రామాయంపేట పరిధిలో దామరచెరువు గ్రామంలో కలెక్టర్ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతిని పరిశీలించారు. అనంతరం రామాయంపేటలో ఇందిరమ్మ మోడల్ హౌస్ ను పరిశీలించారు. ఎంపీడీవో కార్యాలయంలో హౌసింగ్ అధికారులతో సమావేశం ఏర్పాటుచేసిన కలెక్టర్ రాజీవ్ యువ వికాసం హెల్ప్ డెస్క్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా మండలంలో ఎంపిక చేసిన గ్రామంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇళ్ల, మోడల్ ఇంటి నిర్మాణ పనులపై ఆరా తీశారు. ఇంటి లోపల డిజైన్, సౌకర్యాలపై అధికారులకు, సిబ్బందికి కీలక సూచనలు చేశారు. పనులను గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఇంటి నిర్మాణంలో నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఇందిరమ్మ మోడల్ హౌసింగ్ పథకం ద్వారా పేదలకు మంచి గృహాలు అందించడమే లక్ష్యమని తెలిపారు. పనుల్లో ఆలస్యం లేకుండా, నాణ్యతతో కూడిన నిర్మాణం జరగాలని అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆయన క్షేత్ర స్థాయిలో పర్యవేక్షిస్తూ లబ్ధిదారులను ప్రోత్సహిస్తున్నామన్నారు. అనంతరం రామాయంపేటలో రాజీవ్ యువ వికాసం పథకం హెల్ప్ డెస్క్ ను కలెక్టర్ సందర్శించారు. దరఖాస్తు చేసుకున్న వారి వివరాలను అడిగి తెలుసుకున్నారు.బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ యువతీ, యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు గాను రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకాన్ని అమలు చేస్తోందని పేర్కొన్నారు. నిరుద్యోగులు స్వయం ఉపాధి యూనిట్లు నెలకొల్పుకొని, తమ ఆర్థికస్థితిని మెరుగుపరుచుకునేందుకు యువతకు సబ్సిడీ రుణాలు మంజూరు చేస్తుందని యువత రాజీవ్ యువ వికాసం పథకం సద్వినియోగం చేసుకోవాలని లబ్ధి పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ పీడీ మాణిక్యం, హౌసింగ్ అధికారులు, సంబంధిత రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదు పై కలెక్టర్ స్పందన



**చట్టం సిద్దిపేట ప్రతినిధి :** సోమవారం రోజున జరిగిన ప్రజావాణికి దరఖాస్తుకు మంగళవారం రోజున స్పందన బీసీ సంఘాలు , కుల సంఘాల ఆధ్వర్యంలో ప్రజావాణిలో కలెక్టర్ ని కలిసి మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి ఉత్సవాల్ని విస్తృత ప్రజాభాగస్వామ్యంతో ఘనంగా నిర్వహించాలని డిమాండ్ చేసిన విషయం మీకందరికీ తెలిసిందే. ఈ మేరకు స్పందించిన కలెక్టర్ నేడు బీసీ వెల్ఫేర్ ఇంచార్జిగా ఉన్న డిఆర్ఓ తో మరియు బీసీ వెల్ఫేర్ అధికారులను కలిసి కుల సంఘాలని బీసీ సంఘాల నాయకులని ఆహ్వానించి 11వ తేదీన జరపాల్సినటువంటి మహాత్మ జ్యోతిరావు పూలే 198వ జయంతి ఉత్సవాల్ని ఏ విధంగా జరపాలి ఎట్లా జరుపుకుందామని చర్చించడం ఆహ్వానించదగ్గ పరిణామం. ఈ సందర్భంగా ప్రభుత్వ యంత్రాంగానికి ధన్యవాదములు. ప్రియమైన బీసీ కుల సంఘాల నాయకుల్లారా సామాజిక ప్రజాస్వామికవాదుల్లారా 11న జరగాల్సినటువంటి మహాత్మా జ్యోతిరావు పూలే జయంతిని ఉదయం 9 గంటల నుంచి పది గంటల వరకు పాత బస్టాండ్ సమీపంలోని మహాత్మా విగ్రహానికి పూలమాలవేసి అనంతరం ర్యాలీగా విపంచికి 10 గంటల 30 నిమిషాలకు చేరుకొని 10:30 నుండి మధ్యాహ్నం వరకు విపంచి లో బ్రహ్మాండంగా ఆ మహనీయుని ఆలోచనలను ఆశయాలను ప్రచారం చేసి ప్రజా బాహుల్యం లోకి వారి త్యాగాలని భవిష్యత్తు భావితరాలకు అందించే విధంగా ఘనంగా నిర్వహించుకుందామని ఇందులో అందరినీ భాగస్వామ్యం చేసే విధంగా ఎవరికి వారు పిలిస్తే రావడం కాదు తెలిస్తే వచ్చే విధంగా సమాయత్తం చేసి జయప్రదం చేయాలని ఆహ్వానిస్తున్నాం ఇట్లు బీసీ సంఘాలు, సామాజిక ప్రజాస్వామిక వాదులు, మరియు కుల సంఘాల ఐక్యవేదిక. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ బీసీ వెల్ఫేర్ ఏవో సంఘాల తరఫున పోచబోయిన శ్రీహరి యాదవ్, కంకటి నవీన్ గౌడ్, లక్కరసు ప్రభాకర్ వర్మ, మామిండ్ల ఐలయ్య యాదవ్, ఆకుల ప్రశాంత్, బోయ రాములు, కోత్వాల్ యాద నరేందర్, తరిగొప్పుల రామచందర్, ఆర్పీ బత్రాజు, బొల్లు రాము యాదవ్, బిజ్జ రాజన్న గంగపుత్ర, కొత్తపల్లి కిషన్, తదితర నాయకులు పాల్గొన్నారు.

CHATTAM NEWS
చట్టం
సంపూర్ణ స్వతంత్ర దినపత్రిక

# పాలకులు మారినా... దివ్యాంగుల జీవితాల్లో వెలుగులు శూన్యం

- **బడ్జెట్‌లు మారినా... దివ్యాంగుల స్థితిగతులు ఎందుకు మారడం లేదు?**
- **న్యాయం కోసం నిరంతర పోరాటం చేస్తాం**
- **NPRDరంగారెడ్డి జిల్లా కమిటీ అధ్యక్షులు భుజంగారెడ్డి, ప్రధాన కార్యదర్శి జేర్కొని రాజు**



**చట్టం, షాద్ నగర్ ప్రతినిధి:** రాష్ట్రంలో పాలకులు మారినా, ప్రభుత్వాల నినాదాలు మారినా, దివ్యాంగుల జీవితాల్లో మాత్రం ఎటువంటి సానుకూల మార్పు కనిపించడం లేదు. అభివృద్ధి పేరిట హంగులు చూపిస్తున్న పాలకులు, దివ్యాంగుల మౌలిక అవసరాలపై మాత్రం గోచి వేయడంలేదు. ప్రభుత్వాల్లో మార్పు వచ్చినప్పటికీ వ్యవస్థలో వారిపై ఉన్న విరాగం అలాగే కొనసాగుతుంది.

**బడ్జెట్‌లో మోసమే తప్ప భరోసా లేదు**

ప్రతీ సంవత్సరం బడ్జెట్ ప్రవేశపెట్టినప్పుడు "అణగారిన వర్గాలకు న్యాయం" అంటూ హామీలు ఇవ్వడం సహజంగా మారిపోయింది. కానీ దివ్యాంగుల అభివృద్ధి కోసం కనీసం 5 శాతం నిధులు కేటాయించాలన్న నిబంధనను ప్రభుత్వం పాటించకుండా వస్తోంది. ఇది వారి హక్కులను కాలరాసే చర్యగా భావిస్తున్నారు ఉద్యమకారులు.

**ఆర్థిక రుణాల విషయంలో ఘోరంగా విఫలమైన ప్రభుత్వం**

ఆర్థికంగా నిలదొక్కుకోవాలంటే దివ్యాంగులకు రుణాలు అందించాల్సిన అవసరం ఉంది. కానీ బ్యాంకులు నిబంధనలు పేరు చెప్పి తిరస్కరిస్తుండగా, అధికారులు స్పందించకపోవడం తీవ్ర ఆవేదన కలిగిస్తోంది. వేలాది మంది యువ దివ్యాంగులు ఉపాధి లేక నిరుద్యోగంలో కొట్టుమిట్టాడుతున్నారు.

**ఉచిత పాసులు మాటలకే పరిమితం?**

దివ్యాంగుల రవాణా కోసం ఉచిత ప్రయాణ పాసులు అందించాలన్న డిమాండ్ గతంలో ఎన్నిసార్లు వచ్చినా, ప్రభుత్వం స్పందించలేదు. నేషనల్ ప్లాట్‌ఫాం ఫర్ రైట్స్ ఆఫ్ ద డిసేబుల్డ్ (NPRD) పలు మార్లు వినతులు ఇచ్చినా సమాధానం రాలేదు.

**ప్రతి అడుగులోనూ అన్యాయం**

ప్రభుత్వ కార్యాలయాల్లో, పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్‌లో, న్యాయవ్యవస్థలో దివ్యాంగులకు తగిన సదుపాయాలు లేకపోవడం, భవనాల్లో ర్యాంపులు లేకపోవడం, సమాచార లోపం, అవమానకర ప్రవర్తన —— ఇవన్నీ వారిని నిరాశ లోనుచేస్తున్నాయి.

**ఉపపరికరాలపై జాప్యం తప్పదు!**

వాకర్లు, కృత్రిమ అవయవాలు, హియర్‌యిడ్స్ వంటి ఉపపరికరాల పంపిణీలో ప్రభుత్వం ఎప్పటిలాగే ఆలస్యం చేస్తోంది. ముఖ్యంగా తీవ్ర వైకల్యం ఉన్నవారికి వీటిని సమయానికి అందించడం అత్యవసరం.

**తక్షణమే పెన్షన్ పెంపు – నైపుణ్య శిక్షణ కేంద్రాల ఏర్పాటు అవసరం**

ధరల పెరుగుదల దృష్ట్యా ప్రస్తుతం దివ్యాంగులకు అందిస్తున్న పింఛన్లు జీవనోపాధికి సరిపోవడం లేదు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే పెన్షన్ పెంచాలని, అలాగే నైపుణ్య శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేసి ఉపాధి అవకాశాలు కల్పించాలని ఎన్పిఆర్డీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఆశన్న గారి భుజంగారెడ్డి డిమాండ్ చేశారు. ఇది ఓ డిమాండ్ మాత్రమే కాదు —— సమాజం మీద ప్రభుత్వాల బాధ్యతగా ఆయన స్పష్టం చేశారు.

**చర్యలే మార్గం – మాటలు కాదు!**

దివ్యాంగుల హక్కులు దానాలు కాదు. అవి రాజ్యాంగ బద్ధమైన హక్కులు. అవి మాటలకే పరిమితమవకుండా ఆచరణలోకి రావాలి. పాలకులు ప్రజలకు ఇచ్చే హామీలకు పట్టుదలతో నిలబడాలి. నిస్సహాయుల స్వరానికి వినిపించే ప్రభుత్వం కావాలన్నది ఉద్యమకారుల ఆశయం.

## శంకరపట్నంలో వినూత్న నిరసన



**చట్టం: శంకరపట్నం :** కేంద్ర ప్రభుత్వం గ్యాస్ ధరను పెంచడాన్ని నిరసిస్తూ సిపిఐ పార్టీ శంకరపట్నం మండలంలో వినూత్న రీతిలో ఆందోళన చేపట్టింది. మంగళవారం కేశవపట్నంలో సిపిఐ మండల కార్యదర్శి పిట్టల సమ్మయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ నిరసన కార్యక్రమంలో ఆటోకు తాడ్ కట్టి, దానిపై గ్యాస్ సిలిండర్‌ను ఏర్పాటు చేసి తాడుతో లాగుతూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి పిట్టల సమ్మయ్య మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం గ్యాస్ ధరను ఏకంగా 50 రూపాయలు పెంచడం సామాన్యులపై తీవ్రమైన ఆర్థిక భారం మోపడమేనని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం 500 రూపాయలకే గ్యాస్ అందిస్తుండగా, కేంద్రం ధరలు పెంచడం దారుణమన్నారు. అంబేద్కర్ విగ్రహం నుండి బస్టాండ్ వరకు సిపిఐ నాయకులు ఆటోను తాడుతో లాగుతూ నిరసన ప్రదర్శన చేశారు. అనంతరం కరీంనగర్‌వరంగల్ రహదారిపై బైఠాయించి కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు గోదారి లక్ష్మణ్, బిక్షపతి, మొగిలి, కుమారు, పోచయ్య, సత్తయ్య, శ్రీనివాస్, రవి, మురళి, నగేష్, సుకుమార్, షాకీర్ మరియు ఆటో యూనియన్ కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన



**చట్టం, ముప్కాల్ :** ముప్కాల్ మడలం రెంజర్ల గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణం కోరకు ఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ.50 లక్షల రూపాయలు మంజూరు కావడంతో మంగళవారం రోజు ఉదయం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మగ్గిడి ముత్యం రెడ్డి తోటి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పనులను ప్రారంభించారు. సీసీ రోడ్ల నిర్మాణం కోరకు నిధులు మంజూరు కావడంతో గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. నిధుల కేటాయింపు విషయంలో విశేష కృషి చేసిన బాల్కొండ నియోజకవర్గ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా డీసీసీ డెలిగేట్ ఉపాధ్యక్షులు గడ్డం చిన్నారెడ్డి, బుల్లెట్ రాంరెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు రాజన్న, కాంగ్రెస్ సీనియర్ నాయకులు నాగంపేట్ గంగాధర్, సంజీవ్, సుశాంత్, సాగర్, నవీన్, ప్రశాంత్, హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ రాజరాజేశ్వర స్వామిబ్రహ్మోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ



**చట్టం కామారెడ్డి ప్రతినిధి :** రామారెడ్డి మండల కేంద్రంలోని శ్రీ సీతారామచంద్రస్వామి శ్రీ రాజరాజేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల భాగంలో మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ ఆధ్వర్యంలో పోస్టర్‌ను ఆవిష్కరించి రథోత్సవ వేడుకలకు ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రామారెడ్డి మండల మాజీ ఎంపీపీ దశరత్ రెడ్డి టెంపుల్ డైరెక్టర్ కడెం శ్రీకాంత్ ఆలయ మాజీ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు పడిగెల శ్రీనివాస్ ఉత్సవ కమిటీ ఉపాధ్యక్షులు శంకర్ గౌడ్ సెక్రెటరీ కుశనుల రమేష్ బిఆర్ఎస్ మాజీ కార్యదర్శి మైపాల్ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కాసర్ల స్వామి మధుసూదన్ రెడ్డి ధరణి ప్రవీణ్ తదితరులు పాల్గొనారు.

## ఆటోను ట్రాక్టర్ ఢీకొని 14 మంది కి తీవ్ర గాయాలు



**చట్టం, తూప్రాన్:** సీడ్ కంపెనీ పనిలో భాగంగా కూలిపనులు ముగించుకొని ఆటోలో వస్తున్న కూలీలు రోడ్డు ప్రమాదానికి గురయ్యారు. మంగళవారం సాయంత్రం వెల్దుర్తి మండలం కుకునూర్ గ్రామ శివారులో రోడ్డుపై ఆటోను ట్రాక్టర్ ఢీకొన్న ప్రమాదంలో తూప్రాన్ మండలం జెండాపల్లి, నాగుల పల్లి, నెల్లూరు గ్రామాలకు చెందిన 15మంది మహిళా కూలీలు తీవ్రంగా గాయాల పాలయ్యారు. ట్రాక్టర్ ఢీ కొని ఆటో బోల్తా పడిపోవడంతో అందులో ప్రయాణిస్తున్న కూలీలకు తీవ్రంగా దెబ్బలు తగలడంతో వారందరినీ తూప్రాన్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ట్రాక్టర్ డ్రైవర్ అజాగ్రత్త వల్లనే ఈ ప్రమాదం జరిగినట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. ప్రమాదంలో గాయపడ్డ వారిలో నాగులపల్లికి చెందిన పార్వతి, యాదమ్మ, నాగమణి, ఉమ, శ్యామల, కవిత, లక్ష్మి , ఆటో డ్రైవర్ స్వామి కి చేతు విరిగి తీవ్రంగా గాయపడ్డారు. జండపల్లికి చెందిన లక్ష్మీ, యాదమ్మ, శ్యామల, రాజమణి, నెల్లూరు గ్రామానికి చెందిన పుష్ప తీవ్రంగా గాయపడ్డారు. సంఘటన జరిగిన సమయంలో ట్రాక్టర్ డ్రైవర్ తీవ్ర నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేశాడని, డ్రైవింగ్ సీట్లో ఒక చిన్న బాలుడు డ్రైవింగ్ చేసున్నట్లు క్షతగాత్రుల్లో చూసిన వారు ఒకరు తెలిపారు. సంఘటన కు కారణమైన ట్రాక్టర్ డ్రైవర్ పై కఠినమైన చర్యలు తీసుకోవాలని కుటుంబ సభ్యులు మరియు బాధిత గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

## భక్తాంజనేయ స్వామి దేవాలయంలో అన్న దానం చేసిన యంపీడీఓ పెద్ది ఆంజనేయులు



**చట్టం / పరకాల :** పరకాల మండలంలోని మల్లక్క పేట భక్తాంజనేయ స్వామి ఆలయంలో ఈ రోజు నుండి హనుమాన్ దీక్ష చేపట్టిన భక్తులకు యంపీడీఓ పెద్ది ఆంజనేయులు అన్నదానం కార్యక్రమం ప్రారంభం చేశారు. అనంతరం దేవాలయ కమిటీ ఛైర్మన్ అంభీరు మహేందర్ ను మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు జగన్నాథాచార్యులు భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## రేపు విద్యుత్ వినియోగదారుల పరిష్కార వేదిక



**చట్టం న్యూస్ లింగంపేట్ :** లింగంపేట్ మండల కేంద్రంలోని విద్యుత్ కార్యాలయంలో గురువారం విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక సి జి ఆర్ ఎఫ్2 ఏర్పాటు చేసినట్లు విద్యుత్ డి ఈ విజయ సారధి, ఏడిఈ మల్లేష్ తెలిపారు. మండలంలోని లింగంపేట్, శెట్పల్లిసంగారెడ్డి, గాంధారి, సర్వాపూర్ సెక్షన్లకు చెందిన విద్యుత్ వినియోగదారులు ఏమైనా విద్యుత్ సమస్యలు ఉంటే ఫిర్యాదు చేయాలన్నారు. ఈ అవకాశాన్ని వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. విద్యుత్ కార్యాలయంలో ఉదయం 10:30 నుండి మధ్యాహ్నం 1:00 వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నిజామాబాద్ సి జి ఆర్ ఎఫ్2 చైర్మన్ ఎరుకల నారాయణ, అతిథులుగా కమిటీ సభ్యులు సలంద్ర రామకృష్ణ, లకావత్ కిషన్ మరియు సిజిఆర్ఎఫ్ ఫోర్త్ మెంబర్ మర్రిపల్లి రాజా గౌడ్ పాల్గొంటారు. ఆయా సబ్ స్టేషన్ల పరిధిలోని రైతులు గృవినియోదారులు విద్యుత్ వినియోదారులు పరిష్కార వేదికకు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని వారు కోరారు.

## పూజారి అదృశ్యం.. కేసు నమోదు

**చట్టం కామారెడ్డి ప్రతినిధి :** ఎల్లంపేట గ్రామంలో సేవాలాల్మ హారాజ్, జగదాంబ మాత ఆలయంలో పూజారిగా పనిచేస్తున్న మాలోత్ రాజు (60) అదృష్టమైనట్లు అతని కొడుకు భాస్కర్ ఇచ్చిన దరఖాస్తు మేరకు కేసు నమోదు చేసినట్లు మాచారెడ్డి ఎస్ఐ అనిల్ తెలిపారు. మార్చి 31న మహారాష్ట్ర పౌరా దేవి దైవ దర్శనానికి వెళ్లి తిరిగి రాలేదు. ఈనెల 2న పౌర దేవి నుంచి బస్సులో ఆదిలాబాద్ కు చేరుకున్నాడు. అదే రోజు రాత్రి 9 గంటలకు కృష్ణ ఎక్స్ ప్రెస్ ట్రైన్ ద్వారా కామారెడ్డి కి వెళ్తున్నట్టు ఫోన్ లో తెలిపాడు. కానీ తను కామారెడ్డికి రాలేదు. తేదీ 3న మధ్యాహ్నం రెండు గంటల తర్వాత తన మొబైల్ కలవలేదు. పూజారి రాజు ఆచూకీ తెలిస్తే మాచారెడ్డి పోలీస్ స్టేషన్ లో సమాచారం అందించాలని కోరారు

## బందారం కథలలో తెలంగాణ జీవితం

- **సాహిత్యం మానవ సంబంధాలను మరవద్దు**
- **సిద్ధారెడ్డి సాహిత్యం రైతు సంతకం**
- **గ్రామం ఆయన బలం**
- **బందారం కథలు పుస్తకావిష్కరణ సభలో పత్రిక పూర్వ సంపాదకులు కే. శ్రీనివాస్**




**చట్టం సిద్దిపేట ప్రతినిధి :** నందిని సిద్ధారెడ్డి కథలలో తెలంగాణ జీవితం ఉన్నదని పత్రిక పూర్వ సంపాదకులు , ప్రముఖ సాహిత్య విమర్శకులు కే. శ్రీనివాస్ అన్నారు . సిద్దిపేట ప్రెస్ క్లబ్లో మంగళవారం సాయంత్రం సిద్ధారెడ్డి "బందారం కథలు" పుస్తకావిష్కరణ సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత రెండు దశాబ్దాల నుంచి తెలంగాణ కథ సాహిత్యం వెనుకబడిపోయిందన్నారు. గ్రామీణ ప్రాంతాల నుంచి కథలు వస్తే పల్లె బతుకుల గుండె ఆవిష్కరణ అవుతుందన్నారు. సిద్ధారెడ్డి పీడిత పక్షపాతి అన్నారు. సాహిత్యంలో మానవీయ సంబంధాలు ఉండాలని చెప్పారు. ఈ పుస్తకం ద్వారా సాహిత్య చరిత్రలో బందారం గ్రామం నిలబడుతుందన్నారు. పల్లె జీవితాల్లో జీవన వైరుధ్యాలను ఈ పుస్తకము చక్కగా ఆవిష్కరించినట్లు చెప్పారు. ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్ మాట్లాడుతూ తెలుగు సాహిత్యానికి వ్యవసాయ జీవితాన్ని సిద్ధారెడ్డి అద్భుతంగా అద్దాడని చెప్పారు. ఆయన సాహిత్యంలో రైతు సంతకం కనిపిస్తుందన్నారు. గ్రామీణ జీవితమే ఆయన బలమని తెలిపారు. తల్లి వేరు బంధారాన్ని ఆయన ఎక్కడ మరువ లేదన్నారు. ఆయన సాహిత్యంలో పల్లె మూలాలు స్పష్టంగా ఉంటాయని తెలిపారు. రచయిత, తెలంగాణ సాహిత్య అకాడమీ తొలి అధ్యక్షుడు నందిని సిద్ధారెడ్డి మాట్లాడుతూ పల్లె జీవితాల తండా తన సాహిత్యానికి దిక్సూచి అని చెప్పారు. సభలో మరసం అధ్యక్షులు రంగాచారి, ప్రముఖ కవులు పొన్నాల బాలయ్య, తైదల అంజయ్య , సిద్దంకి యాదగిరి లు మాట్లాడుతూ సిద్ధారెడ్డి బందారం కథలలో తెలంగాణ చరిత్ర ఇమిడిపోయింది అన్నారు. యువ సాహిత్య కారులకు ఈ పుస్తకం చక్కటి ప్రేరణ అన్నారు. సభలో తెలంగాణ నలుమూలల నుంచి వచ్చిన కవులు, రచయితలు తదితరులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగాన్ని విమర్శిస్తే సహించేదే లేదు



**చట్టం తానూర్ :** కుప్టి, కళ్యాణి, మొగిలి, కోలూరు, ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే గడ్డి గారి విట్టల్ రెడ్డి మంగళవారం రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి గారు పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ , ఏఐసీసీ తెలంగాణ రాష్ట్ర ఇన్చార్జి మీనాక్షి నటరాజెన్ ఉమ్మడి ఆదిలాబాద్ ఇంచార్జ్ మంత్రి సీతక్క, మాజీ ఎమ్మెల్యే నారాయణరావు పటేల్ మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి ఆదేశాల మేరకు సోమవారం తానూర్ మండలంలోని కుప్టి, కళ్యాణి, మొగిలి, కోలూరు, ఆయా గ్రామాల్లో ఏర్పాటుచేసిన జై బాపూ జై భీమ్ జై. సంవిధాన్ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే గడ్డి గారి విట్టల్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని జై బాపూ జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్రం కోసం పోరాడిన బాపూజీ, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యొక్క ఆస్తిత్వాన్ని వారి కృషిని గుర్తు చేశారు. వారు రాజ్యాంగంలో ప్రతి ఒక్క పౌరుడికి సమానత్వం అధికారం మరియు అన్ని విధాలుగా జీవించే స్వచ్ఛ కల్పించాలని పేర్కొన్నారు. దానికి అనుగుణంగా భారత రాజ్యాంగాన్ని సమర్థించారు. కేంద్రంలోని బిజెపి పార్టీ రాజ్యాంగానికి విరుద్ధంగా పనిచేస్తుందని విమర్శించారు. ప్రతి కార్యకర్త సైనికుల పని చేయాలని సమాజంలో సమానత్వం పౌరుల హక్కుల, పరిరక్షణ కోసం బాపూజీ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చూపి న పథకం అనుసరించాలని పిలుపునిచ్చారు. పేద ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం మానేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని చెప్పారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ సాగర్ బాయి రాజన్న, జై బాపూ జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమం మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ సాగర్ బాయి రాజన్న, మాజీ కోఆప్షన్ సభ్యులు గోవిందరావు పటేల్, మాజీ ఎంపీపీ చంద్రకాంత్ యాదవ్, తానూరు మండల అధ్యక్షులు హున్గుందే పుండలిక్ పటేల్, మాజీ సర్పంచ్ మధు పటేల్, మాజీ ఎంపీటీసీ పోశెట్టి, మౌలా ఖాన్, యూత్ కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మాజీ ఎంపీటీసీ . నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతీ ఒక్కరికీ ఉచిత 5 కిలోల సన్నబియ్యం అందజేస్తున్న మోదీ ప్రభుత్వం



**చట్టం రామగుండం:** బిజెపి రామగుండం నియోజకవర్గ ఇంచార్జీ కందుల సంధ్యారాణి , అంతర్గాం మండల బిజెపి అధ్యక్షులు బోకుంటి సుభాష్ ఆధ్వర్యంలో మండలంలోని పలు గ్రామాల్లో ఉన్న రేషన్ షాప్ దుకాణాలను సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పేదల సంక్షేమం పట్ల ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తీసుకుంటున్న చర్యలు ప్రశంసనీయమని అన్నారు. ముఖ్యంగా ప్రధాన్ మంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన పథకం ద్వారా ప్రతి పేద కుటుంబానికి ఉచితంగా సన్న బియ్యం అందించబడుతోందని, ఇది సామాజిక సమానత్వానికి ప్రధాన ఉదాహరణ అని పేర్కొన్నారు. దీని ఫలితంగా ప్రతీ పేదవానికి ఆహార భద్రత లభించిందన్నారు. పథకం ద్వారా లబ్ధి పొందుతున్న ప్రతి పేద కుటుంబానికి ఈ సమాచారం సులభంగా అందాలంటే, ప్రధానమంత్రి మోదీ చిత్ర పటాన్ని ప్రతి రేషన్ షాపు వద్ద ఏర్పాటు చేయాలని డీలర్లను ఆమె డిమాండ్ చేశారు. కరోనా కష్టకాలం నుండి ఉచిత బియ్యం అందజేస్తున్న మోడీ చిత్రపటాన్ని రేషన్ షాపు ముందు ఉంచాలని, కేంద్ర ప్రభుత్వం అందజేస్తున్న ఉచిత 5కిలోల బియ్యానికి ఒక్క కిలో బియ్యాన్ని కలిపి ఒక్కొక్కరికి 6 కిలోల బియ్యాన్ని అందజేస్తూ... మొత్తం రాష్ట్ర ప్రభుత్వమే ఉచిత సన్న బియ్యం అందజేస్తుందని ఇక్కడి కాంగ్రెస్ నాయకులు ప్రచారం చెయ్యడం విడ్డూరంగా ఉందన్నారు. అలాగే, కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించేందుకు గ్రామస్థాయిలో బిజెపి కార్యకర్తలు ప్రజల్లోకి వెళ్లాలని, వారికి వివరణాత్మకంగా తెలియజేయాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు బాలసాని సత్యం గౌడ్,మాడ అనిల్ రెడ్డి, గుడి శంకర్ రెడ్డి, బాధవత్ అనిల్ నాయక్, మాడ ప్రభాకర్ రెడ్డి,మట్ట విష్ణు రెడ్డి, ఆవుల విజయ్ పాల్, పసుల రాజశేఖర్ రెడ్డి, అలకుంట మల్లేష్ తదితరులు పాల్గొన్నారు...

## కోల్ మైన్స్ రిటైర్డ్ ఉద్యోగులకు ఫించన్ పెరిగే వరకు పోరాడుతా



**చట్టం రామగుండం :** దేశ వ్యాప్తంగా సింగరేణితో పాటు కోల్ ఇండియా పరిధిలోని బొగ్గు గనుల్లో సుధీర్ఘ కాలం కష్టించి పనిచేసి రిటైర్డ్ అయిన ఉద్యోగులకు చాలీచాలని ఫించన్ అందిస్తున్నారని, వారికి ఫించన్ పెంపుదల చేసే వరకు పోరాడుతానని పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ తెలిపారు. బొగ్గు గని కార్మికులకు వస్తున్న తక్కువ ఫించన్ ను పెంచాలని కోరుతూ లోక్ సభలో జీరో అవర్ లో ఈ అంశాన్ని ఎంపీ అత్యవసర సమస్యగా ప్రస్తావనకు తీసుకువచ్చారు. 1989లో అప్పటి కేంద్ర మంత్రి, కాకా వెంకటస్వామి బొగ్గు గని కార్మికులకు ఫించన్ సౌకర్యాన్ని తీసుకువచ్చారని, అప్పటి నుంచి ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి ఫించన్ పెంపుదల చేయాలని నిబంధనలున్నా వాటి గురించి పట్టించుకోవడం లేదని ఎంపీ ఆవేదన వ్యక్తం చేశారు. ఇందుకు కేంద్ర బొగ్గు గనుల శాఖ సహాయ మంత్రి సతీష్ చంద్ర దూబే స్పందిస్తూ బొగ్గు గని కార్మికులకు సంబంధించిన ఫించన్ స్కీమ్ ను ప్రతి మూడు సంవత్సరాలకు ఒక సారి సమీక్ష చేయాలని నిబంధనలున్నాయని అంగీకరించారు. అయితే 1989లో ఈ స్కీమ్ ప్రారంభమైన నాటి నుంచి ఇప్పటి వరకు ఫించన్ సవరణ జరగలేదని స్పష్టం చేశారు. కోల్మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ కు 2031-32 నాటికి రూ.47,961 కోట్ల లోటు ఉండబోతుందని మంత్రి పేర్కొన్నారు. కాగా ఈ ఫించన్ లోటు సమస్యను పరిష్కరించడానికి, రిటైర్డ్ కార్మికులకు న్యాయమైన ఫించన్ అందించడానికి ఏ విధమైన చర్యలు తీసుకుంటున్నారని ఎంపీ గడ్డం వంశీకృష్ణ కేంద్ర మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. సింగరేణి అభివృద్ధికి తమ జీవితాలను అంకితం చేసిన రిటైర్డ్ ఉద్యోగులకు న్యాయం జరిగే వరకు విశ్రమించకుండా పోరాడుతానని ఎంపీ తెలిపారు.

## పోల్కంపేట్ లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



**చట్టం న్యూస్ లింగంపేట్ :** లింగంపేట్ మండలంలోని పోల్కంపేట గ్రామంలో బుధవారం పిఎసిఎస్ శెట్టిపల్లి సంగారెడ్డి ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరుగాలం కష్టపడి పండించిన రైతన్నలకు మంచి మద్దతు ధర అందించాలనే ఉద్దేశంతోనే ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తుందని అన్నారు. ధాన్యాన్ని దళారులకు అమ్మి మోసపోవద్దని రైతులకు సూచించారు. ఏ గ్రేడ్ ధాన్యానికి 2320/, అలాగే బి గ్రేడ్ ధాన్యానికి 2300 / మద్దతు ధర ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. అమ్మిన ధాన్యానికి సంబంధించిన అన్ని ధ్రుపత్రాలు సకాలంలో అందిస్తే ధాన్యం డబ్బులు నేరుగా రైతుల ఖాతాలోనే జమ చేయడం జరుగుతుందన్నారు. కొనుగోలు కేంద్రం వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా త్రాగు నీటి వసతి, నీడ వసతి, అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయాలని సెంటర్ నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ బండారెడ్డి కృష్ణారెడ్డి గారి సంజీవరెడ్డి, NDCCB లింగంపేట్ బ్యాంకు మేనేజర్ కుమారస్వామి, గ్రామపంచాయతీ కార్యదర్శి మహమ్మద్ అశ్వఖ్, సొసైటీ డైరెక్టర్లు సత్యనారాయణ, రాందాస్, కవిత ఆగమయ్య, ఫీల్డ్ ఆఫిసర్ రాకేష్, సిబ్బంది సత్యప్రసాద్, ఏ ఈ ఓ రాకేష్, సొసైటీ సిఈవో శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు అజయ్ గౌడ్,శివయ్య రైతులు రవీందర్ గౌడ్, రమేష్, పిర్యా, రమేష్, భీమయ్య, రాజు, భాగయ్య, మోహన్ గౌడ్, కొనుగోలు కేంద్రం నిర్వహకుడు నరేష్ తదితరులు పాల్గొన్నారు

## ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ కి అభినందనలు – TGGENCO ఉద్యోగులు



**చట్టం రామగుండం :** స్థానిక గాంధీనగర్లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో TGGENCO (తెలంగాణ రాష్ట్ర విద్యుత్ ఉత్పత్తి సంస్థ) ఉద్యోగులు రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు రామగుండంలో 800 మెగావాట్ల కొత్త విద్యుత్ కేంద్రాన్ని స్థాపించేందుకు తీసుకున్న చొరవకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ ప్రాజెక్టు రామగుండం ప్రాంత అభివృద్ధికి, రాష్ట్రానికి అవసరమైన విద్యుత్ అవసరాలను తీర్చేందుకు ఎంతో మేలు చేస్తుందని ఉద్యోగులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో TGGENCOలో పనిచేస్తున్న పలువురు సీనియర్ ఇంజినీర్లు, సిబ్బంది, యూనియన్ ప్రతినిధులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధికి విద్యుత్ అవసరం ఎంతగానో ఉంది. రామగుండంలో ఈ ప్రాజెక్టు ద్వారా స్థానికులకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయి, అలాగే విద్యుత్ రంగంలో నూతన మైలురాయి అవుతుంది. విద్యుత్ కేంద్ర స్థాపనకు కృషి చేసిన ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క, మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు కి రామగుండం ప్రజల పక్షాన కృతజ్ఞతలు అని తెలిపారు. ఇంత పెద్ద ప్రాజెక్టును రామగుండంలో ఏర్పాటు చేయడంపై స్థానికులు సంతోషం వ్యక్తం చేశారు. శాశ్వతంగా విద్యుత్ సమస్యలకు ఇది పరిష్కారం కావచ్చని అభిప్రాయపడ్డారు.

చట్టం
సంపూర్ణ స్వతంత్ర దినపత్రిక
CHATTAM NEWS
@ChattamTV
బుధవారం
09.04.2025


# ప్రకృతి ద్వారా పరమాత్మ సందేశాలు



**భూమి:** గుండెలో గుచ్చినను భరించి ప్రతిఫలంగా పంటలను, పుష్ప ఫలవృక్షాలను, ప్రసాదిస్తూ, అలానే, మలమూత్రాలను విసర్జించినను, త్రొక్కివేస్తున్నను, ఎంతో నష్టం కష్టం కల్గిస్తున్నను క్షమత్వంతో సహనంగా ఉండడం ద్వారా క్షమత్వమును, ఓర్పునూ, భూతదయను కల్గివుండాలన్న సందేశం "భూమి"ది.*

**ఆకాశం:** వచ్చి పోయే మేఘాల వలన మలినపడకుండా, సూర్యచంద్రులు, నక్షత్రాలు, వాయువు తనతో ఉన్నా, వాటితో ఎలాంటి సంగత్వం ఏర్పరుచుకోకుండా, నిర్మలంగా ఉండడం ద్వారా మానవుడు కూడా వచ్చే పోయే ఆలోచనలతో అంతఃకరణమును మలిన పరుచుకోకుండా స్వచ్ఛంగా ఉండాలని, ఎన్ని బంధాల మధ్య ఉన్నా వాటితో సంగత్వం కల్గియుండక నిర్మలంగా వుండాలన్న సందేశం "ఆకాశము"ది.*

**సూర్యుడు:** ఒక చిన్న మడుగైనా, పిల్ల కాలువైనా, నదైనా, మహాసముద్రమైనా అన్నింటిలో ఒకేలా ప్రతిబింబిస్తూ, అలానే, నీళ్ళ కుండలలో ప్రతిబింబించి అనేక సూర్యులుగా కన్పించడం ద్వారా మానవుడు సమత్వదృష్టి కల్గియుండాలని, అలానే పరమాత్మ ఒక్కడే అయినా అనేక శరీరములయందు ఆత్మగా గోచరిస్తాడన్న జ్ఞాన సందేశము "సూర్యుడు"ది.*

**చంద్రుడు:** వెలుగు చీకటిలతో వృద్ధిక్షయాలను పొందడం ద్వారా జీవితంలో సుఖదుఃఖాలు సహజమనే సందేశం "చంద్రుని"ది.

**నీరు:** ఎటువంటి మలినాలైనను వాటిని శుద్ధిచేసి తాజాదనమును, నిగారింపును తీసుకురావడం ద్వారా మానవుడు కూడా మనోమాలిన్యాలను తొలగించుకొని శుద్ధత్వము కల్గియుండాలన్న సందేశం "నీటి"ది.*

**అగ్ని:** స్థూల మాలిన్యాలని హరింపజేసి, ప్రకాశిస్తూ, కారణ రూపాన్ని విడిచిపెట్టడం ద్వారా మానవుడు కూడా కర్మపాశాలను హరింపజేసుకొని భక్తిజ్ఞానంలతో ప్రకాశించాలన్న సందేశం "అగ్ని"ది.*

**గాలి:** అన్నిచోట్ల తిరిగినను, అన్నింటిని స్పృశించినను అన్నింటిని ఎక్కడికక్కడే విడిచిపెట్టేస్తూ, అంతటా ఉన్ననూ ఏదీ అంటించుకోకుండా స్వచ్ఛంగా ఉంటూ, అలానే తను ఉన్నచోట వాతావరణమును చల్లగా, ఉల్లాసంగా ఆహ్లాదంగా మార్చుతూ, అందరిలో జీవాన్ని నింపడం ద్వారా మానవుడు కూడా అహంకార రహితంగా ఏదీ అంటించుకోకుండా తామరాకుపై నీటిబొట్టులా నిస్సంగుడై జీవించాలని, అలానే ఉన్నచోట అందరిని ఆనందంగా వుంచుతూ, ఉల్లాసంగా జీవించాలనే సందేశం "గాలి"ది.*

**నది:** తాను ఎక్కడ యున్నదో పట్టించుకోక పర్వతమైన, లోయైనా, వంకలైనా, డొంకలైనా, రాళ్ళరప్పల సందులైనా ఏమాత్రం తేడా లేకుండా ప్రవహిస్తూ, తనకి మూలమైన సముద్రాన్ని చేరేంతవరకు ప్రయాణిస్తూనే వుంటూ, పత్రపుష్పాదులు, చెక్కముక్కలు, చెత్తాచెదారములు, చిరు చిరు ప్రాణులు ప్రవాహంలో తనతోపాటు తీసుకువెళ్తూ, తనలో పాలుపోసినా, చెత్తను పడేసిన సముద్రంలో కలిసేంతవరకు ప్రవహించడమనే తన సహజలక్షణమును వదలకపోవడం ద్వారా మానవ జీవితం కూడా పరవళ్ళుతో ప్రవహించే తన లాంటిదేనని, ఎన్ని అడ్డులు ఉన్నా వాటిని పట్టించుకోక గమ్యం చేరేంతవరకు గమనమును సాగించాలన్న సందేశం "నది"ది.*

**సముద్రం:** అలుపు లేకుండా తీరాన్ని తాకాలని ప్రయత్నించే అలలు ద్వారా, మరియు ఎన్ని నదులు తనలో ప్రవేశించుచున్ననూ పొంగిపోర్లిపోకుండా, అలానే నదులు తనలో చేరక ఎండిపోయినను తాను వట్టిపోకుండ ఉండడం ద్వారా ఎన్ని సంపదలు తనని చేరుతున్న పొంగిపోక, అలానే ఏ సంపదలు చేరకపోయినా కృంగిపోకుండా హెచ్చుతగ్గుల స్థితి యందు స్థితప్రజ్ఞతో గంభీరుడై, అనుకున్నది సాదించాలనే పట్టుదలతో మానవుడు ఉండాలన్నది "సముద్ర" సందేశం.*

**పక్షులు:** కిలకిలారావాలతో ప్రతిక్షణం ఆనందంగా హాయిగా స్వేచ్ఛగా పరిపూర్ణంగా జీవించడం ద్వారా మానవుడు కూడా ప్రకృతి లోనే ఉంటూ, ఆనందంగా పరిపూర్ణంగా జీవించాలన్న సందేశం "పక్షుల"ది.

**చెట్టు:** తన చెంతకు ఎవరొచ్చినా తరతమ భేదం లేకుండా, హెచ్చుతగ్గుల భేదం లేకుండా వచ్చింది పశుపక్షాదులా, మానవులా అన్న తారతమ్యం లేకుండా నీడను, పండ్లను ఇవ్వడం ద్వారా మానవుడు నిస్వార్ధ సేవాపరుడై ఎలా ఉండాలన్న సందేశం "చెట్టు"ది.

మొక్కపై అలరారుతూ అందంగా వికసించి, తన దగ్గరకు వచ్చిన వాళ్ళందరికీ పరిమళాన్ని ఇచ్చి ఆనందమును కల్గిస్తూ, వాడిపోయక హాయిగా రాలిపోతూ సరళంగా ఉండడం ద్వారా మానవుడు కూడా అంత ఆదర్శంగానే సరళంగా జ్ఞానవంతంగా జీవించాలన్న సందేశాన్నిస్తుంది "పువ్వు".*

కానీ, మానవుడు వీటిని ఎంతవరకు గుర్తిస్తున్నాడు? అన్నీ కాకపోయినా ఇందులో ఒకటైనా జీవితాంతం ఆచరిస్తే చాలని పెద్దల వాక్కు.ప్రకృతి ద్వారా పరమాత్మ సందేశాలు

**కామిడి సతీష్ రెడ్డి భూపాల్ పల్లి జిల్లా**
**9848445134**

# పరామర్శ



**చట్టం/పరకాల :** పరకాల మున్సిపల్ సీతారాంపురం పరిధిలో 7 వ వార్డు మాజీ కౌన్సిలర్ పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు నల్లెల్ల అనిల్ కుమార్ తండ్రి కీ,,శే నల్లెల్ల ఐలయ్య అనారోగ్యంతో మరణించగా వారి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చిన పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు మున్సిపల్ మాజీ చైర్మన్ సోదా రామకృష్ణ వారితో పాటు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొయ్యడ శ్రీనివాస్, సమన్వయ కమిటీ సభ్యులు మున్సిపల్ మాజీ కౌన్సిలర్స్ పసుల రమేష్, ఏకు రాజు, వార్డు అధ్యక్షులు లడే శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ



**చట్టం, ముస్తాబాద్ :** మండలంలోని వివిధ గ్రామాలలో లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమం ఎమ్మార్వో అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఇట్టి కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు 141 కి గాను ఒక కోటి 41 లక్షఅనగా 1,41,16356/ చెక్కులను అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ తలారి రాణి నరసయ్య ఎమ్మార్వో సురేష్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏళ్ళ బాల్రెడ్డి, పట్టణ అధ్యక్షులు గజ్జల రాజు వైస్ చైర్మన్ రామ్ రెడ్డి మాజీ సర్పంచ్ కలకొండ కిషన్ రావు మాజీ ఎంపీటీసీలు సర్పంచులు కాంగ్రెస్ పార్టీ గ్రామాల అధ్యక్షులు మండల జిల్లా నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కోరుట్లలో కన్నుల పండుగగా వీర హనుమాన్ విజయ యాత్ర



**చట్టం కోరుట్ల :** జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలో విశ్వహిందు పరిషత్, భజరంగ్ దళ్ ఆధ్వర్యంలో జరిగిన వీర హనుమాన్ విజయయాత్రలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోరుట్ల నియోజకవర్గ నాయకులు సురభి నవీన్ కుమార్ జెండా ఊపి యాత్రను ప్రారంభించారు. ఆయన తోపాటు బీజేపీ ముఖ్య నాయకులు వివిధ హోదాల పాదాధికారులు, భజరంగ్ దళ్, బీజేవైఎం, ఏబివిపీ, సనాతన ధర్మ పరిరక్షణ సమితి ముఖ్య నాయకులు, కార్యకర్తలు, హనుమాన్ దీక్ష స్వాములు, పట్టణంలోని హిందూ జన వాహిని తండోపతండాలుగా తరలి వచ్చి అధిక సంఖ్యలో పాల్గొని వీర హనుమాన్ విజయ యాత్రను విజయవంతం చేశారు.

# కల్తీకల్లు వల్ల అస్వస్థకు గురైన బాధితులను పరామర్శించిన బిజెపి నాయకులు



**చట్టం నస్రుల్లాబాద్ :** కల్తీ కళ్ళతో అస్వస్థకు గురై ఆస్పత్రి పాలైన సంఘటన కామారెడ్డి జిల్లా నసురుల్లాబాద్ బీర్కూర్ మండలంలో కల్తీ కళ్ళు వల్ల ఆస్పత్రికి పాలైన బాధితులను మంగళవారం రోజు, బిజెపి నాయకులు కామారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు పైడిమల్ లక్ష్మీనారాయణ పరమర్శించారు, అనంతరం, వారు మాట్లాడుతూ, కల్తీ కళ్ళు తయారు చేసి ప్రజల ప్రాణాలకు కారకులైన ఎంతటి వారైనా వారిపై సంబంధిత అధికారులు వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వారితో పాటు నసురుల్లాబాద్ మండల బిజెపి అధ్యక్షుడు సున్నం సాయిలు, జిల్లా కౌన్సిలర్ నెంబర్ శ్రీనివాస్ రెడ్డి, కిసాన్ మోర్చా అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, సాయి రెడ్డి పాశం భాస్కర్ రెడ్డి, బిజెపి నాయకులు, కల్తీ కళ్ళు వల్ల బారిన పడ్డవారిని పరామర్శించారు.

# మహిళ హత్య కేసులో నిందితుడి అరెస్ట్

**చట్టం కామారెడ్డి ప్రతినిధి :** గాంధారి మండలం మేడిపల్లి అటవీ ప్రాంతంలో సోమవారం జరిగిన అమీనా బేగం హత్య కేసులో నిందితుడిని అరెస్టు చేసినట్లు సదాశివ నగర్ సీఐ సంతోష్ కుమార్ తెలిపారు. పోలీసుల వివరాల ప్రకారం.. చందానగర్ తండా కి చెందిన కేతావత్ ఫిరాజి (28) మేడిపల్లి శివారులో తిరుగుతుండగా గాంధారి పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పోలీస్ స్టేషన్ కు తీసుకువచ్చి విచారించగా చేసిన నేరం ఒప్పుకోవడంతో పాటు అమీనా బేగం ను కొట్టి చంపిన కర్రను ఫిరాజి వద్ద నుండి స్వాధీనపరచుకొని నిందితుడిని జుడిషియల్ రిమాండ్ కు పంపినట్లు సీఐ సంతోష్ కుమార్ తెలిపారు.

# సమ్మర్ క్యాంపులను విజయవంతం చేయాలి

- **హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**




**చట్టం/హనుమకొండ :** మే మాసంలో జిల్లా క్రీడా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించనున్న సమ్మర్ కోచింగ్ క్యాంపులను విజయవంతం చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య తెలిపారు. మంగళవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో జిల్లాలో వేసవి క్రీడా శిక్షణ శిబిరాల నిర్వహణపై సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మే 1 నుండి 31వ తేదీ వరకు పలు క్రీడాంశాలలో వేసవి క్రీడా శిక్షణ శిబిరాలను నిర్వహించేందుకు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈనెల 9 నుండి 25 వరకు నగరంలోని ఔత్సాహిక క్రీడాకారులు తమ పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. వేసవి క్రీడా శిక్షణ శిబిరాలలో పాల్గొనే క్రీడాకారుల సంఖ్య ప్రతి ఏటా పెరుగుతుందని, అందుకు తగిన విధంగా అన్ని విభాగాలకు చెందిన జిల్లా అధికారులు తగు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ప్రత్యేకించి విద్యాశాఖ, మున్సిపల్, వైద్య ఆరోగ్యశాఖ అధికారులు జిల్లా క్రీడా శాఖతో సమన్వయం చేసుకోవాలన్నారు. ఈ క్యాంపులో పాల్గొనే క్రీడాకారులకు దాతల సహకారంతో పాలు, గుడ్లులాంటి అల్పాహారం అందించాలని సూచించారు. క్రీడాకారుల స్పందనకు అనుగుణంగా నగరంలోనే వివిధ ప్రాంతాల్లో క్యాంపులు నిర్వహించనున్నట్లు చెప్పారు. వేసవి క్రీడా శిక్షణ శిబిరంలో ప్రతిభకు మెరుగులు దిద్దుకుని రాష్ట్ర, జాతీయస్థాయిలో రాణించే విధంగా తీర్చిదిద్దాలన్నారు. 22 క్రీడాంశాలలో శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలపారు. వేసవి క్రీడా శిక్షణ శిబిరాలలో ఎక్కువ మంది విద్యార్థులు, యువత పాల్గొనేలా కృషి చేయాలని ప్రభుత్వ , ప్రైవేటు పాఠశాలలు క్రీడా సంఘాల బాధ్యులను కోరారు. హనుమకొండ జిల్లాలో వేసవి క్రీడా శిక్షణ శిబిరాలను విద్యార్థులు యువత సద్వినియోగం చేసుకునే విధంగా అధికారులు ఏర్పాటు చేయాలని ఉమ్మడి వరంగల్ జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎండి అజీజ్ ఖాన్ కోరారు. వేసవి క్రీడా శిక్షణ శిబిరాలలో క్రీడాకారులను పాల్గొనేలా చేయడంలో వ్యాయామ శిక్షకుల పాత్ర కీలకమన్నారు. వేసవి క్రీడా శిక్షణ శిబిరాలలో పాల్గొన్న అనేక మంది క్రీడాకారులు రాష్ట్ర , జాతీయస్థాయి పోటీలలో బంగారు, తదితర పతకాలను సాధించారని పేర్కొన్నారు. జెఎన్ఎస్ అభివృద్ధికి కలెక్టర్ ఎంతో కృషి చేశారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం వేసవి క్రీడా శిక్షణా శిబిరాలను నిర్వహిస్తుందని, స్వయంగా క్రీడాకారుడైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్రీడలను ప్రోత్సహిస్తున్నారని అన్నారు. క్రీడాకారుల్లో దాగిన ప్రతిభను వెలికి తీసేందుకు వేసవి క్రీడా శిక్షణా శిబిరాలు దోహదపడతాయని అన్నారు. జిల్లాలో వేసవి క్రీడా శిక్షణ శిబిరాల నిర్వహించేలా ప్రణాళిక చేసినందుకు జిల్లా కలెక్టర్ కు అభినందనలు తెలియజేశారు. జిల్లా క్రీడలు యువజన శాఖ అధికారి గుగులోతు అశోక్ కుమార్ మాట్లాడుతూ 30 రోజులపాటు నిర్వహించే ఈ వేసవి క్రీడా శిక్షణ శిబిరాలలో నాలుగో తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు చదువుతున్న విద్యార్థులు పాల్గొంటారని పేర్కొన్నారు. అథ్లెటిక్స్, జిమ్నాస్టిక్స్, హ్యాండ్ బాల్, బ్యాడ్మింటన్, వాలీబాల్, బాస్కెట్ బాల్, రెజ్లింగ్, కబడ్డీ, క్రికెట్, లాన్ టెన్నీస్, సాఫ్ట్ బాల్, హాకీ, ఖోఖో, బాల్ బ్యాడ్మింటన్, తదితర క్రీడాంశాలలో వేసవి క్రీడా శిక్షణ శిబిరాలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈనెల 25వ తేదీలోగా హనుమకొండ జేఎన్ఎస్ స్టేడియంలోని కార్యాలయంలో క్రీడాంశాలలో పాల్గొనదలచిన క్రీడాకారులు, విద్యార్థులు తమ దరఖాస్తులను అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వై వి గణేష్, డీఈఓ వాసంతి, సీఎంహెచ్వో డాక్టర్ రాజారెడ్డి, తెలంగాణ రాష్ట్ర హ్యాండ్ బాల్, రెజ్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శులు శ్యామల పవన్ కుమార్, మహమ్మద్ కరీం , వివిధ క్రీడా సంఘాల బాధ్యులు పింగిలి రమేష్ రెడ్డి, తోట శ్యాం ప్రసాద్, శ్రీనివాస్ రెడ్డి సహా వివిధ క్రీడా సంఘాల బాధ్యులు , ఎస్జీఎఫ్ సెక్రటరీ దస్రు నాయక్ , పిఈటి అసోసియేషన్ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సంఘాలకు కాంగ్రెస్ పార్టీ పెద్దపీట

- **మండలంలో కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన AMC చైర్మన్ రజిత వెంకటరామిరెడ్డి**

**చట్టం న్యూస్ లింగంపేట్ :** తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో గల కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేసిందని ఎల్లారెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత వెంకటరామిరెడ్డి అన్నారు. మంగళవారం లింగంపేట మండలంలోని లింగంపేట్, శెట్టిపల్లి, ఐలాపూర్, బాణాపూర్, కోర్పోల్, ఎక్క పల్లి,తాండ భవానిపేట్, తదితర గ్రామాలలో మండల మహిళ సమైక్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను టెంకాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలను ఆర్థికంగా ఎదుగుదలతో పాటు కోటీశ్వరులను చేయాలని పురుషులతో వ్యాపారంగంలో పోటీ పడాలని ఉద్దేశంతో కొనుగోలు కేంద్రాల బాధ్యతను అప్పగించిందన్నారు. సక్రమంగా పనిచేసుకొని సంఘాలు బలోపేతనము కావాలని ఆమె సూచించారు. ఈ సంవత్సరం కొనుగోలు కేంద్రాలు మహిళలకు ఇవ్వడం జరిగిందన్నారు. మహిళా సంఘాలు బలోపేతం కోసం కృషి చేయాలని దళారులకు ఎలాంటి తావు లేకుండా చూడాలని మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత వెంకటరామిరెడ్డి అన్నారు. మహిళా సాధరికత సాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి సురేందర్, ఐకెపి ఏపిఎం శ్రీనివాస్, ఎంపీడీవో నరేష్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బూర నారా గౌడ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ జొన్నల రాజు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు లక్ష్మీనారాయణ, గోపాల్, పూల్సింగ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మైనార్టీ సెల్ రఫీయొద్దీన్, మైనార్టీ మండల అధ్యక్షులు అఫ్రోజ్ , కాంగ్రెస్ నేతలు ఎల్లమయ్య మాజీ ఎంపిటిసి ఏదుల్, దురిశెట్టి అశోక్, బైరయ్య, మాజీ యూత్ అధ్యక్షులు సుప్పాల రాజు, సలీం, గులాం, ఐకెపి సంఘాల మహిళలు సీసీలు మెహర్ సప్న శ్రావణ్ గంగరాజు తదితరులు పాల్గొన్నారు.



# 8 ,28 ,41, డివిజన్లో నాలలో మట్టి తీయక పదేళ్లు గడుస్తున్నాయి

- **నాలలో మట్టి తీసినట్టు మున్సిపల్ అధికారులు మూడు నుండి ఐదు లక్షలు స్వాహా**
- **ఆ డివిజన్ వాసులను అడిగితే మొరపెట్టుకుంటూ ఆవేదన చెందుతున్నారు**
- **ప్రజా ప్రతినిధులు, అధికారులు పట్టించుకున్న దాఖలలు లేవు**



**చట్టం రామగుండం :** రామగుండం కార్పొరేషన్ పరిధిలోని ఎనిమిది 8 ,28,41 డివిజన్లో ఉన్న కాలనీ రోడ్లకు ఇరువైపులా తవ్విన నాలలలో మట్టి పూర్తిగా కూరుకుపోయి మురుగు వాసన వెదజల్లుతూ దోమలు ఈగలు అధికంగా తిరుగుతున్న విషయాలను ప్రజాప్రతినిధులకు కార్పొరేటర్లకు సంబంధిత అధికారులకు గొంతెత్తి అరిచి చెప్పిన ఎవరు పట్టించుకోవడం లేదంటూ ఆయా కాలనీల వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోడ్డుకి ఇరువైపులా ఉన్న నాలా కాలువల్లో కొత్తగా వేసినప్పుడు ధోనీలు వేసి నీరును ఆగకుండా చేసి నారు ఇలా కొంతకాలం సజావుగా జరిగింది అప్పుడప్పుడు ఆ నాలాలను మునిసిపల్ సిబ్బంది క్లీన్ చేశారు. తర్వాత ఏమైందో తెలియదు గానీ దాదాపు పది సంవత్సరాల నుండి ఈ మూడు డివిజన్లోని నాళాలను క్లీన్ చేయకపోవడంతో పూర్తిగా నిండిపోయి కింద ఉన్న ధోనీలు కనిపించకుండా పోయాయి. ఆ తరువాత వీటి వెంట నీరు వచ్చి నిలిచి మురుగు కాలువలుగా ఏర్పడి ఈగలకు దోమలకు నిలయంగా మారాయి. ఈ విషయాన్ని సంబంధిత కార్పొరేటర్లకు ఎన్నిసార్లు చెప్పినా ఏ ఒక్కనాడు వచ్చి చూడలేదు సిబ్బందిని పంపించలేదు కాలువలను క్లీన్ చేయించలేదు. కానీ ఇంటి పనులు కరెంటు పనులు ఇతర బిల్లుల విషయములో మాత్రం అధికారులు బెదిరిస్తూ వసూలు చేస్తున్నారు ఈ విషయాన్ని ఎవరికి చెప్పినా పట్టించుకోవడం లేదు. గత పదిహేనేళ్లుగా ఈ కంపు వాసనల కాలువల గురించి ఈగలు దోమల గురించి తాజా మాజీ ఎమ్మెల్యే కు చెప్పిన ప్రస్తుతం కొనసాగుతున్న ఎమ్మెల్యేకు చెప్పిన ఎవరిని పంపించలేదు వారు కూడా చూడలేదు.కానీ ఓట్లు అడగడానికి మాత్రం తమ అనుచరులను పంపించి నానా రకాలుగా బతిలాడి భామలాడి ఓట్లు వేయించుకున్నారు తప్ప మాకు ఎలాంటి పనులు చేయలేదంటూ ఆయా కాలినవాసులు ఆరోపిస్తున్నారు. ఈ విషయమై గంగానగర్ కాలనీ మహిళలను ప్రశ్నించగా వారు మాకు ఎవరు రాలేదు మట్టి కాలువలు మూసుకుపోయాయి దొంత కనిపించకుండా పోయాయ మున్సిపల్ ఆఫీసర్లను అధికారులను అడిగితే వాళ్ల రికార్డులు మాత్రం మూడు నుంచి ఐదు లక్షల రూపాయలు ఈ మూడు డివిజన్లో కాలువలు శుభ్రం చేయడం కోసం కేటాయించినట్లుగా రికార్డులలో ఉన్నాయంటూ వారు ఆరోపించారు. కాలనీలో కాలువలు మురుగువాసనతో కంపుకొడతా ఉంటే రికార్డులో మాత్రం పూర్తి చేసినట్టు లక్షల రూపాయల స్వాహా చేస్తున్న సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలంటూ గొంతెత్తి అరుస్తున్నారు. ఇప్పుడున్న శాసన సభ్యులు కూడా ఈ విషయంలో పట్టించుకోక పోవడం చాలా బాధాకరంగా ఉందంటూ వాళ్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రస్తుతం ఉన్న స్పెషల్ ఆఫీసర్ అలాగే కమిషనర్ ఈ విషయంలో సరైన ఎంక్వయిరీ పెట్టి న్యాయం చేయాలని ఈ మూడు డివిజన్లో కాలనీవాసులు కోరుతున్నారు.

# కల్తీ కళ్ళు తాగి అవస్థకు గురైన వారిని పరామర్శించిన పోచారం కాసుల



**చట్టం మోస్రా :** ఉమ్మడి నిజామాబాద్ జిల్లా బాన్సువాడ నియోజకవర్గంలో కల్తీ కల్లు తాగి అస్వస్థతకి గురై బాన్సువాడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి రాష్ట్ర ఆగ్రోస్ ఛైర్మెన్ కాసుల బాలరాజు పరామర్శించారు. ఏప్రిల్ 07 తేదీ సోమవారం రోజు నసురుల్లాబాద్, బీర్కూర్, బాన్సువాడ మండల పరిధిలోని కొన్ని గ్రామాల్లో కల్తీ కల్లు తాగి అస్వస్థతకి గురై బాన్సువాడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారిని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బాన్సువాడ సబ్ కలెక్టర్ శ్రీమతి కిరణ్మయి , ఆసుపత్రి సూపరింటెండెంట్ DR శ్రీమతి విజయలక్ష్మి, ఉమ్మడి బీర్కూర్ మండల మార్కెట్ కమిటీ అధ్యక్షురాలు దుర్గం శ్యామల, బాన్సువాడ నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, నాయకులు మరియు ఎక్సైజ్, రెవెన్యూ, పోలీసు అధికారులు మీడియా సమావేశంలో పోచారం మాట్లాడుతూ నసురుల్లాబాద్, బీర్కూర్, బాన్సువాడ మండల పరిధిలోని కొన్ని గ్రామాల్లో నిన్న కల్తీ కల్లు తాగి అస్వస్థతకి గురయ్యారు వారిని ఎక్సైజ్, రెవెన్యూ,పోలీసు అధికారులు మరియు స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకుల సహకారంతో బాన్సువాడ లోని ఏరియా ఆసుపత్రికి తరలించారు ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ DR శ్రీమతి విజయలక్ష్మి, సిబ్బంది వెంటనే స్పందించి మెరుగైన వైద్యం అందించారు. అస్వస్థతకు గురైన దాదాపు 60 మందికి ఎవరికి ప్రాణాపాయం లేదు, కొంత మంది క్షతగాత్రులను వైద్య అవసర నిమిత్తం నిజామాబాద్, కామారెడ్డి జిల్లా ఆసుపత్రులకు తరలించారు ఎటువంటి ఒత్తిడులకు లోనవ్వకుండా కల్తీ కల్లు తయారు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎక్సైజ్ శాఖ అధికారులకు ఆదేశించారు.

# రేణుక ఎల్లమ్మ కళ్యాణ మహోత్సవంలో ఎమ్మెల్యే ధన్ పాల్



**చట్టం నిజామాబాద్ ప్రతినిధి :** సంజీవయ్య కాలనీ శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయ గుడి కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ రేణుక ఎల్లమ్మ కల్యాణ మహోత్సవానికి ముఖ్యఅతిథిగా అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు 37 డివిజన్ వివిధ కులాల పెద్దలందరు కలిసి గట్టుగా ఎటువంటి తార తమ్యం లేకుండా ఆధిపరాశక్తి శ్రీ రేణుక ఎల్లమ్మ కళ్యాణం,పూజ, హోమం, నైవేద్యం, అన్నదానం కార్యక్రమాలను భక్తులందరితో కలిసి ఎంతో భక్తి శ్రద్దలతో నిర్వహించడం తెలంగాణ సంస్కృతికి అద్దంపట్టేల ఉందన్నారు. శ్రీ రేణుక ఎల్లమ్మ ఆశీస్సులతో ఇందూర్ నగర ప్రజలందరు సుఖసంతోషాలతో, అష్ట ఐశ్వర్యలతో, రైతులకు సకాలంలో వర్షాలు కురిసి రైతన్నలు అధిక పంటలు పండించాలని పిల్లజల్లా, గొడ్డు గోదా అన్నింటిని కాపాడాలని అమ్మవారిని వేడుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ముత్యాలు, కారిపేగుండజీ శ్రీనివాస్, మురళి, బొట్టు వెంకటేష్, బిజెపి మండల అధ్యక్షులు రాజు, సహదేవ్ ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉరి శిక్షే సరి



**హైదరాబాద్:** దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన దిల్‌సుఖ్‌నగర్ జంట పేలుళ్ల కేసులో తెలంగాణ హైకోర్టు కీలక తీర్పు వెలువరించింది. ఎన్ఐఏ కోర్టు విధించిన ఉరిశిక్షను రద్దు చేయాలంటూ ఐదుగురు దోషులు దాఖలు చేసిన అప్పీళ్లను ఉన్నత న్యాయస్థానం డిస్మిస్ చేసింది. ఎన్ఐఏ కోర్టు తీర్పును హైకోర్టు సమర్థించింది. 2013 ఫిబ్రవరి 21న దిల్‌సుఖ్‌నగర్‌లోని బస్టాపులో, మిర్చిపాయింట్ వద్ద జరిగిన జంట పేలుళ్లలో 18 మంది మృతి చెందగా, 131 మంది గాయపడ్డారు. ఈ కేసులో ప్రధాన నిందితుడు మహమ్మద్ రియాజ్ అలియాస్ రియాజ్ భత్కల్ పరారీలో ఉండగా, మిగిలిన ఐదుగురు నిందితులకు ఎన్ఐఏ కోర్టు ఉరిశిక్ష విధిస్తూ 2016 డిసెంబరు 13న తీర్పు వెలువరించింది.

**45 రోజుల పాటు సుదీర్ఘ విచారణ..**

ఉరిశిక్ష పడిన నిందితుల్లో అసదుల్లా అక్తర్ అలియాస్ హడ్డి, జియా ఉర్ రహమాన్ అలియాస్ వఘాస్ అలియాస్ నబీల్ అహమ్మద్, మహ్మద్ తహసీన్ అక్తర్ అలియాస్ హసన్ అలియాస్ మోను, యాసిన్ భత్కల్ అలియాస్ షారూఖ్, అజాజ్ షేక్ అలియాస్ సమర్ ఆర్మాన్ తుండె అలియాస్ సాగర్ అలియాస్ ఐజాజ్ సయ్యద్ షేక్ ఉన్నారు. అనంతరం ఉరిశిక్ష ధ్రువీకరణ నిమిత్తం ఎన్ఐఏ కోర్టు తీర్పును హైకోర్టుకు నివేదించింది. దీంతోపాటు ఐదుగురు నిందితులు కింది కోర్టు తీర్పును రద్దు చేయాలని కోరుతూ అప్పీళ్లు దాఖలు చేశారు. వీటిపై జస్టిస్ కె.లక్ష్మణ్, జస్టిస్ పి.శ్రీసుధలతో కూడిన ధర్మాసనం సుమారు 45 రోజులపాటు సుదీర్ఘ విచారణ జరిపి తీర్పు వాయిదా వేసింది. మంగళవారం ఎన్ఐఏ కోర్టు తీర్పును సమర్థిస్తూ ఉన్నత న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసింది. మరోవైపు హైకోర్టు తీర్పుపై బాధితులు హర్షం వ్యక్తం చేస్తూ స్వీట్లు పంచారు.

## నగర పారిశుద్యం పై దృష్టి పెట్టండి అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్



**చట్టం నిజామాబాద్ ప్రతినిధి :** నాందేవాడ, హమాల్ వాడి 35, 36 డివిజన్లో ఇందూర్ అర్బన్ శాసన సభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ మున్సిపల్ కమిషనర్ దిలీప్ కుమార్ తో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మున్సిపల్ కమిషన్ కి పలు సూచనలు చేశారు. నగరంలో డ్రైనేజీ సమస్య కీలకంగా మారిందని మున్సిపల్ సిబ్బంది నిత్యం డ్రైనేజీ పూడికలు తీయాలని అవసరం ఉన్న చోట డ్రైనేజీ కాలువలు పునః నిర్మాణం చేపట్టాలని ఇందూర్ కార్పొరేషన్ ను పారిశుద్యంలో రాష్ట్రంలో నెంబర్ వన్ స్థానంలో నిలబెట్టే విదంగా మున్సిపల్ అధికారులు & సిబ్బంది బాధ్యతయుతంగా పని చేయాలన్నారు. నగరంలో వీధి ద్విపాలు కోరత పెద్దమొత్తంలో ఉందని వీలైనంత త్వరగా నగరంలో వీధి ద్విపాలు ఏర్పాటు చేయాలని కమిషనర్ కు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. నాందేవాడ, హమాల్ వాడి 35,36 డివిజన్లో ఉన్న పట్టణపకృతి వనాలు అధ్వణమైన స్థితిలో ఉన్నాయని వాటిని సుందరికరణ చేసి పార్క్ నిర్మాణం చేసి నగర వాసులకు వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేసి ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించాలని సూచించారు. నగర వాసులకు మౌలిక సౌకర్యాల కల్పనలో ఎటువంటి లోటుపట్లు లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ EE మురళి మోహన్ రెడ్డి, అడిషనల్ మున్సిపల్ కమీషనర్ జయకుమార్, Dy. EE సుదర్శన్ రెడ్డి, షాజీద్ అలీ, AE పావని, కార్పొరేటర్స్ ఎర్రం సుధీర్, మాస్టర్ శంకర్, బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా పసునూరి శ్రీనివాస్



**చట్టం, కోరుట్ల :** జగిత్యాల జిల్లా కోరుట్ల నియోజకవర్గం మెట్ పల్లి బార్ అసోసియేషన్ నూతనంగా ఎన్నికైన ప్రధాన కార్యదర్శి పసునూరి శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శి గజెల్లి రాందాస్ లను ఘనంగా జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సన్మానం చేశారు. వీరి ఎన్నిక అభినందనీయమని న్యాయవాద వృత్తిలో అత్యున్నత స్థాయిలో ఎదగాలని జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఏలేటి ముత్యం రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో క్రీడా ఉపాధ్యాయులు ఎడ్లపురం అంజయ్య, బైకని కొమురయ్య, మారిపెల్లి కార్తీక్, సీనియర్ క్రీడాకారులు తోకల నరేష్, ముషీర్ తదితరులు ఉన్నారు.

## సామాన్యుడి ఇంట్లో సహపంక్తి భోజనం చేసిన ఎమ్మెల్యే మదన్మోహన్



**చట్టం ఎల్లారెడ్డి:** ఎల్లారెడ్డి మండలం రుద్రారం గ్రామంలో మంగళవారం తెలంగాణ ప్రభుత్వం పేదలకు ఆరోగ్యకరమైన ఆహారం అందించాలనే సంకల్పంతో చేపట్టిన ఉచిత సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్ మోహన్, ఆర్డిఒ మన్నే ప్రభాకర్, ఇతర ప్రభుత్వ అధికారులు కలిసి ఎల్లారెడ్డి మండలంలోని రుద్రారం గ్రామానికి చేరుకొని, లబ్ధిదారుడు సాయిలు ఇంట్లో భోజనం చేశారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు మదన్ మోహన్ మాట్లాడుతూ పేద ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఉచిత సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని అమలు చేస్తోందన్నారు. మంగళవారం సాయిలు ఇంట్లో భోజనం చేయడం ఎంతో సంతృప్తికరంగా ఉందనీ, ప్రతి అర్హత కుటుంబానికి నాణ్యమైన బియ్యం అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం ఆర్డిఒ మన్నే ప్రభాకర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం ఎల్లారెడ్డి మండలంలోని ప్రతి అర్హులైన లబ్ధిదారుడికి సన్న బియ్యం నిరంతరంగా అందించేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఈ పంపిణీలో పారదర్శకతకు మేము అధిక ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. అలాగే లబ్ధిదారుడు సాయిలు మాట్లాడుతూ గతంలో మేము సన్న బియ్యం మార్కెట్ లో కొనుగోలు చేసేవాళ్లం. ఇప్పుడు ప్రభుత్వం ఉచితంగా అందిస్తుండటం వల్ల మా కుటుంబానికి పెద్ద ఉపశమనం కలిగిందంటూ, మా ఇంట్లో ఎమ్మెల్యే మరియు ఆర్డిఒ భోజనం చేయడం ఎంతో గర్వంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్, పౌర సరఫరాల శాఖ అధికారులు, గ్రామ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మున్సిపల్ చైర్మన్



**చట్టం ఎల్లారెడ్డి :** ఎల్లారెడ్డి మండలంలోని బిక్కనూర్ గ్రామానికి చెందిన మహేశ్వర్ రెడ్డి కుమారుడు సందీప్ రెడ్డి గుండెపోటుతో మరణించిన విషయం తెలుసుకున్న మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ బాధిత కుటుంబాన్ని పరామర్శించి, సందీప్ రెడ్డి పార్థివదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. మృతుడి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియ జేస్తూ అధైర్య పడొద్దు ధైర్యంగా ఉండాలని మనోధై ర్యం కల్పించారు. సందీప్ రెడ్డి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని దేవున్ని ప్రార్థించారు. బాధలో ఉన్న కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి ఓదార్చారు. అనంతరం ఎల్లారెడ్డి శాసన సభ్యులు ఎమ్మెల్యే మదన్ మోహన్ దృష్టికి తీసుకెళ్లి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఆయనతోపాటు సొసైటీ మాజీ చైర్మన్ బోండ్ల సాయిలు, మాజీ సొసైటీ డైరెక్టర్ సుఖేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సంజీవరెడ్డి, సంఘ గౌడ్, వినోద్ రెడ్డి బాగయ్య తదితరులు ఉన్నారు.

## TNGOs కార్యాలయ నూతన భవన నిర్మాణానికి భూమి పూజ



**చట్టం ఎల్లారెడ్డి:** ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో TNGOs ఎల్లారెడ్డి తాలూకా శాఖ కార్యాలయ నూతన భవన నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం స్థానిక శాసనసభ్యులు మదన్ మోహన్ ముఖ్య అతిథిగా పాల్గొని భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రభుత్వ ఉద్యోగుల కోసం అందుబాటులో ఉండే ఆధునిక సౌకర్యాలతో కూడిన కార్యాలయ భవనం నిర్మాణం ఎంతో అవసరమని, త్వరలోనే నిర్మాణం పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఉద్యోగుల హక్కులు, అవసరాలు పట్ల ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు. ఈ కార్యక్రమంలో TNGOs నాయకులు, ప్రభుత్వ ఉద్యోగులు, స్థానిక నాయకులు, అధికారులు మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కూడా కార్యక్రమానికి హాజరయ్యారు.

# అధికారులు.. ఉన్న లేనట్టేనా..?

- **తాగునీటి కోసం *అల్లాడుతున్న జనం**
- **పట్టించుకోని పంచాయతీ, ఆర్డబ్ల్యూఎస్ అధికారులు***
- **ప్రజా ప్రతినిధుల వద్దకు పరుగులు తీస్తున్న ప్రజలు**
- **అధికారుల పనితీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న స్థానిక నాయకులు**
- **కరువైన జిల్లా ఉన్నతాధికారుల పర్యవేక్షణ**



**చట్టం, కుబీర్ :** నిర్మల్ జిల్లా కుభీర్ మండలంలో సమస్యలు రాజ్యమేలుతున్నాయి మండలంలో 41 గ్రామ పంచాయతీలు ఉండగా ప్రతి గ్రామపంచాయతీలో వాటర్ సమస్య తీవ్రంగా ఉంది. ప్రతిరోజు తాగునీటి కోసం ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. ఒక పక్క ప్రజలు ఇబ్బందులు పడుతుంటే ప్రజా సమస్యలు పరిష్కరించాల్సిన అధికారులు పట్టించుకోకపోవడం పలు విమర్శలకు తావిస్తోంది.

**-ప్రజా ప్రతినిధుల వద్దకు పరుగులు తీస్తున్న ప్రజలు..**

ఇటీవల మండల కేంద్రమైన కుభీర్ లోని కాలనీలో వాటర్ సమస్య తో ఇబ్బందులు ఏర్పడ్డాయి సమస్య అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. అధికారులు పట్టించుకోకపోవడంతో మాజీ కాలనీవాసులు ఎమ్మెల్యే జి.విఠల రెడ్డిని కలిసి సమస్య విన్నవించారు. ఆయన స్పందించి వెంటనే బోరు బండిని పంపించి బోర్ వేయించి మోటర్ సైతం ఏర్పాటు చేసి సమస్య పరిష్కరించారు. అదేవిధంగా ఇంకో కాలనీలో వాటర్ సమస్యతో ఇబ్బందులు పడుతున్నామని అధికారులకు విన్నవించిన అధికారులు పట్టించుకోకపోవడంతో గ్రామపంచాయతీ ఎదుట నిరాహార దీక్ష చేపట్టారు. ప్రజా ప్రతినిధులు అధికారులపై ఒత్తిడి తేవడంతో స్పందించిన అధికారులు బోరు వేయించి వాటర్ సమస్య పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో దీక్ష విరమించారు. ఇదే సమస్య దీక్ష చేయడానికి ముందు సమస్య పరిష్కరిస్తే బాగుండేదని స్థానికులు అభిప్రాయం వ్యక్తం చేశారు. మండలంలోని " జాంగాం గ్రామంలో నీటి సమస్యతో ప్రజలు అల్లాడుతున్నారు. మిషన్ భగీరథ నీళ్లు గ్రామంలో వస్తున్న లీకేజీల వల్ల నీళ్లు నేల పాలవుతున్నాయి మురికి కాల్వల నుండి పైప్ లైన్లు ఏర్పాటు చేయడంతో లీకేజీ ఏర్పడి నీళ్లు కలుషితమై రోగాల పాలు అవుతున్నామని గ్రామస్తులు వాపోతున్నారు. సంవత్సరాల తరబడి లీకేజీలు ఏర్పడ్డ రిపేరు చేయకపోవడం గమనార్హం సంబంధిత పంచాయతీ అధికారి విధులకు సక్రమంగా హాజరు కాకుండా గ్రామ సమస్యలు పట్టించుకోకుండా వ్యవహరిస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఏదో వారానికి ఒకసారి వస్తు రిజిస్టర్లో సంతకాలు చేసి వెళ్తున్నారే తప్ప గ్రామ సమస్యలు పరిష్కరించడంలో ఏమాత్రం శ్రద్ధ చూపడం లేదని ఎంపీడీవో నవనీత్ కుమార్ కలిసి విన్నవించారు. అయినా పంచాయతీ సెక్రెటరీ లక్ష్మణ్ పనితీరులో ఏ మాత్రం మార్పు కనిపించడం లేదని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. లీకేజీలు రిపేరు చేయించండి సారు అంటే రిపేర్లు ఆర్డబ్ల్యూఎస్ అధికారులు చేస్తారని మేమెందుకు చేస్తామని నిర్లక్ష్యపు సమాధానం ఇస్తూ సమస్యను పరిష్కరించడానికి నిర్లక్ష్యం వహిస్తున్న సంబంధిత సెక్రెటరీ పై అధికారులు చర్యలు చేపట్టకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది.

**మండల అభివృద్ధి అధికారి ప్రత్యేక అధికారిగా ఉన్న గ్రామాల్లోనే సమస్యలు తీవ్రం...**

మండల అభివృద్ధి అధికారి ప్రత్యేక అధికారిగా ఉన్న గ్రామాలలోని సమస్యలు తీవ్రంగా ఉన్నాయి మండల కేంద్రమైన కుబీర్ తో పాటు మండలంలోని జాంగాం, సిర్ పెల్లి, తదితర గ్రామాలకు మండల అభివృద్ధి అధికారి స్పెషల్ ఆఫీసర్ గా ఉన్నారు. అయితే స్పెషల్ ఆఫీసర్ గా ఉన్న గ్రామాలలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉంది. మురికి కాలువలు శుభ్రం చేయకపోవడంతో ఊరికే కాలువలలో చెత్తాచెదారం పేరుకుపోయి ఇక్కడ చూసిన చెత్తకుప్పలే దర్శనమిస్తాయి మండల అభివృద్ధి అధికారి స్పెషల్ ఆఫీసర్ గా ఉన్న గ్రామ పంచాయతీల పరిస్థితి ఇలా ఉంటే మిగతా గ్రామపంచాయతీలలో పరిస్థితి ఎలా ఉందో ఇట్టే అర్థం చేసుకోవచ్చు

**ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపం వల్లేనా..?**

నిర్మల్ జిల్లా కుబీర్ మండలంలో 41 గ్రామపంచాయతీలు ఉన్నాయి జిల్లాలోని కుబీర్ మండలం పెద్ద మండలం గా ఉంది. అయితే స్థానిక అధికారులు సమస్యలపై దృష్టి పెట్టకపోవడంతో మండలం సమస్యలతో శతమాతమవుతోంది. ఉన్నతాధికారులు పర్యవేక్షణ అంతంతమాత్రంగానే ఉండడంతో స్థానిక అధికారులకు తమకేమీ అన్నట్లుగా వ్యవహరిస్తున్నారని పలువురు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు. ఉన్నతాధికారులు ఎప్పటికప్పుడు మండల సమస్యలపై ఆరా తీస్తే అధికారులు శ్రద్ధతో సమస్యలను పరిష్కరిస్తారని పలువురు స్థానికులు అభిప్రాయ వ్యక్తం చేస్తున్నారు. ఉన్నతాధికారులే పట్టించుకోకపోవడంతో కిందిస్థాయి అధికారులు హిస్టరీలో వివరిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి మండల సమస్యలపై దృష్టి పెట్టాలని స్థానికులు కోరుతున్నారు.

**అధికారుల పనితీరుపై మండిపడుతున్న స్థానిక ప్రజాప్రతినిధులు**

మండలంలో ఏ గ్రామంలో సమస్య ఏర్పడ్డ స్థానికులు ముందుగా అధికారుల దృష్టికి తీసుకువస్తున్నారు. అయితే అధికారులు సమస్య వింటున్నారే తప్ప పరిష్కార మార్గం చూపకపోవడంతో అధికారుల పనితీరు పై స్థానిక నాయకులు మండిపడుతున్నారు. ఇటీవల కొందరు ప్రజా ప్రతినిధులు ఎంపీడీవో నవనీత్ కుమార్ ను కలిశారు పలు సమస్యలు తన దృష్టికి తీసుకువచ్చారు. సమస్య పరిష్కరించాల్సిన అధికారి నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో నాయకులు అది కారి పనితీరుపై మండిపడ్డారు. జిల్లా ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని తెలిపారు.

**ఈ విషయం నా దృష్టికి రాలేదు. ఎస్సీ కార్పొరేషన్ ఈడీ, మండల స్పెషల్ ఆఫీసర్ శంకర్**

ఎంపీడీవో నవనీత్ కుమార్ స్పెషల్ ఆఫీసర్గా ఉన్న గ్రామపంచాయతీలలో సమస్యలు ఉన్న విషం నా దృష్టికి రాలేదు. కుబీర్ లో సమస్య ఏర్పడిన విషయం నా దృష్టికి వచ్చింది. అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కరించాము కానీ జాంగాం గ్రామంలో వాటర్ సమస్య నా దృష్టికి రాలేదు. విధులపై నిర్లక్ష్యం వహించిన అధికారులపై చర్యలు తప్పకుండా తీసుకుంటాం ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తే చూసి సహించేది లేదు. అని గ్రామస్తులు అంటున్నారు.

## పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించకుంటే..

- **ఏప్రిల్ 19 నుండి నిరవధిక సమ్మెకు వెళ్తాం**
- **పంచాయతీఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్(సిఐటి యు) జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సీపెల్లి రవీందర్**



**చట్టం రామగుండం :** గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించకుంటే ఏప్రిల్ 19న సమ్మెకు వెళ్తామని తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) పెద్దపల్లి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సీపెల్లి రవీందర్ హెచ్చరించారు. అంతర్గాం టి టి ఎస్ కార్యదర్శి ఒత్తిళ్ల కారణంగా ఆత్మహత్య ప్రయత్నం చేసుకున్న రాజేష్ కి మెరుగైన వైద్యం అందించాలని అయన డిమాండ్ చేశారు. కార్యదర్శిని వెంటనే విధుల నుండి తొలగించి తగు చర్యలు తీసుకోవాలని అయన సంబంధిత అధికారులను కోరారు. తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ (సిఐటియు ) అంతర్గాం మండల కమిటీ ఆధ్వర్యంలో అంతరాం ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం సూపరెండెంట్ కు సమ్మె నోటీసుతో పాటు వినతి పత్రం అందజేశారు. అనంతరం గ్రామపంచాయతీ యూనియన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సీపెల్లి రవీందర్ మాట్లాడుతూ.... గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికులు గత 40 సంవత్సరాలుగా పంచాయతీ నే నమ్ముకుని సేవలు చేస్తున్నా కనీస వేతనాలు గాని, ఉద్యోగ భద్రత గాని లేనటువంటి పరిస్థితి దాపురించిందన్నారు. ప్రతి నెల వేతనాలు రాని పరిస్థితి ఉందని ముఖ్యమంత్రి స్వయంగా జనవరి నుండి గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు చెల్లిస్తామన్నా హామీ నేటికి నెరవేరలేదని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంలో ఇప్పటి మంత్రులు స్వయంగా కనీస వేతనాలు అమలు చేస్తామని, మల్టీపర్పస్ వర్కర్ విధానం రద్దు చేస్తానని, ఉద్యోగ భద్రత కల్పిస్తానని, 34 రోజుల సమ్మె సందర్భంగా ఇచ్చిన అనేక హామీలను విస్మరించడం జరిగిందన్నారు. ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గత ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నెంబర్ 51 ద్వారా నైపుణ్యం లేని పనులు చేయించడం వల్ల రాష్ట్రంలో 200 పైన కార్మికులు చనిపోయారని అన్నారు. ఇన్సూరెన్స్ సౌకర్యం లేక ఆ కుటుంబాలు వీధిన పడ్డాయని, పంచాయతీలలో దాదాపు 90 శాతం దళితులని వివక్షతతో మల్టీ పర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయకుండా ప్రభుత్వం దాటవేత ధోరణి అవలంబిస్తుందని 51 జీవో సవరించాలని కోరారు.మల్టీ పర్పస్ వర్కర్ విధానం రద్దు చేయాలని కారోబార్ బిల్ కలెక్టర్లకు ప్రత్యేక స్టేటస్ కల్పించాలని పర్మినెంట్ చేయాలని ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా అనేక సమ్మెలు, పోరాటాలు, ధర్నాలు చేస్తున్నా నిప్పుల మీద నీళ్లు చల్లిన విధంగా వేతనాలు చెల్లిస్తున్నారని, ఇచ్చే వేతనాలు కూడా 9,500 అందరికీ అందడం లేదన్నారు. ప్రతి నెల గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు చెల్లించాలని లేని పక్షంలో ఈనెల 19 తర్వాత ఏరోజు నుండై న రాష్ట్రవ్యాప్తంగా నిరవధిక సమ్మెలోకి వెళ్తామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సమ్మెలోకి వెళ్లకుండా చర్యలు చేపట్టి న్యాయం చేయాలని కోరారు. అనంతరం జిల్లాలోని నాయకత్వం నిరవధిక సమ్మెను విజయవంతం చేయాలని కార్మికులకు అయన పిలుపునిచ్చారు. అదేవిధంగా అంతర్గాం టి టి ఎస్ లో కార్యదర్శి ఇబ్బందుల కారణంగా రాజేష్ అనే మల్టీపర్పస్ వర్కరు హెయిర్ కలర్ తాగి ఆత్మహత్య చేసుకోవడం జరిగిందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు మాలెం సురేష్, పెంద్రు మల్లారెడ్డి, తమ్మనవేని శంకర్, కొండ పితంబరం, రాపోల్ విద్యాసాగర్ రావు, భీమయ్య, శంకర్, భాగ్యా, మల్లేష్, గౌసిద్దీన్, శ్యామ్ కుమార్, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రాణాపాయ స్థితిలో ఉన్న మిట్టపెల్లి సత్తమ్మ



**చట్టం కోరుట్ల :** జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణం ప్రాణాపాయ స్థితిలో ఉన్న లక్ష్మణ స్వామికి సంజీవని తెచ్చి కాపాడిన ఆంజనేయ స్వామివాలే, పవిత్ర ఆంజనేయ స్వామి దిక్షలో ఉండి, 24 గంటలు పెషేంట్ వెంబడి కరీంనగర్ వన్ హాస్పిటల్ లో ఉండి మేడిపల్లి మండలం కట్లకుంట గ్రామానికి చెందిన మిట్టపల్లి సత్తమ్మ అనే మహిళా గుండె ఆపరేషన్ నిమిత్తం అత్యవసర పరిస్థితిలో బి నెగిటివ్ ప్లేట్లెట్స్ అందించి ఆపదలో ప్రాణధాతగా నిలిచిన సామాజిక కార్యకర్త చెట్ పల్లి ఓంప్రకాష్ షోషల్ మీడియా ద్వారా విషయాన్ని తెలుసుకొని ప్లేట్లెట్స్ అందించిన చెట్ పల్లి ఓంప్రకాష్ ను పెషేంట్ కుటుంబసభ్యులు, పలువురు అభినందించారు. ఇదివరకే ఆపదలోఉన్న వారికి నాలుగు సార్లు రక్తం, రెండు సార్లు ప్లేట్లెట్స్ అందించడం అతని సేవకు నిదర్శనం. ఈ సందర్భంగా చెట్ పల్లి ఓం ప్రకాష్ మాట్లాడుతూ ఆపదలో ఉన్నవారికి రక్తాన్ని అందిస్తూ నావంతు సహాయం చేయడం చాలా అనందంగా ఉందని, అలాగే ఆపదలో ఉన్నవారికి తమవంతు సహాయం చేయడంలో ముందుండి, రక్తాన్ని అందించి ప్రాణధాతగా నిలవాలని విజ్ఞప్తి చేశారు.

## తాగునీటి సమస్య శాశ్వత పరిష్కారానికి కృషి

**ఎమ్మెల్యే మదన్ మోహన్**



**చట్టం ఎల్లారెడ్డి :** ఎల్లారెడ్డి పట్టణ ప్రజలను ఎన్నేళ్లుగా వేధిస్తున్న తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా చేపట్టిన అమృత్ 2.0 పథకం కింద రూ.35 కోట్ల వ్యయంతో చేపట్టిన తాగునీటి సరఫరా పనులను స్థానిక శాసన సభ్యులు మదన్ మోహన్ పరిశీలించారు. ఈ సందర్భంగా AEE మరియు DE అధికారులతో మదన్ మోహన్ గారు మాట్లాడి, ప్రాజెక్టు పనుల పురోగతి, నాణ్యతపై సమగ్రమైన వివరాలు తెలుసుకున్నారు. పనులు వేగంగా, ప్రజలకు అసౌకర్యం కలగకుండా పూర్తి చేయాలని ఆయన అధికారులకు స్పష్టంగా ఆదేశించారు. ప్రాజెక్టు పూర్తయిన తర్వాత ఎల్లారెడ్డి పట్టణంలో తాగునీటి సమస్యకు పూర్తిస్థాయి పరిష్కారం లభిస్తుందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, టౌన్ అధ్యక్షులు, మున్సిపల్ చైర్మన్, సీనియర్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల 17వ వార్షికోత్సవం




**చట్టం ఎల్లారెడ్డి :** ఎల్లారెడ్డి పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల 17వ వార్షికోత్సవ కార్యక్రమం శుక్రవారం ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా స్థానిక శాసనసభ్యులు మదన్ మోహన్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉత్సాహపరిచారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, విద్యా ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. అనంతరం జరిగిన సభలో ఎమ్మెల్యే మదన్ మోహన్ మాట్లాడుతూ విద్యార్థులు విజ్ఞానంతో పాటు నైతిక విలువలను అలవర్చుకోవాలని, సమాజంలో బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగాలని పిలుపునిచ్చారు. కళాశాల అభివృద్ధి కోసం తాను పూర్తి స్థాయిలో కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రంలో ప్రత్యేక అతిథులుగా ఎల్లారెడ్డి ఆర్డీవో మన్నే ప్రభాకర్, డి.ఎస్.పి శ్రీనివాస్ రావు, ఎల్లారెడ్డి మార్కెట్ చైర్మన్ రజిత వెంకట్రామ్ రెడ్డి, కాలేజీ ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## దళారులకు ధాన్యం విక్రయించి రైతులు నష్టపోకూడదు



**చట్టం ఎల్లారెడ్డి :** దళారులకు దాన్యం విక్రయించి రైతులు నష్టపోకూడదని ఎల్లారెడ్డి సొసైటీ చైర్మన్ ఏగల నర్సింలు అన్నారు. మంగళవారం ఎల్లారెడ్డి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ పరిధిలోని కొనుగోలు కేంద్రాలు లింగారెడ్డిపేట్, అడవి లింగాల్ మరియు లక్ష్మాపూర్ కొనుగోలు కేంద్రాలను సొసైటీ చైర్మన్ ఏగుల నర్సింలు ప్రారంభించారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలోనే వరి ధాన్యం విక్రయించాలని, ప్రభుత్వం క్వింటాల్ కి A గ్రేడ్ ధాన్యానికి 2320 B గ్రేడ్ ధాన్యానికి 2300 ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర ఇస్తుందని, అలాగే సన్నాలకు 500 బోన బోనస్ ఇస్తున్న విషయం ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత వెంకట్రాం రెడ్డి, ఏఈఓ సతీష్, మరియు డైరెక్టర్లు పార్థినారాయణ, లక్ష్మణ్ నాయక్, మర్రి సూర్య ప్రకాష్, వెంగళ బాలరాజు, మాది పగులయ్య, కార్యదర్శి విశ్వనాథం, సిబ్బంది మల్లేష్, సత్యనారాయణ, గ్రామ రైతులు పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

PRINTED, PUBLISHED AND OWNED BY SIRIGADA PRASAD AND PRINTED AT INDUR OFFSET PRINTERS, OPPOSITE CHEER HANUMAN TEMPLE, WEEKLY BAZAR, NIZAMABAD DISTRICT,TELANGANA 503001., AND PUBLISHED AT: H.NO. 3-3-486/2, GAYATHRINAGAR, VARNI ROAD, NIZAMABAD DISTRICT, TELANGANA - 503001.,EDITOR: SIRIGADA PRASAD. RNI.NO. TELTEL/2010/32350. CELL ;9948884497. PRASADSIRIGADA27@GMAIL.COM